వరంగల్ వార్త

వరంగల్ అర్బన్, రూరల్, మహబూబాబాద్, జయశంకర్, జనగామ,ములుగు

శనివారం 05, ఆగస్టు 2023 | 16 పేజీలు

## నిర్ధేశించిన లక్ష్యాలను పూర్తిచేయాలని




16లో..

# దోమల బెడదతో బెంబేలెత్తుతున్న జనం

వివరాలు 2లో..

**ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్ :** వర్షాలతో వాతావరణంలో మార్పు వచ్చింది. అధిక వర్షాలకు భూగర్భ నీటి మట్టం పెరిగింది. వీధులన్నీ చిత్తడిమయంగా మారాయి. మురుగు కాలువల్లో ఇప్పటికీ వరద నీరు ప్రవహిస్తూ దుర్వాసన వస్తుంది. మురుగు కాలువలను శుభ్రం చేయకపోవడంతో దుర్వాసన రావడంతో పాటు దోమలు ముసురుతున్నాయి. రోజు రోజుకు దోమల బెడద తీవ్రమవుతుంది. దీంతో జనం ఇబ్బందులు పడక తప్పడం లేదు. గ్రామపంచాయితీ కార్మికులు సమ్మె చేస్తుండడంతో మురుగు కాలువలు, వీధులను శుభ్రం చేసే నాధుడే కరువయ్యారు. వీధుల్లో చెత్త పేరుకుపోయి దోమలు, ఈగలు ముసురుతున్నాయి. దోమల బెడద తీవ్రమవడంతో జనం ఆందోళన చెందుతున్నారు. వర్షాలకు ఒక వైపు సీజనల్, అంటు వ్యాధులు ప్రబలనున్నందున జాగ్రత్తలు తీసుకోవాలని మరో వైపు ప్రభుత్వం, అధికారులు సూచిస్తుండగా దోమల బెడద మాత్రం తీరడం లేదని ప్రజలు వాపోతున్నారు.

- నివారణ చర్యలపై దృష్టిసారించిన వైద్య సిబ్బంది
- ఆయిల్ బాల్స్‌తో దోమల అరికట్టేందుకు కృషి
- సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తమైన అధికారులు





2లో..

# ముంపు ప్రాంతాలను పరిశీలించిన కలెక్టర్

### పీహెచ్‌సీని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

**మంగపేట ఆగస్టు04, ప్రభాతవార్త:** మంగపేట మండలంలో ఇటీవలె కురిసిన బారీ వర్షాలకు, గోదావరి వరదకు ముంపుకు గురైన ప్రాంతాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. బారీ వర్షాల కారణంగా మంగపేట మండలంలోని గౌరారం వాగుపై బ్రిడ్జి అక్కడక్కడ దెబ్బతిన్న రివిట్ వాల్‌ను, మండలంలోని వడ్డెర కాలనీ ముంపుకు గురైన సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి శుక్రవారం సందర్శించారు. ఈసందర్భంగా వరద నీరు ఎంత వరకు వచ్చాయి, లోతట్టు ప్రాంతంలో ఎంత వరకు నీరు చేరాయి అని ముంపుకు గురైన ప్రాంతాల్లో వివరాలను జిల్లా కలెక్టర్ సంబందిత రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముంపు ప్రాంతాల్లో ఉన్న వారికి శాస్వతంగా పరిష్కారం చూపే విధంగా చూడాలని జిల్లా కలెక్టర్ స్థానిక అధికారులను ఆదేశించారు. అనంతరం మంగపేట ప్రాధమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు.

## మల్లంపల్లిలో గుప్తనిధుల తవ్వకాలు..?



8లో..

**మల్హర్‌రావు, ఆగష్టు 4, ప్రభాతవార్త** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్‌రావు మండలంలోని మల్లంపల్లిలోని పురాతన ఆలయాలైన రాజులకోట ప్రాంతంలో కొందరు గుర్తు తెలియని వ్యక్తులు జేసిబితో గుప్తనిధుల తవ్వకాలు జరిపిన ఆనవాళ్లు శుక్రవారం కలకలం సృష్టించాయి.

# సంక్షేమ పథకాలను వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**ప్రభాతవార్త- హన్మకొండ:** ప్రభుత్వ సంక్షేమ పథకాలను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. శుక్రవారం ఐడీవోసిలోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుండి గ్రామ పంచాయతీ భవనాలు, తెలంగాణకు హరితహారం, జీవో 58, 59 అమలు, గొర్రెల అభివృద్ధి పథకం, బీసీ బంధు తదితర అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో వంద శాతం ప్రగతి సాధించాలన్నారు. జిల్లాలో హరితహారం కార్యక్రమంలో వివిధ శాఖల ద్వారా నిర్ధేశించడం జరిగిందని తెలిపారు. 2లో..

# దోమల బెడదతో బెంబేలెత్తుతున్న జనం

(మొదటి పేజీ తరువాయి..)

వర్షాలకు ఒక వైపు సీజనల్, అంటు వ్యాధులు ప్రబలనున్నందున జాగ్రత్తలు తీసుకోవాలని మరో వైపు ప్రభుత్వం, అధికారులు సూచిస్తుండగా దోమల బెడద మాత్రం తీరడం లేదని ప్రజలు వాపోతున్నారు. ఉదయం 8, 9 గంటల వరకు కూడా దోమల ఇళ్లలోనే ముసురుతుండడంతో వ్యాధుల బారిన పడతామేమోనని జనం ఆందోళన చెందుతున్నారు. సీజనల్ వ్యాధులు దగ్గు, జలుబు, గొంతు నొప్పి, జ్వరం, కడుపు నొప్పి, వాంతులు, విరేచనాలు, శ్వాసకోశ సమస్యలు సీజనల్ వ్యాధులుగా చెప్పవచ్చు. వర్షాకాలంలో మలేరియా, డెంగ్యూ జ్వరం, టైఫాయిడ్ జ్వరంతో పాటు హెపటైటిస్-ఎ వ్యాధులు వెలుగు చూస్తుంటాయి. వయస్సుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరు ఈ వ్యాధుల బారిన పడే అవకాశం ఉంది. కలుషిత ఆహారం, మురుగు నీరు ఎక్కువ కాలం ఒకే చోట నిల్వ ఉండి వాటిపై దోమలు వాలడం ఈ వ్యాధులకు ప్రధాన కారణం. దోమలతో వ్యాపించే మలేరియా, డెంగ్యూ కొన్ని సందర్భాల్లో ప్రమాదకరంగా మారుతాయి. ముందుగా గుర్తించి అశ్రద్ధ చేయకుండా చికిత్స చేయించుకోవాలి. దోమల బెడద రోజు రోజుకు తీవ్రమవడంతో జనం నివారణ చర్యలు తీసుకుంటున్నారు. చేతులను శుభ్రంగా కడుక్కుంటున్నారు. కలుషిత ఆహారం, తాగే నీటి విషయంలో జాగ్రత్త పడుతున్నారు. డయేరియా, టైఫాయిడ్, జ్వరం రాకుండా చర్యలు తీసుకుంటున్నారు. దోమలు కుట్టకుండా దోమ తెరలు, జెట్ కాయిల్స్ వాడుతున్నారు. ఇళ్ల చుట్టూ పరిసరాల్లో మురుగు నీరు నిల్వ ఉండకుండా చూసుకుంటున్నారు. జంక్ ఫుడ్‌కు దూరంగా ఉంటున్నారు. బ్యాక్టీరియా, వైరస్, ఫంగస్‌లు దోమలు వృద్ధి కావడానికి అనువైన సమయం కావడంతో వైద్యాధికారులు, సిబ్బంది గ్రామాల్లో ప్రజలకు తగిన సూచనలు, సలహాలు ఇస్తూ సీజనల్ వ్యాధుల బారిన పడకుండా చూస్తున్నారు. వర్షాకాలంలో డెంగ్యూ కేసులు కూడా నమోదయ్యే అవకాశం ఉంది. పగటి పూట, సాయంత్రం వేళల్లో కుట్టే ఆడ ఎడిస్ ఈజిప్టు దోమల ద్వారా డెంగ్యూ వ్యాధి వ్యాప్తి చెందుతుందని డాక్టర్లు పేర్కొంటున్నారు. ప్లేట్‌లెట్ కౌంట్ గణనీయంగా తగ్గనున్నందున వైద్యాధికారులు గ్రామాల్లో దోమల నివారణ చర్యలు తీసుకుంటున్నారు. ప్రభుత్వం సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చూడాలని ఆదేశించడంతో వైద్యాధికారులు రంగంలోకి దిగారు. మురుగు కాలువల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లే నాధుడే లేరు. దోమల నివారణ మందులు కూడా పిచికారీ చేయడం లేదు. ఇంటింటికి తిరిగి చెత్తను కూడా తీసుకుపోవడం లేదు. దీంతో పారిశుధ్య పనులు ఎక్కడికక్కడే స్తంభించిపోయి సీజనల్ వ్యాధులు మరింత పెరిగే అవకాశం ఉంది. ఇదిలా ఉండగా దోమల నివారణకు జిల్లా అధికారుల సూచనల మేరకు గ్రామాల్లో అధికారులు చర్యలు చేపట్టారు. వైద్య ఆరోగ్య శాఖ అధికారుల ఆదేశాల మేరకు దోమల నివారణకు ఆయిల్ బాల్స్ తయారు చేసే ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. నీరు నిల్వ ఉన్న చోట ఆయిల్ బాల్స్‌ను వదిలితే దోమలను నివారించవచ్చని వైద్యాధికారులు పేర్కొంటున్నారు. గ్రామాల్లో ప్రయోగాత్మకంగా ఆయిల్‌బాల్స్‌ను దోమల నివారణలో భాగంగా ఉపయోగించేందుకు కృషి చేస్తున్నారు. రంపం పొడి, ఇసుక, సున్నం, ఇంజన్ ఆయిల్ ఉపయోగించి ఆయిల్‌బాల్‌ను తయారు చేస్తున్నారు. దానిని ఒక క్లాత్‌లో ఉంచి ఇంజన్ ఆయిల్‌లో కొంత సేపు నానబెడతారు. దీంతో ఆయిల్ బాల్స్‌ను తయారవుతాయి. వాటిని మురుగు కాలువలు, గుంతల్లో వేయడం ద్వారా దోమల నివారించవచ్చని వైద్య సిబ్బంది అంటున్నారు. ముఖ్యంగా డెంగ్యూ వ్యాధికి కారణమవుతున్న దోమల నివారణలో ఆయిల్ బాల్స్ ఉపయోగపడతాయంటున్నారు. ఈ బాల్స్‌ను మురుగు గుంతల్లో వేయడంతో బాల్స్ నుండి నూనె బయటకు వచ్చి మురుగు నీటి పైభాగాన ఒక వలయంగా ఏర్పడుతుంది. ఈ క్రమంలో మురుగు నీటిపై దోమలు వాలకుండా ఉండాయని తద్వారా దోమలు పుట్టకుండా, వ్యాప్తి చెందకుండా నివారించవచ్చని వైద్య సిబ్బంది అంటున్నారు. గత సంవత్సరం కూడా పలు గ్రామాల్లో ఆయిల్ బాల్స్‌తో దోమల బెడదను నివారించగలిగారు. ఈసారి కూడా దోమల బెడద నివారణలో భాగంగా ఒక వైపు వైద్య సిబ్బంది, మరో వైపు గ్రామాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, పంచాయితీ కార్యదర్శులు తగిన చర్యలు తీసుకుంటున్నారు.

# ముంపు ప్రాంతాలను పరిశీలించిన కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి..)





ముంపు ప్రాంతాల్లో ఉన్న వారికి శాస్వతంగా పరిష్కారం చూపే విధంగా చూడాలని జిల్లా కలెక్టర్ స్థానిక అధికారులను ఆదేశించారు. అనంతరం మంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈతనిఖీలో బాగంగా మొదటగా ల్యాబ్‌ను పరిశీలించారు ల్యాబ్‌లో వస్తువులను గురించి ల్యాబ్ టెక్నీషియన్ లలితా రాణిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్వయంగా కలెక్టర్ డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ సీబీపీ పరీక్ష చేయించుకున్నారు. తద్వారా అక్కడ పని తీరును అంచనా వేశారు. తర్వాత ఫార్మసీ స్టోర్‌ను తనిఖీ చేసి మందుల కోరత ఏమైనా ఉందా అని ఆరా తీశారు. గిరిజన ప్రజలకు ఈతరహా వ్యాధులకు సంబందించి అన్ని చిరు వ్యాధులకు 3నెలలకు సరిపడా మందులను స్టోర్‌లో నిల్వ చేయాలని లేకుంటే జిల్లా సెంట్రల్ డ్రగ్ స్టోర్ నుండి తెప్పించు కోవాలని ఫార్మసిస్ట్‌ను వైధ్యులను ఆదేశించారు ఈసీజనల్ వ్యాధులను ప్రభలకుండా ముందు జాగ్రత్త చర్యల కోసం ప్రాధమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో అన్ని గూడేలల్లో, పల్లెల్లో వైద్య ఆరోగ్య శిభిరాలను నిర్వహించాలని స్థానిక వైధ్యాధికారి నరేష్‌ను ఆదేశించారు. తూచా తప్పకుండా సమయ పాలన పాటిస్తూ విధులకు హాజరు కావాలని అటెండెన్స్ యాప్‌లో నమోదు చేసుకోవాలని తెలియజేశారు. మార్గం మధ్యలో అటుగా వెళ్ళుతూ కనిపించిన జిల్లా వైధ్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఆల్లె అప్పయ్య తారస పడగా ఈసీజన్‌లో ఊరు ఊరుకీ ఆరోగ్యంపై అవగాహన సదస్సులను ఏర్పాటు చేయాలని వైధ్యశాలల్లో అన్ని వసతులను తనిఖీ చేయాలని డీఎంహెచ్ఓ అప్పయ్యను ఆదేశించారు. ఈకార్యక్రమంలో ఎంపీడిఓ శ్రీధర్, డాక్టర్ అల్లి నరేష్, ఎంపీఓ శ్రీనివాస్, డిప్యూటీ తహాశీల్ధార్ మల్లేశ్వర్‌రావు, ఆర్ఐ కుమారస్వామి, నర్సులు, ఎల్‌టీ సూపర్‌వైజర్లు, పంచాయితీ సెక్రేటరీలు తదితరులు పాల్గోన్నారు.

# రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కాంట్రాక్టు కార్మికులను రెగ్యూలరైజ్ చేయాలి

**- ఐఎఫ్‌టియు రాష్ట్ర కార్యదర్శి ఎ.వెంకన్న**



**గోదావరిఖని, ప్రభాతవార్త:** ఆర్టీసీ కార్మికుల మాదిరిగా రాష్ట్రంలో వివిధ విభాగాల్లో పని చేస్తున్న 2.25లక్షల మంది కాంట్రాక్టు కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం రెగ్యూలరైజ్ చేయాలనని ఐఎఫ్‌టియు రాష్ట్ర కార్యదర్శి ఎ.వెంకన్న డిమాండ్ చేశారు. శుక్రవారం గోదావరిఖని గాంధీనగర్‌లోని ఐఎఫ్‌టియు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంట్రాక్టు కార్మికులందరినీ రెగ్యూలరైజ్ చేయాలని, లేకపోతే 73 రకాల జీవోలను అనేక సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉంచారని, ఈ జీవోలను తక్షణహే సవరణ చేసి, అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు ఈ.నరేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నాయకులు బి.అశోక్, చిలుక శంకర్, ఎం.దుర్గయ్య, నేరెళ్ల రాజేందర్, తిప్పని రాంకీ, రాజు, శ్రీకాంత్, నవీన్ తదితరులున్నారు.

## సంక్షేమ పథకాలను వేగవంతం చేయాలి

(మొదటి పేజీ తరువాయి..)

మిగతా లక్ష్యాన్ని వేగంగా సాధించాలని, గుతంతలు తీసి పని పూర్తి చేసి త్వరగా ప్లాంటేషన్ పూర్తి చేయాలని ఇజిఎస్, నాన్ ఇజీఎస్ పనుల క్రింద కేటాయించిన లక్ష్యాన్ని పూర్తి చేయాలని తెలిపారు. ముఖ్యంగా ప్లాంటేషన్, జియోట్యాగింగ్, క్షేత్రస్థాయి పరిశీలన ముఖ్యమని జిల్లా అధికారుల నుండి గ్రామ పంచాయతీ స్థాయి వరకు వివిధ దశలలో పనులు సమన్వయ పరుచుకొని మొక్కలు నాటే లక్ష్యాన్ని పూర్తి చేయాలని నాటిన మొక్కలను రక్షణ ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడీషనల్ కలెక్టర్ మహేందర్‌జీ, డీఎఫ్‌వో వసంత, డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాస్‌కుమార్, డీపీవో జగదీష్, మున్సిపల్ అడీషనల్ కమీషనర్ రషీద్, వివిధ శాఖల అధిఆకరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్
## ఏఎన్‌ఎంలను రెగ్యూలరైజ్ చేయాలి



**ప్రభాతవార్త-హన్మకొండ:** కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ ఎన్ఎం-2ల తోను ఉద్యోగులను,అర్బన్ హెల్త్ ఎన్ఎంలను రెగ్యూలరైజ్ అక్రమంగా అరెస్ట్ దారుణమని హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.మహిళలు అని చూడకుండా కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ ఎన్ఎం-2లను ఉద్యోగలను,అర్బన్ హెల్త్ ఎన్ఎంలను అసెంబ్లీ ముట్టడికి వీరికి సంబంధం లేకుండా ఉదయం 3 గంటలకు కాజీపేట పోలీసులు అరెస్ట్ చేసి స్టేషన్లో ఉంచారు.ఈ విషయం తెలుసుకున్న హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి వారిని పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల అక్రమ అరెస్టులను ఖండిస్తున్నమని అన్నారు.కమ్యూనిస్టు పార్టీ ఇచ్చిన అసెంబ్లీ ముట్టడికి వైద్య ఉద్యోగ సంఘాలకు ఎటువంటి సబంధం లేదన్నారు.కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ ఎన్ఎం-2ల తోను ఉద్యోగులను,అర్బన్ హెల్త్ ఎన్ఎంలను రెగ్యూలరైజ్ చేయాలంటూ అసెంబ్లీ ముట్టడికి కమ్యూనిస్టు పార్టీ సిఐటియుసి సమ్మెకు పిలుపునిచ్చారు.హైదరాబాద్ మెడికల్ హెడ్ ఆఫీస్ నుండి ఉద్యోగుల పేర్లు ఫోన్ నంబర్లు తీసుకొని అన్ని జిల్లాలకు సమాచారం అందించి అన్ని సంఘాల వారు పాల్గొంటారని ముందస్తు అరెస్ట్ చేయడం దారుణం,దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ అంకుష్, ఇప్ప శ్రీకాంత్, సంగాల ప్రశాంత్, క్రాంతి భరత్, కొండా శివ, డివిజన్ అధ్యక్షుడు పాలడుగుల ఆంజనేయులు,కే.సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## నాలాల పూడికతీత
## ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయండి

**- బల్దియా కమీషనర్ షేక్ రిజ్వాన్ బాషా**

**- శాకరాశికుంటలో డీ-సిల్టింగ్ ప్రక్రియ పరిశీలన**



**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:** నాలాల పూడికతీత ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని బల్దియా కమీషనర్ షేక్ రిజ్వాన్‌బాషా అధికారులను ఆదేశించారు. శుక్రవారం బల్దియా పరిధి 39 డివిజన్లలోలోని సాకరాశి కుంటలో కొనసాగుతున్న డీ- సిల్టింగ్ పనుల, కీర్తి బార్ వద్ద నిర్మాణంలో ఉన్న నాలా పనుల పురోగతని కమీషనర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించి గడువులోగా పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా గడువులోగా పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నాలాల్లో మురుగు, బురద, చెత్త, చెదారం చేరిందని అట్టి వ్యర్థాలను తొలగించడానికి అతనపు సిబ్బందితో పాటు అదనంగా జేసీబీలను అద్దె ప్రాతిపాదికగా ఏర్పాటు చేసుకొని తొలగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఎంహెచ్‌వో డా.రాజేష్, శానిటరీ సూపర్‌వైజర్ సాంబయ్య, ఏఈ ముజామిల్ తదితరులు పాల్గొన్నారు.

# ముంపు గ్రామాలల్లో డీఎంహెచ్ఓ గ్రామస్తులకు సుచనలు సలహాలు

మంగపేట ఆగస్టు04, ప్రభాతవార్త
ఇటీవల మంగపేట మండలంలో పలు గ్రామాలు వరద ముంపుకు గురికావడం, వర్షాలు మొదలు కావడంతో మారు మూల గ్రామాలల్లో సీజనల్ వ్యాధులు విజృంభించే అవకాశం ఉండటంతో ఆయా గ్రామాలను డీఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య సందర్శించారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశాల మేరకు శుక్రవారం వరద ముంపు గ్రామాలు అయిన మంగపేట పీహెచ్‌సీ పరిధిలోని చెరుపల్లి హెల్త్ వెల్‌నెస్ సెంటర్‌ను


డీఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య సందర్శించారు.

అందులో బాగంగా గ్రామాలల్లోని వాడ వాడలా తిరిగి పరిసరాలను పరిశీలించారు. కాలువల్లో, గుంతల్లో నీరు నిల్వ ఉన్న చోట దోమల లార్వా పెరగకుండా ఆయిల్ బాల్స్ వేయించాలని పంచాయితీ కార్యదర్శి స్వప్నకి సూచించారు. వర్షా కాలం ప్రారంభం కావడంతో సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున ప్రజలకు సూచించారు. ఈకార్యక్రమంలో డీఎంహెచ్ఓతో ఇంచార్జి ఏఎంఓ దుర్గారావు, మంగపేట వైద్యులు నరేష్, హెచ్‌డబ్యూసీ వైద్యురాలు డాక్టర్ స్వప్నిత, ఎంఎల్‌హెచ్ డాక్టర్ అఫ్వేష్, హెచ్ఇఓ అబ్బాస్, హెల్త్ అసిస్టెంట్ రవి చంద్ర, ఆశాలు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

గూడూరు, ఆగస్టు 4, ప్రభాతవార్త
ఈనెల 5 గూడూరు టౌన్ విదు ్యత్‌లైన్ మరమ్మతుల నేపథ్యంలో పట్టణంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర ్పడుతుందని ఎఇ ప్రణీత్ తెలిపారు. ఆరోజు ఉదయం 7.30 గంటల నుండి మధా ్యహ్నం 12.30 గంటల వరకు పట్టణంలో విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని, పట్టణ వినియోగదారులు గమనించి సహకరించాలని ఎఇ కోరారు.

## ఓపెన్ స్కూళ్లను సద్వినియోగం చేసుకోవాలి



చెన్నారావుపేట, ఆగస్టు 4, ప్రభాతవార్త
అందుబాటులో ఉన్నటువంటి ఓపెన్ స్కూళ్లను విద్యార్థులు, యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఉప్పరపల్లి ఉన్నత పాఠశాల హెచ్ఎం ఉమారాణి, అసిస్టెంట్ కోఆర్డినేటర్ బాలాజీరావులు అన్నారు. ఈ విద్యాసంవత్సరానికి గాను ఉప్పరపల్లి పాఠశాలలో ఏర్పాటు చేస్తున్న తెలంగాణ ఓపెన్ స్కూల్లో ప్రవేశాలకు సంబందించిన కరపత్రాలు, వాల్ పోస్టర్లు శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శని, ఆదివారాల్లో కలిపి ఏడాదిలో 30 రోజుల క్లాసులు మాత్రమే ఉంటాయన్నారు. చదువుకునేందుకు వీలుకాక చదువుల్లో తప్పిన వారికి ఓపెన్ స్కూల్ విధానం ఎంతో దోహదపడుతుందన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు, విద్యార్థులు ఈ నెల 10 వరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అపరాద రుసుముతో ఈ నెల 31 వరకు అవకాశం ఉందన్నారు. పూర్తి సమాచారం కొరకు 9866776286 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

## భూ సర్వే చేపటి హద్దులు గుర్తించాలి



చెన్నారావుపేట, ఆగస్టు 4, ప్రభాతవార్త
లింగగిరి గ్రామంలో గల ప్రభుత్వ భూమి సర్వే చేపట్టి హద్దులు గుర్తించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈసంపెల్లి బాబు అన్నారు. మండలంలోని లింగగిరి గ్రామంలో నిరుపేదలు ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు శుక్రవారం సిపిఎం ఆధ్వర్యంలో నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలంటూ రెవిన్యూ డివిజన్ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 289/1/1లో ప్రభుత్వ భూమి ఉందన్నారు. అట్టి స్థలం ఆక్రమణకు గురయ్యే పరిస్థితి వచ్చిందన్నారు. తక్షణమే దీనిపై సర్వే చేపట్టి హద్దులు గుర్తించాలన్నారు. గతంలో సైతం పలుమార్లు మండల రెవిన్యూ అధికారులకు వినతిపత్రం అందించామన్నారు. అయినప్పటికీ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా న్యాయబద్ధంగా సర్వే చేసి అర్హులైన పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి నమిండ్ల స్వామి, కోరబోయిన కుమారస్వామి, గుడిసెవాసులు సుభద్ర, కౌసల్య, సబిత, ఉమారాణి, రాజు, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐని మర్యాదపూర్వకంగా కలిసిన ఆదర్శ యూత్ సభ్యులు



ఖానాపురం, ఆగస్టు 4, ప్రభాతవార్త
వరంగల్ జిల్లా ఖానాపురం మండలం నూతన బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ బి. మాధవ్‌ను ఆదర్శ యూత్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు బొకెన్ అందిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఎస్ఐని కలిసిన వారిలో వెంకటేష్, రాజు, విజయ్, అనిల్, మాయల్ తదితరులు ఉన్నారు.

## అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేము

-మండల అధ్యక్షుడు భూక్యా నరేష్



నెక్కొండ, ఆగస్టు 4, ప్రభాతవార్త
అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేమని మండల అధ్యక్షుడు భూక్యా నరేష్ అన్నారు.నెక్కొండ మండలం గత 30 రోజుల నుంచి గ్రామపంచాయతీ కార్మికులు నిర్వహిక సమ్మె కొనసాగడం జరిగింది.అలాగే మండల అధ్యక్షుడు భూక్యా నరేష్ మాట్లాడుతూ రాష్ట్ర జేఏసీ నాయకులు పిలుపు మేరకు శుక్రవారం నెక్కొండ మండలం నుంచి గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పంచాయతీ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు క్యాంపు ఆఫీస్ ముట్టడికి బయలుదేరిన నెక్కొండ గ్రామపంచాయతీ కార్మికులను పోలీసులు ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.అక్రమ అరెస్టులకు ఉద్యమము ఆపలేరని న్యాయమైన డిమాండ్లు పరిష్కరించే వరకు సమ్మెను ఉదృతం చేస్తామని చెప్పారు.


## పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్ ఫీజు రియబర్స్మెంట్ విడుదల చేయాలి

-ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి బానోతు వినోద్ కుమార్



నెక్కొండ, ఆగస్టు 4, ప్రభాతవార్త
పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్ ఫీజు రియబర్స్మెంట్ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి బానోతు వినోద్ కుమార్ డిమాండ్ చేశారు.శుక్రవారం భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నెక్కొండ మండల కమిటీ ఆధ్వర్యంలో నెహ్రూ సెంటర్ వద్ద పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్ ఫీజు రియబర్స్మెంట్ విడుదల చేయాలని నిరసన కార్యక్రమం చేపట్టారు.అనంతరం బానోతు వినోద్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కళాశాల విద్యార్థులకు పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్ ఫీజు రియర్స్మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 5100 కోట్లు బకాయిలు పెండింగ్లో ఉన్న రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని వారు విమర్శించారు. కార్యక్రమంలో భూక్యా సంతోష్, సందీప్, భూక్యా శ్రీకాంత్, అజయ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## అస్వస్థతకు గురై వ్యక్తి మృతి



వెంకటాపురం (నూగూరు), ఆగస్టు04,ప్రభాతవార్త:
మండల కేంద్రంలోని సున్నంబట్టీ వీదికి చెందిన అలం లక్ష్మయ్య అస్వస్థతకు గురై మృతి చెందిన ఘటన శుక్రవారం నాడు చోటు చెసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బుధవారంనాడు గోదావరిలో చేపలు పట్టెందుకు అలం లక్ష్మయ్య,గట్టు నర్సింహారావులు ఇద్దరు వెళ్లారు అని చేపలు పడుతున్న క్రమంలో లక్ష్మయ్య నీటిలో మునగడంతో అతనిని నర్సింహారావు రక్షించి ఇంటికి తీసుకువచ్చి బంధువులకు అప్పగించాడు అని నీటిలో మునగ వేయడంతో నీరసంగా ఉన్నా అతను ఇంట్లో నిద్రించగా ఎంతకి నిద్రలేవకపోవడంతో వైద్యం నిమిత్తం అతని భార్య లక్ష్మీ వైద్యశాలకు తీసుకువచ్చింది అని అతను చికిత్స పొందుతూ మృతిచెందాడు అని దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అశోక్ తెలిపారు.

# నేరాలు-దారుణాలు



## ఎల్లమ్మ గుడిలో దొంగలు పడ్డారు



హసన్‌పర్తి ఆగష్టు4 ప్రభాతవార్త:
హన్మకొండ జిల్లా హసన్‌పర్తి మండల కేంద్రంలోని దేవన్నపేట గ్రామంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో గత రాత్రి గుర్తుతెలియని దొంగలు పడి హుండీలను పగలగొట్టి నానా భీబత్సం సృష్టించారని స్థానిక ఇన్స్‌పెక్టర్ టి.,గోపి తెలిపారు. ఆలయ పర్యవేక్షకులు స్థానికులు ఆలయ భాధ్యులు స్థానిక పోలీసులకు ఇచ్చిన పిర్యాదు మేరకు అమ్మవారికి చెందిన బంగారం వెండి వడ్డానంతో పాటు హుండీలను అపహరించినట్లు పేర్కొన్నారు. ఎత్తుకెళ్లిన హుండీల్లో సమారు 40వేల వరకు నగదు ఉంటుందని పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నామని త్వరలో దొంగలను అదుపులోకి తీసుకుని దొంగిలించబడిన బంగారు వెండి నగదు రికవరి చేస్తామని ఈ సంధర్భంగా సిఐ గోపి తెలిపారు.

## కేంద్రం ప్రభుత్వం తీసుకువచ్చిన 4 లేబర్ కోడులను రద్దు చేయాలి

-ఐఎఫ్‌టియు(న్యూ) రాష్ట్ర అధ్యక్షులు మోడెం మల్లేశం



నర్సంపేట, ఆగస్టు 4, ప్రభాతవార్త
కార్మిక హక్కుల పరిరక్షణకై పోరాడు దాం,కేంద్రం ప్రభుత్వం తీసుకువచ్చిన 4 లేబర్ కోడులను రద్దు చేయాలని ఏఐఎఫ్‌టియు(న్యూ) రాష్ట్ర అధ్యక్షులు మోడెం మల్లేశం అన్నారు.ప్రజల సంప ్దైనా ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ కార్పోరేట్లకు అప్పగించడాన్ని వ్యతిరేకిస్తూ,44 కార్మిక చట్టాలను 4 కోడ్‌లుగా మార్చి,కార్మిక హక్కులను మోడీ-కేంద్ర ప్రభుత్వము అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ,వరంగల్ జిల్లా పరిధిలో శుక్రవారం మిల్ అండ్ హామాలీ వర్కర్స్ యూనియన్ ఏఐఎఫ్‌టియు(న్యూ) ఆధ్వర్యంలో నర్సంపేటలోని అమరవీరుల స్థూపం ముందు కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన తెలియజేశారు.అలాగే నర్సంపేట పరిధిలోని ఎంజీఆర్ మిల్ ఇండస్ట్రీ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో,కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 4 లేబర్ కోడులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ,కేంద్ర ప్రభుత్వ మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన తెలియచేశారు.రాజుపేట ఏరియా కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 4 లేబర్ కోడులను రద్దు చేయాలని,మోడీ కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్‌టియు(న్యూ) అనుబంధ మిల్ అండ్ మామాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి రుద్రారపు ఎల్లయ్య, జిల్లా అధ్యక్షులు బైరబోయిన ఐలయ్య, జిల్లా నాయకులు మెరుగు జనార్ధన్, మంద మల్లయ్య, రొట్ట శ్రీనివాస్, గడ్డం శ్రీనివాస్, చింతం యాకన్న, బుల్లి శ్రీనివాస్, బాస రాజేందర్, కొలిపాక మొగిళి, రవి తదుతురులు పాల్గొన్నారు.

## 500కి గ్యాస్ సిలిండర్,5 లక్షల రూపాయల ఇందిరమ్మ ఇల్లు పథకం



నర్సంపేట, ఆగస్టు 4, ప్రభాతవార్త
కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో 500కే గ్యాస్ సిలిండర్ ఇల్లు లేని నిరుపేదలకు 5 లక్షల ఇంటి పథకం అమలు చేస్తామని ప్రజలకు నర్సంపేట పట్టణ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ హామీ ఇస్తున్నారు.శుక్రవారం నర్సంపేట పట్టణంలోని 22వ డివిజన్లో కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ ఆధ్వర్యంలో మాజీ శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి సూచనల మేరకు మీ ఇంటికి మన కాంగ్రెస్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి కాంగ్రెస్ ప్రభుత్వంలో అమలు చేయబోయే ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల దృష్టికి తీసుకువెళ్లాలనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే నిరుద్యోగ యువకులకు 2 లక్షల ఉద్యోగాలు ఒకే సంవత్సరంలో నియమాకాలు జరిపిస్తామని ఇంట్లో ఎంతమంది లబ్ధిదారులు ఉంటే అంతమందికి పెన్షన్లు 4 వేల రూపాయల చొప్పున ఇస్తామని ఇంటింటికి తిరిగి ప్రజలకు నాయకులు రతన్ కుమార్ పట్టణ ఉపాధ్యక్షులువేముల సారంగం గౌడ్ పట్టణ కార్యదర్శి నాంపల్లి వెంకటేశ్వర్లు 22వ డివిజన్ అధ్యక్షులు కోయా శ్రీనివాస్ కార్యదర్శి తోగరు దేవేందర్, విద్యార్థి సంఘం అధ్యక్షులు ఉత్తంకుమార్, యూత్ అధ్యక్షులు జిజుల కార్తీక్, యూత్ కార్యదర్శి సాయి పటేల్, సందీప్, బాలు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి



**-ప్రజాసంఘాల నాయకులు**

**మల్హర్‌రావు, ఆగష్టు 4, ప్రభాతవార్త**

గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం మండలకేంద్రమైన తాడిచర్ల మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో పంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మెకు ప్రజా సంఘాల నాయకులు మద్దతు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..జేఏసీ ఆధ్వర్యంలో గత కొన్ని రోజులుగా సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేకపోవడం బాధాకరమన్నారు. గ్రామాల్లో జరిగే ప్రభుత్వ పనుల్లో గ్రామ పంచాయతీ కార్మికుల పాత్ర ఎంతో కీలకమని, కరోన విపత్కర పరిస్థితుల్లో ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వహించారని తెలిపాఉ. పంచాయతీ కార్మికులు సమ్మె చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వంలో ఏమాత్రం చలనం లేకపోవడం దారుణమన్నారు. భారీ వరదల వల్ల సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, వెంటనే కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈకార్యక్రమంలో యూవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు అక్కల బాపు యాదవ్, వాల్మీకిబోయ సంఘాల జిల్లా అధ్యక్షుడు మీనుగు నాగేష్, ఆదివాసీ సంఘం నాయకులు కస్తూరి మహేష్, నాయకులు కాల్వల సమ్మయ్య, నర్సింగం తదితరులు పాల్గొన్నారు.

# కాటారంలో ఏఎన్ఎంల ముందస్తు అరెస్ట్



**కాటారం, ఆగష్టు 4, ప్రభాతవార్త**

కాటారం మండలకేంద్రంలో గురువారం రెండవ ఏఎన్ఎంలను కాటారం పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న క్రమంలో రెండవ ఏఎన్ఎంలను వెళ్లనీయకుండా ముందస్తుగా వారిని కాటారం మడలకేంద్రంలో అదుపులోకి తీసుకొని స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. ఈసందర్భంగా పలువురు 2వ ఏఎన్ఎంలు మాట్లాడుతూ..16సంవత్సరాల నుండి కాంట్రాక్టు ఉద్యోగులుగా పని చేస్తున్నా మమ్మల్ని జీఓ నంబర్ 16ప్రకారం హెల్త్ అసిస్టెంట్‌లను ఏరకంగా రెగ్యూలర్ చేశారో అదేవిధంగా రెగ్యూలర్ చేయాలని 2వ ఏఎన్ఎంలు డిమాండ్ చేశారు. తమ డిమాండ్లను, ఇబ్బందులను ఇప్పటికే చాలాసార్లు మంత్రి షరీష్‌రావు, ఎమ్మెల్సీ కవితతో పాటు పలువురు ఎమ్మెల్యేలకు కలిసి విన్నవించినట్లు ఏఎన్ఎంలు తెలిపారు. కాగా తమ విన్నపాన్ని పట్టించుకోకపోవడంతో సెకండ్ ఏఎన్ఎంలు అందరూ అసెంబ్లీ ముట్టడికి పిలపునిచ్చినట్లు తెలిపారు. కాగా పోలీసులు అసెంబ్లీ ముట్టడికి వెళ్లనీయకుండా, తమ సమస్యలను పరిష్కరించేకోనీయకుండా రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం పోలీసులను ఉపయోగించుకొని అడ్డుకోవడం దారుణమని ఏఎన్ఎంలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైన రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసిఆర్, మంత్రులు హరీష్ రావు, కేటిఆర్, ఎమ్మెల్సీ కవితలు 2వ ఏఎన్ంల సమస్యలు మరోసారి పునరాలోచించుకొని తమను రెగ్యూలరైజ్ చేసి మాజీవితాల్లో వెలుగులు నింపాలని వేడుకున్నారు. ఈకార్యక్రమంలో కాటారం మండలంలోని 2వ ఏఎన్ఎంలు జి.సరళ, లత, జే.సునీత, టి.విజయలక్ష్మీ, జే.శ్యామలత, పి.రజిని, కే.శ్యామల, పి.రజిత తదితరులు ఉన్నారు.

## ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన



**కాటారం, ఆగష్టు 4, ప్రభాతవార్త**

మండలంలోని మద్దుల పల్లి గ్రామ పంచాయతీలో గురు వారం కాటారం ఎంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో గిరి వికాస్ పథకం ద్వారా బోర్లు వేసుకున్న లబ్దిదారులకు అయిల్ ఫామ్ సాగుపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఎంపిడిఓ శంకర్ నాయక్ మాట్లాడుతూ.. కోతులు, అడవి పందుల భారీ నుండి తప్పించుకోవడానికి ప్రత్యామ్నాయ పంటగా ఆయిల్ ఫామ్‌తో మంచి లాభాలు పొందవచ్చని అన్నారు. ఈమేరకు పంటకు సంబంధించిన వివరాలను మండల వ్యవసాయాధికారి గిరి రామకృష్ణ వివరించారు. ఈకార్యక్రమంలో ఉపాధి హామీ ఏపిఓ నేరడ వెంకన్న, సర్పంచ్ గుండపు రమేష్, పంచాయతీ కార్యదర్శి బీరెల్లి కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## జీపి భవనాలను సెప్టెంబర్ చివరి వరకు పూర్తి చేయాలి

**ఎంపిడిఓ పెద్ది ఆంజనేయులు**

**మహముత్తారం, ఆగష్టు 4, ప్రభాతవార్త**

మండలంలో నూతన గ్రామ పంచాయతీలకు మంజూరు చేయబడిన భవనాలను సెప్టెంబర్ చివరి వరకు పూర్తి చేయాలని ఎంపిడిఓ పెద్ది ఆంజనేయులు గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ టెలికాన్ఫరెన్స్‌లో రూ.20లక్షల నిధులతో మంజూరు చేయబడిన భవనాలు సెప్టెంబర్ చివరి వరకు పూర్తి చేయాలని సంబంధిత సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులను ఆదేశించినట్లు తెలిపారు. మండల పరిధిలోని కొర్లకుంట, వజినేపల్లి, పోలారం, మహబూబ్‌పల్లి, నిమ్మగూడెం, సింగంపల్లి, సింగారం, స్థంభంపల్లి(పికె) గ్రామ పంచాయతీలకు నూతన భవనాలు మంజూరు కాగా ఇప్పటి వరకు కొర్లకుంట, వజినేపల్లి, పోలారం, నిమ్మగూడెం గ్రామాలలో భవన నిర్మాణాలు ప్రారంభం చేయకపోవడంతో ఆగ్రామాలకు వెళ్లి సర్పంచ్‌లను వెంటనే పనులు ప్రారంభించాలని చెప్పారు. తహశీల్దార్ శ్రీనివాస్, మండల ప్రత్యేకాధికారి యస్‌సి కార్పోరేషన్ ఈడి శ్రీనివాస్ రావు, ఏఈ పిఆర్ సురేష్, ఏపిఓ కుమారస్వామి, సంబంధిత గ్రామాల సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## నేటితో రైతుభీమా దరఖాస్తు గడువు ముగింపు

**-మండల వ్యవసాయాధికారి కె.సతీష్**

**మహముత్తారం, ఆగష్టు 4, ప్రభాతవార్త**

నేటితో రైతు భీమా దరఖాస్తు గడువు ముగియనున్నట్లు మహముత్తారం మండల వ్యవసాయాధికారి కె.సతీష్ గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. కావున భీమా చేసుకోకుండా ఉన్న రైతులు దరఖాస్తు ఫారం, పట్టాపాస్ పుస్తకం, రైతు ఆధార్, నామిని ఆధార్‌లతో రైతు నేరుగా వచ్చి రైతు వేదికలో ఏఈఓ వద్ద సాయంత్రం 5గంటల లోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. కావున ఇట్టి అవకాశాన్ని సంబంధిత రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ఇక్కడ లక్కే.. అసలు కిక్కు!

**-మద్యం షాపుల టెండర్‌కు డ్రా పద్ధతి !**

**-సిండికేట్ కానున్న యజమానులు ?**

(పరకాల-ప్రభాతవార్త)




ఇన్నాళ్ళుగా మద్యం షాపులు నిర్వహిస్తున్న యజమానులు తిరిగి తమ షాపులను దక్కించుకోవడానికి సిండికేట్‌గా ఏర్పడేందుకు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం.మద్యం షాపుల టెండర్‌కు డ్రా యజమానుల విధానం పాటించాలనే ప్రభుత్వ నిబంధనలతో ఆ షాపుల యజమానుల విధానంలో మార్పు చోటు చేసుకున్నట్లు తెలుస్తోంది.శుక్రవారం ప్రారంభమయ్యే దరఖాస్తుల ప్రక్రియతో డ్రా పద్ధతిని ఎంపిక చేసే విధానంలో ఇక్కడ లక్కే ప్రధానమైన కిక్కుగా పరిణమిస్తోంది.పరకాల ప్రాంతంలో ఉన్న 9 మద్యం షాపులకు ఆయా యజమానులు దరఖాస్తులు సమర్పించడానికి సన్నద్ధమవుతున్నారు.రిజర్వేషన్‌ల ప్రాతిపదికన కేటాయించనున్నారు.ఈ క్రమంలో ఏ ప్రాంతంలో ఏ షాపు ఏ రిజర్వేషన్ క్యాటగిరిలోకి వచ్చిందని ఈ మేరకు దరఖాస్తు జత చేయాల్సిన పత్రాలను సిద్ధం చేసుకుంటున్నారు.ఈ నెల 4 నుంచి ప్రారంభమయ్యే దరఖాస్తుల ప్రక్రియకు తమ అనుమాయులను కలుపుకుంటూ సిండికేట్‌గా ఏర్పడనున్నట్లు విశదమవుతున్నది.కగా దరఖాస్తు చేసుకునే మద్యం వ్యాపారుల జాతకం ఈ నెల 21న తేలనుంది.మందు టెండర్లకు ముందప్తు దరఖాస్తుల కిక్కు రగులుకుంది.




## మల్హర్ నూతన తహశీల్దార్‌గా బాధ్యతలు స్వీకరణ

**మల్హర్‌రావు, ఆగష్టు 4, ప్రభాతవార్త**



మల్హర్‌రావు మండల నూతన తహశీల్దార్‌గా ములుగు జిల్లా మంగపేట తహశీల్దార్‌గా విధులు నిర్వహించిన వై.శ్రీనివాస్ శుక్రవారం మల్హర్ తహశీల్దార్‌గా పదవి బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ విధులు నిర్వహించిన తహశీల్దార్ పి.శ్రీనివాస్‌ను ఆకస్మికంగా భూపాలపల్లి తహశీల్దార్‌గా బదిలీ చేస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.

## ఎన్నికల వివరాల పట్ల సూచనిలిచ్చిన ఆర్‌డిఓ

**కాటారం, ఆగష్టు 4, ప్రభాతవార్త**



కాటారం మండలకేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం మంథని ఆర్డీఓ చేరుకొని రానున్న ఎన్నికలకు సంబంధించిన వివరాలను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో కాటారం నూతన తహశీల్దార్ ఎ.నాగరాజు, నాయబ్ తమశీల్దార్ రామ్మోహన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాటారం నూతన తహశీల్దార్‌గా ఎ.నాగరాజు

**కాటారం, ఆగష్టు 4, ప్రభాతవార్త**



కాటారం నూతన తహశీల్దార్‌గా ఎ.నాగరాజు గురువారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఇది వరకు తహశీల్దార్‌గా విధులు నిర్వహించిన లక్కాకుల జివాకర్ రెడ్డి పదోన్నతిపై ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరు ఆర్డీఓగా వెళ్లారు. కాగా ములుగు జిల్లా నుండి బదిలీపై వచ్చిన ఎ.నాగరాజు కాటారం తహశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా నూతన తహశీల్దార్‌ను పలువురు మర్యాద పూర్వకంగా కలుసుకొని శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

## అసెంబ్లీ ముట్టడికి వెళ్లకుండా ఏఎన్‌ఎంల అరెస్టు




**మల్హర్‌రావు, ఆగష్టు 4, ప్రభాతవార్త**

కాంట్రాక్టు ఉద్యోగులుగా పని చేస్తున్నా సెకండ్ ఏఎన్ఎంలను జీఓ నంబర్ 16ప్రకారం హెల్త్ అసిస్టెంట్లను రెగ్యులరైజ్ చేసినట్లు రెగ్యులరైజ్ చేయాలనే డిమాండ్లతో ఏఐటియుసీ, ఏఎన్ఎంల పిలుపు మేరకు శుక్రవారం అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్తున్న మండలంలోని 2వ ఏఎన్ఎంలు స్వప్న, సరిత, ఉమా, సాధన, సవిత, సుజాత, భాగ్యలక్ష్మీలను కొయ్యూరు పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. ఈసందర్భంగా ఏఎన్ఎంలు విలేకరులతో మాట్లాడుతూ..తమ న్యాయమైన డిమాండ్లను అనేకసార్లు మంత్రి హరీష్ రావుతో పాటు ఎమ్మెల్సీ కవిత, పలువురు ఎమ్మెల్యేలకు అనేకమార్లు ఏఎన్ఎంలు విన్నవించినా పటినంటచుకోకపోవడంతోనే అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చినట్లు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమ న్యాయమైన డిమాండ్లను వెంటనే రెగ్యులరైజ్ చేసి పరిష్కరించాలని కోరారు.

# రూ.61 కోట్లలో..! పరకాల లోతట్టు ప్రాంతాలకు ఎంత ?

-కనీసం సౌకర్యాలు లేని ఆ కాలనీలు !

(పరకాల-ప్రభాతవార్త)

పది రోజులపాటు పరకాలను అతలాకుతలం చేసిన అల్పపీడనం పరకాల ప్రాంతానికి ఒక పీడకల.ఇండ్లే డ్రైనేజీలు అయినాయి.రోడ్లే నాలాలుగా మారాయి.నాలాలు,డ్రైనేజీలు కబ్జాకు గురి అయినాయనేది వాస్తవం.దశాబ్ద కాల ప్రభుత్వ పరిపాలనలో ప్రజా ప్రతినిధులు గానీ, అధికారులు గాని పట్టించుకున్న దాఖలాలు లేవు. చేతులు కాలాకా ఆకులు పట్టుకున్న చందంగా ఇండ్లలోకి నిత్యవసర సరుకులు,వస్తు సామగ్రి, వాహనాలు కొట్టుకుపోయి జనం విషాదంలో మునిగిపోయారు.దీంతో చలించిపోయిన పరకాల




శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి,ముఖ్యమంత్రి కేసీఆర్‌కు సమస్య ఉపద్రవాన్ని వివరించారు. దీంతో అనుగ్రహించిన ముఖ్యమంత్రి రూ.61 కోట్లు మంజూరు చేశారని ఎమ్మెల్యేనే స్వయంగా ప్రకటించారు.ఇక్కడ ప్రదానంగా పరకాలలోని లోతట్టు ప్రాంతాలైనా శ్రీనివాస కాలనీ (బిజెపి), మమతా నగర్, మాదారం కాలనీ(బిఆర్ఎస్)లు లోతట్టు ప్రాంతాలు.ఇక్కడ సైడు కాలువలు లేవు.కనీసం మట్టి రోడ్డు కూడా లేని దుర్భర పరిస్థితుల్లో లోతట్టు ప్రాంత వాసులు దశాబ్ధి కాలంగా ఇబ్బందులకు గురవుతున్నారు.కాగా పరకాల నియోజకవర్గంలో వరద బీభత్స వానికి గురై తెగిన చెరువులు, కుంటలు, రహదారులు, పట్టణ,గ్రామీణ ప్రాంతాలలో నిర్మాణ పనులకు నిధులు వినియోగించనున్నారని లోతట్టు ప్రాంత వాసులు చెబుతున్నారు.ఈ క్రమంలో ప్రధానంగా లోతట్టు ప్రాంతాలైన శ్రీనివాస కాలనీ,మమతా నగర్ ప్రాంతాలలలో సరైన డ్రైనేజీ,సీసీ రోడ్డు నిర్మాణం చేయాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని పలువురు పేర్కొంటున్నారు.




## 65 వైన్స్ షాపులకు గెజిట్ నోటిఫికేషన్ విడుదల

ప్రభాతవార్త- హన్మకొండ:



ఎక్సైజ్ పాలసి 2023- 25కు నూతన పాలసీలకు దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్లు 65 వైన్స్ షాపులకు గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసినట్లు ఎక్సైజ్ సూపర్డెంట్ చంద్రశేఖర్ హన్మకొండ కలెక్టరేట్‌లో సమావేశంలో పేర్కొన్నారు. వరంగల్ అర్బన్, కాజిపేట, ఖిలావరంగల్, హన్మకొండ ఎక్సైజ్ స్టేషన్ల పరిధిలో దరఖాస్తు దారుడికి రెండు లక్షల రూపాయలు డిపాజిట్ చేయాలని ఎస్సీ10, ఎస్టీ 1, బీసీ గౌడ 15తో దరఖాస్తు చేసుకోవాలని, జనరల్ కేటగిరిలో 39 దరఖాస్తులు ఈ నెల 4వ తేది నుండి 18 వరకు స్వీకరించనున్నట్లు, ఈ నెల 21న అంబేద్కర్ భవన్ వేదికగా డ్రా ఉంటుందని ఎక్సైజ్ సూపర్డెంట్ చంద్రశేఖర్ వెల్లడించారు.

## మానవ హక్కుల కమీషన్‌ను ఆశ్రయించిన బిజెపి అధికార ప్రతినిధి

ప్రభాతవార్త- హన్మకొండ:



గత నెల 29న పోతననగర్‌లో బిజెపి కార్యకర్తలు ఏషబోయిన పురుషోత్తం ఆలకుంట అనిల్‌లను సీఐ ముస్కే, శ్రీనివాస్, చెయ్యి చేసుకొని దుర్భాషలాడిన విషయమై హైదరాబాద్‌లోని మానవ హక్కు కమీషన్‌లో బిజెపి అధికార ప్రతినిధి ఏనుగుల రాకేష్‌రెడ్డి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చట్ట వ్యతిరేకంగా కేవలం పోలీస్ యూనిఫాంను అడ్డుపెట్టుకొని అధికార పార్టీ నాయకుల ఆదేశాల మేరకు మా పార్టీ కార్యకర్తలపై దాడి చేసిన సిఐ శ్రీనివాస్ శిక్షణ అనుభవించక తప్పదన్నారు. రాష్ట్ర జాతీయ మానవ హక్కుల కమీషన్‌తో బీసీ కమీషన్ కూడా ఆశ్రయిస్తామని వదిలే ప్రసక్తే లేదని అన్నారు. ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్, రాష్ట్ర ప్రభుత్వం మా కార్యకర్తలపై చేసిన దాడిని న్యాయబద్ధంగా ఎదుర్కొని బుద్ధి చెప్తామన్నారు.

## గ్రామపంచాయితీ కార్మికుల అరెస్టు దుర్మార్గం

-పంచాయితీ జేఏసీ మండల కార్యదర్శి సతీష్ కుమార్

గోవిందరావుపేటప్రభాతవార్త




పంచాయితీ కార్మికులను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేయడం దుర్మార్గమైన చర్య అని గ్రామపంచాయితీ కార్మిక జేఏసీ మండల కార్యదర్శి సతీష్ కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని పసర పోలీస్ స్టేషన్‌లో సతీష్ మాట్లాడుతూ..గ్రామపంచాయితీ ఉద్యోగుల రాష్ట్ర వాప్త సమ్మెలో భాగంగా శుక్రవారం పంచాయితీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఇల్లు ముట్టడిలో భాగంగా చలో పాలకుర్తి వెళ్లే సమయంలో ముందస్తుగా గ్రామపంచాయితీ ఉద్యోగులను గోవిందరావుపేట మండలం పసర పోలీసులు అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని అంతకంతకు ఉవ్వెత్తున ఉద్యమం లేస్తుందన్న విషయాన్ని గుర్తించాలని అన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు తగినట్లు గుణపాఠం చెబుతారని అన్నారు. అరెస్ట్ అయిన వారిలో సూరారాపు రాజు జన్ను సమ్మక్క సంపత్ మోరభాగ్య పంచాయితీ సిబ్బంది ఉన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ గృహాలు నిర్మించి ఇవ్వాలి

-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకటకృష్ణ

గోవిందరావుపేట ప్రభాతవార్త:



వరద బాదితులకు రాష్ట్ర ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ గృహాలు నిర్మించి ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకటకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం నేతాజీ నగర్ గ్రామంలో వరదల వల్ల నష్టపోయిన 50 కుటుంబాలకు దాతల సహకారంతో నిత్యవసర వస్తువులను కాంగ్రెస్ పార్టీ ఆధ్వరనంయలో పంపిణీ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో వరదల వలన ప్రాణాలు కోల్పోతుంటే చర్యలు చేపట్టకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని అన్నారు. అలాగే భారీ వర్షాలు ఉన్నాయని, వాతావరణ శాఖ వారు ముందుగా హెచ్చరించిన కూడా ముందస్తు చర్యలు చేపట్టకుండా ఇంత నష్టానికి పరోక్షముగా కారకులయ్యారు అని అన్నారు. ములుగు నియోజకవర్గంలో నేను స్వచ్ఛంద సేవ సంస్థల ద్వారా వరద బాధితులకు కనీస అవసరాలను తీరుస్తూ క్షణం తీరిక లేకుండా గడుపుతున్న అని, కానీ మీరు మ్రాత్రం కనీసంగా వరదల గురించి మాట్లాడకుండా ఉండడం విడ్డూరంగా ఉందని, వరదల్లో చిక్కుకుని మృతి చెందిన కుటుంబాలకు వెంటనే రూ.5లక్షలు, ఇండ్లు కోల్పోయి సర్వసం కోల్పోయిన వారికి డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు కట్టించి, వంట సామాగ్రి కొరకు రూ.లక్ష సమాయం, నీట మునిగిన ఇండ్లకు రూ.లక్ష సహాయం అందించాలని, వదరల వల్ల పోలాల్లో ఇసుక మేటలు పెట్టి పంటలు దెబ్బతిన్నాయని, ఎకరానికి రూ.30వేలు తక్షణ సహాయం అందించాలని సీఎం కేసీఆర్‌ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పులుగుజు వెంకన్న, ఎస్ఎస్ చైర్మన్ పొన్నాల ఎల్లారెడ్డి, మంల ఇంచార్జి కొంపెల్లి శ్రీనివాస్‌రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాంనాయక్, బద్దం లింగారెడ్డి, దేపాక కృష్ణ, పంగ శ్రీను, కొర్ర శ్రీను తదితర నాయకులు పాల్గొన్నారు.

## వరినాటు వేసి హర్శం వ్యక్తం చేసిన బిఆర్ఎస్

**రైతు బాంధువుడు సిఎం కేసిఆర్**

**బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బాదం ప్రవీణ్**



ములుగు, ఆగస్టు 4, ప్రభాతవార్త :

తెలంగాణ రైతులకు సిఎం కేసిఆర్ లక్ష రూపాయలు రుణమాఫీ చేసి వారిపట్ల తనకున్న ప్రేమను చాటుకున్నారని బిఆర్ఎస్ ములుగు మండల అధ్యక్షులు బాదం ప్రవీణ్ అన్నారు. రైతు రుణమాఫీ చేసిన సందర్భంగా ఆయన నేతృత్వంలో శుక్రవారం రైతులకు మద్ధతుగా వరినాటు వేసి హర్శం వ్యక్తం చేశారు. అనంతరం కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాదం ప్రవీణ్, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు పోరిక విజయ రాం నాయక్, జిల్లా యూత్ అధ్యక్షుడు కోగిల మహేష్, జిల్లా సోషల్ మీడియా ఇంచార్జీ శీలం మధు, పీఏసీఎస్ డైరెక్టర్ బైకాని సాగర్, జాకారం సర్పంచ్ దాసరి రమేష్, బరిగలానిపల్లె సర్పంచ్ లతా నర్సింగారావు, గడ్డం భద్రయ్య, బల్గూరి నవీన్, రైతులు టిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏఎన్ఎంల ముందస్తు అరెస్టు

పరకాల, ఆగస్టు4, ప్రభాతవార్త



వైద్య ఆరోగ్య అనుబంధ సంఘం (సీఐటియూ) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు హైదరాబాద్‌కు బయలుదేరేందుకు సిద్ధమవుతున్న రెండు ఏఎన్ఎమ్‌లను, ఇతర వైద్య సిబ్బందిని పరకాల పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకొని అరెస్టు చేశారు. ఈ సంరద్భంగా రెండవ ఏఎన్ఎమ్‌లు మాట్లాడుతూ గత 14 సంవత్సరాల క్రితం రెండవ ఏఎన్ఎంలుగా కాంట్రాక్ట్ ప్రతిపాధికన ఎంపికయ్యామని అప్పటి నుండి ప్రభుత్వం రెగ్యూలర్ చేస్తుందనే ఆశతో ఎదురుచూస్తున్నా మమ్మల్ని పట్టించుకోవడం లేదని వాపోయారు. ఒకవైపు పని ఒత్తిడి మరోవైపు చాలిచాలని జీతాలతో ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని పెరిగిన ధరలతో జీతాలు సరిపోక జీవచ్ఛవంలా బతుకుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు మారుతాయే తప్పా, జీవితాలు మారడం లేదని ఇప్పటికైనా ప్రభుత్వం గుర్తించి ఎలాంటి పరీక్షలు, షరతులు లేకుండ పర్మినెంట్ చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. తెంగాణ ప్రభుత్వం విడుదల చేసిన 16 నెంబర్ జీవోలో రెండో ఏఎన్ఎంలను చేర్చి రెగ్యూలరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. ల్యాబ్‌టెక్నీషియన్‌లు చంద్రమౌళి, ప్రశాంత్, సుమలత, స్టాఫ్ నర్సలు రజిత, ప్రమీల, ల్యాబ్ అటేండర్ కుక్కల రమేష్, డాటా ఎంట్రీ ఆపరేటర్ రోజా, డ్రైవర్ విష్ణుమూర్తిలు పాల్గొన్నారు.

## గాయపడిన వ్యక్తిని పరామర్శించిన ఇనగాల

పరకాల, ఆగస్టు 4, ప్రభాతవార్త



పరకాల మున్సిపల్ పరిధిలోని 13వ వార్డుకు చెందిన బొచ్చు రాజు కుమారుడు సిద్ధు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి హన్మకొండలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతుండగా కాంగ్రెస్ పార్టీ పరకాల నియోజకవర్గ ఇంచార్జ్ ఇనగాల వెంకట్రాం రెడ్డి పరామర్శించారు.రాజు కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి,ఆసుపత్రి సిబ్బందిని సిద్ధు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.మంచి వైద్యం అందించేందుకు చర్యలు తీసుకోవాలని ఆసుపత్రి వైద్యులను కోరారు.ఆయన వెంట సంగెం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాస్, ఊకల్ గ్రామ పార్టీ అధ్యక్షులు నాగరాజు, యూత్ ప్రధాన కార్యదర్శి మండల నరేష్, పరకాల పట్టణ 13వ వార్డు కాంగ్రెస్ నాయకులు బొచ్చు వినోద్ కుమార్, పరకాల పట్టణ ఇనగాల యువసేన అధ్యక్షులు బొచ్చు రాకేష్, బొచ్చు చరణ్, ఒంటేరు చరు, అజయ్, రాము, కృష్ణకాంత్‌లు ఉన్నారు.

## నష్టపోయిన బాధితులను ఆదుకోవాలి

-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి

పరకాల, ఆగస్టు 4, ప్రభాతవార్త



ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఇళ్లు కూలిపోయిన,దెబ్బతిని నష్ట పోయిన బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు,పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి, బొమ్మకంటి చంద్రమౌళి శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు.వర్షాల తాకిడికి అనేక గ్రామాల రోడ్లు,అంతర్గత రోడ్లు చాలా వరకు దెబ్బతిన్నాయని,చెరువు కుంటల్లోకి నీరు చేరుతున్నందున ఎలాంటి ప్రమాదాలకు చోటు లేకుండా మరమ్మత్తులు చేసి ఆధునీకరించాలని కోరారు.పంటలు కొంత మేర దెబ్బతిన్నాయని, బాధితులకు తగిన పరిహారం అందించాలన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి నష్టం అంచనాలను ప్రభుత్వానికి నివేదించాలని కోరారు. బాధిత కుటుంబాలకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు నిర్మించి మనోధైర్యం కల్పించాలన్నారు.వర్షాలకు ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు,వసతి గృహాల భవనాలు,పరిసరాలు పాడయ్యాయని, విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా వెంటనే తగిన చర్యలు తీసుకోవాలన్నారు.ఛ

# తన హయాంలోనే నియోజకవర్గ అభివృద్ధికి పునాది పడింది

– కార్యకర్తల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే రేవూరి

**చెన్నారావుపేట, ఆగస్టు 4, ప్రభాతవార్త**

గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్న కాలంలోనే నర్సంపేట నియోజకవర్గంలో అభివృద్ధికి పునాది పడిందని మాజీ ఎమ్మెల్యే బిజెపి రాష్ట్ర నాయకులు రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. అర్హులైన వారందరికి డబుల్‌బెడ్‌రూం ఇండ్లు మంజూరి చేయాలంటూ మండల కేంద్రం చెన్నారావుపేటలో శుక్రవారం ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఆ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చి నినాదాలు ఇచ్చారు. ఈ సందర్భంగా రేవూరి మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా గెలువక ముందే కాంట్రాక్టర్‌గా పనిచేశాడన్నారు. తనది ఓ ఉన్నత కుటుంబం అన్నారు. అలాంటి నేను మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచి అభివృద్దే లక్ష్యంగా పనిచేశానన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన నాటికి నర్సంపేటలో పరిస్థితులు ఎంతో భయంకరంగా ఉండేవన్నారు. తన హయాంలోనే విద్యా, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి రోడ్ల విస్తరణ చేశామన్నారు. అలాగే అర్హులైన వారికి ఇండ్ల స్థలాలు ఇప్పించామన్నారు. తనకు ప్రజల మద్దతు ఎల్లప్పుడు ఉంటుందన్నారు. మిగతా వారిలాగా మాయ మాటలతో మోసం చేయడం రాదన్నారు. ప్రజలు మనస్సాక్షిగా ఆలోచించి అభివృద్ధిని కాంక్షించే వారిని ఎన్నుకోవాలన్నారు. ప్రజలు అవకాశం ఇస్తే మరోసారి నర్సంపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా గెలుపొందడం ఖాయమన్నారు.

కుటుంబ పాలనకు ముగింపు పలకాలి....

కాగా ప్రస్తుతం రాష్ట్రంలో అవినీతి కుటుంబ పాలన రాజ్యమేలుతుందన్నారు. అంతేగాక పేద కుటుంబాలకు డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు కట్టించి గృహ ప్రవేశానికి తననే పిలువాలని చెప్పిన మోసకారి అన్నారు. అంతే తప్పా ఏ ఒక్కరికి ఇళ్లు వచ్చిన దాఖలాలు లేవన్నారు. ఇకపోతే మద్యం షాపుల వేలానికి మరో నాలుగు నెలలు సమయం ఉన్నా ఆర్థిక మాంద్యంతో అప్పుడే టెండర్లను పిలిచాడన్నారు. ఒక పక్క ప్రభుత్వ భూములను దిక్కరిస్తూ మరోపక్క మద్యం పేరుతో ప్రజలను దోపిడి చేస్తూ వారి ఆరోగ్యాలను దెబ్బతీస్తున్నారన్నారు. కాగా నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి తెలంగాణ ఏర్పాటులో ఉద్యమాలు చేసినప్పటికి ఆయన పరిస్థితి అప్పటికి ఇప్పటికి ఎలా ఉందో ప్రజలకు తెలుసన్నారు. అలాంటి వ్యక్తులకు తన గురించి మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జి వడ్డెపెల్లి నర్సింహరాములు, మాజీ ఎంపిపి గటిక అజయ్‌కుమార్, మండల కన్వీనర్ దామెరుప్పుల శేఖర్, సీనియర్ నాయకులు వనపర్తి మల్లయ్య, బిజెవైఎం జిల్లా కార్యదర్శి పోతరాజు రాజు, నర్సంపేట మాజీ సర్పంచ్ చిలువేరు రజిని భారతి, శక్తికేంద్రం ఇంచార్జిలు, రమేష్, సుధాకర్, శ్రీను, మహేందర్, లక్ష్మయ్య, అమ్మునాయక్, భద్రయ్య, నర్సంపేట ఇంచార్జి విజయరాణి, వీరప్రకాష్, బూత్ అధ్యక్షులు శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.






## పంట నష్టపరిహారం వెంటనే అందించాలి

-కలెక్టర్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకుల బృందం

**నర్సంపేట, ఆగస్టు 4, ప్రభాతవార్త**



2023 మార్చి, ఏప్రిల్‌లో వడగండ్ల వర్షాలకు నష్టపోయిన రైతులకు వెంటనే పంట నష్టపరిహారం డబ్బులు అందజేయాలని కలెక్టర్ పి.ప్రావీణ్య, అదనపు కలెక్టర్ కోట శ్రీవత్సకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ బృందం కలెక్టర్‌తో మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గ పరిధిలోని నర్సంపేట, ఖానాపూర్, చెన్నారావుపేట, నల్లబెల్లి, దుగ్గొండి, మండలాలతో పాటు జిల్లాలోని ఇతర మండలాల్లో 2023 మార్చి, ఏప్రిల్‌లో వడగండ్ల వర్షానికి వేల ఎకరాల్లో పంటలు చేతికివచ్చే సమయంలో తీవ్ర నష్టం వాటిల్లగా ముఖ్యమంత్రి స్వయంగా పర్యటించి పంట నష్టపోయిన రైతులకు ఇప్పటికీ పరిహారం అందలేదన్నారు. ఆ పరిహారం డబ్బులు వస్తే ఈ ఖరీఫ్ సాగుకు ఎంతో ఉపయోగపడుతుంది అనుకున్న రైతులకు నిరాశే మిగిలిందన్నారు. తక్షణమే బాధిత రైతుల ఖాతాల్లో నష్టపరిహారం జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, పెండెం రామానంద్, నియోజకవర్గ కన్వీనర్ తక్కళ్లపెల్లి రవీందర్‌రావు, బ్లాక్ అధ్యక్షులు యుద్ధ జగన్మోహన్‌రెడ్డి, తోకల శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, నల్లబెల్లి నర్సంపేట మండల పార్టీ అధ్యక్షులు శాఖమూరి హరిబాబు, బక్కి అశోక్, చిట్యాల తిరుపతిరెడ్డి బానోతు లక్ష్మణ్‌నాయక్‌లతో పాటు వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారు.

# రియల్ ఎస్టేట్ వ్యాపారి నుంచి తమ కుటుంబాన్ని కాపాడండి

పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితులు

**నర్సంపేట, ఆగస్టు 4, ప్రభాతవార్త**

నర్సంపేటలో ప్రముఖ రియల్‌ఎస్టేట్‌గా పేరుపొందిన రియల్టర్ బత్తిని శ్రీనివాస్ ఆయన మనుషుల నుంచి తన కుటుంబానికి రక్షణ దకల్పించాలంటూ పట్టణానికి చెందిన శేర్ల వీరస్వామి శుక్రవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు దారులు తెలిపిన వివరాల ప్రకారం 2015లో పట్టణ శివారు నెక్కొండ రోడ్డులో కొంత మంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు చేసిన వెంచర్లో తాను మూడు ప్లాట్లు కొనుగోలు చేశానని తెలిపారు. ఆ వెంచర్‌లో 33 ఫీట్ల రోడ్డు తీశారని తెలిపారు. బత్తిని శ్రీనివాస్ ఆయన అనుచరులు ఆ వెంచర్ క్రిందనే మరో వెంచర్ చేస్తున్నారు. కాగా వారి వెంచర్లోకి పోవడానికి 2015లో తీసిన ఈ వెంచర్ దారి నుండి పోవడానికి నిర్ణయించుకొని మేము కొనుగోలు చేసిన వెంచర్‌లో 33 ఫీట్లకు బదులు 60 ఫీట్ల దారి ఉందని డాక్యుమెంట్లు తయారు చేసుకున్నామని తెలువగా తాము 60 ఫీట్ల దారి ఇస్తే మాతో పాటు మరికొంత మంది ప్లాట్లు దారికే పోతాయని మేము నష్టపోతామని ఇది అన్యాయమని ప్రశ్నించగా శుక్రవారం బత్తిని శ్రీనివాస్ తన అనుచరులను తీసుకొని ఇంటికి వచ్చి ఇంటి ముందు గేటును ధ్వంసం చేసి మీ అంతు చూస్తాము అంటూ దాడికి యత్నించాడని తెలిపారు. శ్రీనివాస్‌తో పాటు తమపై దాడికి యత్నించిన ఆయన అనుచరులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు.



## ఏసీపీ తిరుమల్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన పలువురు

**చెన్నారావుపేట, జులై 4, ప్రభాతవార్త**



నర్సంపేట ఏసీపీగా బాధ్యతలు స్వీకరించిన తిరుమల్‌ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన ఇంటర్నెషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ స్టేట్ అండ్ డిస్ట్రిక్ట్ బాడీ ఎస్కే.రహిమొద్దీన్, డి.ఏకంబ్రం, బొద్దుపల్లి అజయ్, వి.రాజేందర్ రెడ్డి, ఎస్.రమేష్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జరుగుతున్న చిన్నపిల్లలపై అత్యాచారాలు యువత మద్యానికి బానిసై అనేక సైబర్ నేరాలు పాల్పడుతూ వారికి అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి న్యాయశాఖ పరమైన చర్యలు ఏర్పాటు చేయాలని ఏసీపీని కోరారు. ముఖ్యంగా తల్లిదండ్రులైన వృద్దులను పట్టించుకోకపోవడం బాధాకరం అంటూ వీటిపై కొన్ని అవగాహన సదస్సులు మరియు ముందు ఏర్పాటు చేస్తానని ఏసీపీ తిరుమల్ అన్నారు.

## పశుప్రేమికుడు కాట శ్రీనివాస్

**నర్సంపేట, ఆగస్టు 4, ప్రభాతవార్త**



సమజంలో పశుసంపదను అంతరించే విధంగా కొంత మంది చర్యలు చేపడుతున్న నేపథ్యంలో పశు సంపద రక్షణే ధ్యేయంగా నర్సంపేట పట్టణానికి చెందిన డ్యాక్యుమెంటరీ రైటర్ తన సొంత ఖర్చులతో పశువులకు ఆహారాన్ని అందిస్తూ పశు సంపదను పరిరక్షిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. చెన్నారావుపేట మండలం జల్లి గ్రామానికి చెందిన కాట శ్రీనివాస్, పట్టణంలో డాక్యుమెంటరీ రైటర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. తన కార్యాలయానికి ప్రతి రోజు వస్తున్న ఓ ఆవుకు రోజుకు రూ. 200ల విలువ చేసే ఆరటి పండ్లను మేత వేస్తూ ఆహారాన్ని అందిస్తున్నారు. గత రెండు సంవత్సరాల నుంచి ప్రతి రోజు మధ్యాహ్నం భూమాతకు రెండు నుంచి మూడు డజన్ల అరటిపండ్లను అందిస్తున్నానని తెలిపారు. అంతరించి పోతున్న పశు సంపదను కాపాడాలనే ధ్యేయంతో గోమాత పవిత్రానికి గుర్తు అయినందునే తాను ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు.

## బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్ రాకేష్

**నల్లబెల్లి, ఆగస్టు 4, ప్రభాతవార్త**



నల్లబెల్లి మండల తహసీల్దార్‌గా విదులు నిర్వహించి ఇటీవల బదిలీపై వెళ్లిన తహసీల్దార్ దూలం మంజుల స్థానంలో గురువారం బి.రాజేష్ నల్లబెల్లి తహసీల్దార్‌గా పదవీ బాధ్యతలు చేపట్టారు. వీరికి కార్యాలయ సిబ్బంది ఘనంగా సన్మానించడంతో పాటు స్వాగతం పలికారు. అనంతరం శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రాజేష్ మాట్లాడుతూ కార్యాలయానికి వచ్చే మండల ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా నేరుగా తమ పనులను చేయించుకోవాలని ఆయన మండల ప్రజలను కోరారు.

## సిఐని సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు

**నర్సంపేట, ఆగస్టు 4, ప్రభాతవార్త**



నూతనంగా నర్సంపేట టౌన్ సిఐ సుంకరి రవి కుమార్, టౌన్ ఎస్ఐ శీలం రవి మరియు రూరల్ ఎస్సై చింత రాజుగౌడ్, ఎస్సై చరణ్ రాజును మర్యాదపూర్వకంగా కలిసి సన్మా నించిన నర్సంపేట బిఆర్ఎస్ రూరల్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఈర్ల నరసింహ రాములు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు మచ్చిక రాజు గౌడ్, క్లస్టర్ ఇంఛార్జ్ కదారి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులలో గుణాత్మక విద్యబోధన అందించుటకు-తొలిమెట్టు

**నర్సంపేట, ఆగస్టు 4, ప్రభాతవార్త**



ప్రాథమిక స్థాయిలో విద్యార్థులలో గుణాత్మక విద్యాబోధన అందించి ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన ఫలితాలు పొందడానికి తొలిమెట్టుపై ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని మండల నోడల్ అధికారి కొర్ర సారయ్య అన్నారు. నర్సంపేట పట్టణంలోని మోడల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం గణిత సబ్జెక్టుపై శిక్షణ ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులకు తెలుగు భాషా గణిత సామార్థ్య సాధనను పెంపొందించడం జరుగుతుందన్నారు. మెరుగైన ఫలితాల ద్వారా పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరుగుటకు దోహద పడుతుందన్నారు. ప్రతీ ఉపాధ్యాయుడు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌పీలు విజేందర్ రావు, గోవర్ధన్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సంక్షేమ హాస్టళ్లలో వైద్య శిబిరాలను నిర్వహించాలి

**నల్లబెల్లి, ఆగస్టు 4, ప్రభాతవార్త**



ప్రభుత్వ గురుకుల పాఠశాలలతో పాటు సంక్షేమ హాస్టళ్లలో ఆరోగ్య శిబిరాలను నిర్వహించాలని కోరుతూ జిల్లా రెవిన్యూ కలెక్టర్ శ్రీవత్సల కోటకు ఎబిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ శుక్రవారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ గత కొంత కాలంగా రాష్ట్ర వ్యాప్తంగా కండ్ల కలక వ్యాధితో పెద్దలు, చిన్నారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ నేపథ్యంలో విద్యార్థులను కండ్ల కలక వ్యాధి నుండి రక్షించాలంటే ఎప్పటికప్పుడు వైద్య శిబిరాలు నిర్వహించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా గురుకుల హాస్టళ్లు, కళాశాల హాస్టళ్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంతో పాటు అద్దె భవనాల్లో ఉన్న గురుకులాలకు, కళాశాలలకు సొంత భవనాలు ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.

# ఎల్లలు దాటిన స్నేహబంధం

**33 ఏళ్లుగా కొనసాగుతున్న స్నేహం**

**50 మంది బిఈడి నంద్యాల ఫ్రెండ్స్**

**వాట్సాప్ గ్రూపు వేదికగా పలకరింపులు**

**త్వరలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం**

**రెండు రాష్ట్రాల్లో సామాజిక సేవ చేసేందుకు సన్నద్ధం**



**ములుగు, ఆగస్టు 4, ప్రభాతవార్త :** బంధాలు, బంధుత్వం కంటే స్నేహబంధం గొప్పది అనేందుకు నిదర్శనం ఆంధ్రప్రదేశ్ లోని అప్పటి కర్నూలు జిల్లా నంద్యాల జెవిఆర్ఆర్ కాలేజి ఆఫ్ విద్యార్థులే నిదర్శనం. 33 ఏళ్లుగా సుమారు 50 మంది బిఈడి విద్యార్థులు చదువుకున్న రోజుల్లో ఏర్పడిన స్నేహం పలువురికి ఆదర్శంగా నిలుస్తుంది. వీలైనంత త్వరలో నంద్యాల జిల్లా కేంద్రంలో తాము చదువుకున్న జేవిఆర్ఆర్ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ లో ఆతీ మ్రయ సమ్మేళనం జరుపుకునేందుకు సన్నద్ధమవుతున్నారు. ఈ ఆత్మీక సమ్మేళనంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో సామాజిక సేవా కార్యక్రమాలు చేసేందుకు చర్చించనున్నారు. వివరాలలోకి వెళితే.., ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న నంద్యాల లో ఏపి, తెలంగాణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు 1989 సంవత్సరంలో బిఈడి ఎ ంట్రన్స్ ద్వారా కౌన్సిలింగ్‌లో జెవిఆర్ఆర్ బిఈడి కాలేజిలో అడ్మిషన్ పొందారు. అందరు తెలుగు వారే అయినప్పటికీ వివిధ ప్రాంతాల నుండి వచ్చి సరస్వతి ఒడిలో చదువుకొని మెజార్టీ వ్యక్తులు ఉపాధ్యాయ వృత్తిలో స్థిరపడ్డారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చినప్పటికీ కాలేజీ రోజుల్లో ఏర్పడ్డ స్నేహబంధం 33 ఏళ్లుగా కొనసాగుతుంది. అందరికి వివాహమై పిల్లలు పెద్దవారైనప్పటికీ వారి కల్మషం లేని స్నేహం చేస్తూ ఇన్నేళ్లుగా కొనసాగిస్తూ ఆదర్శప్రాయుల వుతున్నారు. ఎవరి ఇంట్లో వివాహాది ఫంక్షన్‌లు అయినా, మరే ఫంక్షన్‌లు అయినా స్నేహితులంతా హాజరుకావడం వారు స్నేహానికి ఎంత విలువ ఇస్తున్నారో అర్థమవుతుంది. ఇటీవల వరంగల్‌కు చెందిన పెండ్యాల శైలేందర్, ఇందిరాదేవి దంపతులు తమ మనవరాలు పుట్టు వెంట్రుకలు తీసేందుకు తిరుపతి వెళ్లిన క్రమంలో తిరుపతిలో ఉన్న తమ స్నేహితులు రేవతి, రామక్రిష్ణా దంప తులు, మదనపల్లికి చెందిన రాయుడు వచ్చి కలిసి 33 ఏళ్ల అనుబంధాన్ని గుర్తుచేసు కున్నారు. తిరుపతి రైల్వే స్టేషన్‌లో తమ స్నేహితులకు బహుమతులు అందజేసి సెండ్ ఆఫ్ చేయడం ఎంతో ఆనందదాయకం. తిరుపతిలో వారు కలిసిన సందర్భంగా నంద్యాలలో తాము చదువుకున్న కాలేజిలోనే వీలైనంత త్వరలో ఆత్మీయ సమ్మేళనం జరుపుకునేందుకు చర్చించారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో సామాజిక కార్యక్రమాలు చేపట్టాలనే ఆలోచనలు చేశారు. ఏదీ ఏమైనా 33 ఏళ్లుగా కల్మషం లేకుండా స్నేహం చేస్తూ ఒకరికొకరు సపోర్టుగా ఉంటూ స్నేహమయ జీవనం కొనసాగించడ అభినందనీయం.

## టిపాస్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం



**ములుగు, ఆగస్టు 4, ప్రభాతవార్త :** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టిపాస్) ములుగు జిల్లా సర్వసభ్య సమావేశం ములుగు బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి టిపాస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవాత్ సురేష్ ముఖ్య అతిథిగా హాజరై ఆయన ఆధ్వర్యంలో కమిటీ నియామకం జరిగింది. జిల్లా అధ్యక్షుడిగా సల్లగొండ పద్మాకర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఆకుల శేఖర్‌లను సభ్యులు ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేష్ మాట్లాడుతూ టిపాస్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల సాధనకై ఉద్యమ జాగరణ చేపట్టాలని పిలుపునిచ్చారు. పీఆర్‌సి కమిటీ వేయాలని, ఐ.ఆర్ ప్రకటించాలని, సిపిఎస్ రద్దు చేసి, ఓపిఎస్‌ను పునరుద్ధరించాలని, 317 జీవో ద్వారా స్థానికతను కోల్పోయిన ఉపాధ్యాయులను సొంత జిల్లాలకు అవకాశం కల్పించాలని, మిగిలిపోయిన 13 జిల్లాల స్పౌజ్ బదిలీలు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రతి పాఠశాలలో స్కావెంజర్స్, నైట్ వాచ్‌మెన్‌లను నియమించాలని, కేజీబీవి, మోడల్ స్కూల్, గురుకుల పాఠశాలల్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా నాయకులు మాచర్ల బిక్షపతి, దాత మహరి ్శ, సంగెం శ్రీనివాస్, తిరుపతిరెడ్డి, మహేందర్, ములుగు జిల్లా సీనియర్ నాయకులు సైకం శ్రీనివాస్ రెడ్డి, బాణాల సుధాకర్, ఎడ్ల సంపత్, కొండపర్తి సదయ్య, గోనె రవీందర్, కొత్తపల్లి పోషన్న, ఉప్పుతల శంకర్, కుందారపు చక్రధర్ తదితరులు పాల్గొన్నారు.

## డీఈఓను సన్మానించిన పీఆర్టీయుటిఎస్

**జాతీయ సదస్సుకు వెళ్లిరావడం అభినందనీయం**

**పీఆర్టీయుటిఎస్ జిల్లా అధ్యక్షులు కాసర్ల రమేష్**

**పీఆర్టీయుటిఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి యాకూబ్ రెడ్డి**



**ములుగు, ఆగస్టు 4, ప్రభాతవార్త :** ఎంతో నిబద్ధతతో విధులు నిర్వహిస్తూ జిల్లాలో విద్యా వ్యవస్థను పటిష్టం చేస్తున్న ములుగు జిల్లా విద్యాశాఖ అధికారిని పీఆర్టీయుటిఎస్ జిల్లా శాఖ తరపున శుక్రవారం శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి సత్కరించారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ చేతుల మీదుగా ఢిల్లీలో ప్రారంభించిన జాతీయ నూతన విద్యా సదస్సుకు తెలంగాణ రాష్ట్రం నుండి విద్యాశాఖ సెక్రటరీ వాకాటి కరుణ, విద్యాశాఖ డైరెక్టర్ దేవసేన, ఎస్‌ఈఆర్టీ డైరెక్టర్ రాధారెడ్డిలతో పాటు ములుగు జిల్లా జిల్లా విద్యాశాఖ అధికారి జి. పాణినికి ఆహ్వానం రాగా వారు జాతీయ సదస్సుకు హాజరయ్యారు. జిల్లా అధ్యక్షులు కాసర్ల రమేష్, ప్రధాన కార్యదర్శి వేం యాకూబ్ రెడ్డి, రాష్ట్ర బాధ్యులు ముకుందరెడ్డి, ములుగు మండల అధ్యక్షులు కంచు ప్రభాకర్, గోవిందరావుపేట మండల అధ్యక్షులు కణతల నాగేశ్వర్ రావు, వెంకటాపూర్ మండల అధ్యక్షులు కోకిల శ్రీరంగం, వాజేడు మండల అధ్యక్షులు బాలాజీ, ములుగు మండల ప్రధాన కార్యదర్శి పిట్టల మల్లయ్య, జిల్లా బాధ్యులు ప్రమీల, వేల్పుల రమేష్, డిసిఈబి విజయమ్మ, క్వాలిటి కో ఆర్డినేటర్ బద్ధం సుదర్శన్ రెడ్డి, ప్లానింగ్ కో ఆర్డినేటర్ అర్శం రాజు, రమేష్, మల్లయ్య, రాజయ్య, బొల్లికొండ శ్రీనివాస్, జిల్లా సైన్స్ అధికారి ఏ. జయదేవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్టీయు ఆధ్వర్యంలో డిఈఓకు సన్మానం

**అభినందనలు తెలిపిన ఎస్టీయు**

**జిల్లా అధ్యక్షులు ఏళ్ల మధుసూదన్**

**జిల్లా ప్రధానకార్యదర్శి సతీష్ కుమార్**



**ములుగు, ఆగస్టు 4, ప్రభాతవార్త :** ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి జి. పాణిని ఎస్టీయు ములుగు జిల్లా శాఖ అధ్యక్షులు ఏళ్ల మధుసూదన్ ఆధ్వర్యంలో శుక్రవారం శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. న్యూ ఢిల్లీలో కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ ప్రారంభోత్సవానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ హాజరు కాగా తెలంగాణ రాష్ట్రం నుండి ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి ఒక్కరికే ఆహ్వానం వచ్చింది. ఈ సందర్భంగా ఏళ్ల మధుసూదన్ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో ఎంతో ప్రతిష్టాత్మకంగా జరిగిన కార్యక్రమంలో మన రాష్ట్రం నుండి డీఈఓ పాణిని హాజరుకావడం గర్వకారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శిరుప సతీష్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి సోలం కృష ్ణయ్య, వివిధ మండలాల బాధ్యులు దాసరి రామ్మూర్తి, లావుడియా శ్రీనివాస్, జన్ను శ్యాంసన్, నాగరాజు, పాద్య రవి, బండారి జగదీశ్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు తౌటం రమేష్, ఏటూరునాగారం మండల విద్యాశాఖ అధికారి అనంతుల సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## మారేడు గొండ చెరువును మరమ్మతు చేయాలి

**ఖరీఫ్ పంటకు సాగునీరందించాలి**

**రైతులకు నష్టపరిహారం 20 వేలు ఇవ్వాలి**

**యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చిర్ర హరీష్**



**ములుగు, ఆగస్టు 4, ప్రభాతవార్త :** వెంకటాపూర్ మండలంలో పూర్తిస్థాయిలో తెగిన మారేడు గొండ చెరువుకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని వెంకటాపూర్ మండల యూత్ కాంగ్రేస్ అధ్యక్షుడు చిర్ర హరీష్ తెలిపారు. మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామంలో ఆయన శుక్రవారం ప్రభాతవార్తతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే లక్ష్మీదేవిపేట ప్రాంతంలో టాప్ రేన్ ఫాల్ 64 సెం.మీ పడిందని అన్నారు. వర్షం నీటి వరద దాటికి చెరువు నిండి మూడు చోట్ల గండ్లు పడి రైతుల పంటపొలాలు కొట్టుకుపోయాయని తెలిపారు. చెరువు ఆయకట్టు పరిధిలో అధికారికంగా 600 ఎకరాలు, అనధికారికంగా మరో 400 ఎకరాలు పంట పొలాలు ఉన్నాయని వరద నీటి ఉధృతికి కొట్టుకపోయి గండ్లు పడటం, ఇసుక మేటలు వేయడం జరిగిందని, వరినాట్లు వేసిన వారు నష్టపోయారని, వరినార్లు మునిగి కుళ్లిపోయాయని తెలిపారు. ఒక్కొక్క రైతు పొలం నాటు వేసుకోవడానికి దుక్కులు సిద్ధంగా చేసుకున్న తరువాత చెరువు తెగడంతో పొలంలోని సారవంతమైన బురద వండు కొట్టుకుపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. చెరువు ఆయకట్టు లో రెక్కాడితే డొక్కాడని నిరుపేద రైతులు ఉన్నారని ఆయన ఆవేదన చెందారు. చెరువు కట్టకు పడ్డ గండ్లను పూడ్చివేసి మరమ్మతు చేయాలని, రైతులకు రూ. 20 నష్టపరిహారం ఇవ్వాలని హరీష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## బూర్గుపేట బాధితులకు సరుకుల పంపిణీ



**వెంకటాపూర్, ఆగస్టు 4, ప్రభాతవార్త :** వెంకటాపూర్ మండలంలోని బూర్గుపేట వరద బాధితులకు గణపురం మండలానికి చెందిన సేవ్ ది లైఫ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో గురువారం రాత్రి నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. మారేడు గొండ చెరువు తెగి బూర్గుపేట, లక్ష్మీదేవిపేట గ్రామాలకు చెందిన నిరుపేద రైతుల పంట పొలాలు కొట్టుకుపోయి ఇసుక మేటలు వేశాయి. బూర్గుపేట గ్రామంలోని గిరిజనులు తీవ్ర ఇబ్బందులపాలవుతున్నారు. ఇది తెలుసుకున్న సేవ్ ది లైఫ్ ఆర్గనైజేషన్ స్వతహాగా విరాళాలు ఇచ్చి 40 కుటుంబాలకు బియ్యం, సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజేషన్ ప్రసిడెంట్ రౌతు రాజు, పల్లె కిరణ్, యామ సుధీర్ రావు, రావుల సురేష్, గాజర్ల చింటూ , మార్క సాయి, వెంకటేష్, నాగేందర్, రాఖేష్, హర్ష, బన్నీ, భాను, దేవెందర్, వైనాల భాస్కర్, తరుణ్, శివ, రాహుల్, ప్రదీప్ పాల్గొన్నారు.

## వ్యాదులపట్ల అప్రమత్తంగా ఉండాలి



**వెంకటాపురం(నూగూరు), ఆగస్టు04,ప్రభాతవార్త:** మండల పరిధిలోని సూడబాకలో జిల్లా వైద్యాధికారి అప్పయ్య అదేశాల మేరకు ప్రత్యేక వైద్యబృందం వైద్యశిభిరం ఏర్పాటు చేశారు ఇందులో భాగంగా గ్రామస్తులకు వైద్యపరీక్షలు నిర్వహించారు జ్వరపీడితుల రక్తనమూలాను సేకరించారు ఇంటి ఇంటి సర్వే నిర్వహించి కల్లకలకల లక్షణాలు ఉన్నవారిని గుర్తించి మందులు అందజేశారు. ఈసందర్భంగా వైద్యాధికారి అజ్మీర జ్యోతి మాట్లాడుతూ వర్షాకాలం కావడంతో సీజనల్‌వ్యాదులపట్ల అప్రమత్తంగా ఉండాలని కల్లకలకలు కేసులు నమోదు అవుతున్న కారణంగా వ్యక్తిగత శుభ్రతతోనే అది రాకుండా చూసుకోగలం అని ఒకవేళ వచ్చినట్లయితే ఐసోలేషన్‌లో ఉండి ఎప్పటి కప్పుడు చేతులు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అలాగే చల్లబడిన అహారం కాకుండా వేడిగా ఉన్న అహారంనే తీసుకోవాలని ఇంటి పరిసరాల్లో నీరునిల్వ ఉండకుండా తగు జగ్రత్తలు తీసుకోవాలని గ్రామస్తులకు వివరించారు ఈకార్యక్రమంలో అశాలు కె లక్ష్మీ,ఎం లక్ష్మీ, తదితరులు పాల్గోన్నారు.

## విధుల పట్ల అంకితభావంతో పనిచేయాలి

**సీరోలు, ఆగస్టు04, ప్రభాతవార్త**

పోలీస్ అధికారులు విదుల పట్ల అంకితభావంతో పనిచేయాలని జిల్లా ఎస్పి శరత్‌చంద్రపవార్ అన్నారు. శుక్రవారం సీరోలు పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం నీట్ టర్న్‌ఔట్, కిట్ ఆర్టికల్స్ పరిశీలించారు. అక్కడి పోలీస్ సిబ్బంది నిర్వహిస్తున్న విధులను ఎస్సై ఎస్పికి వివరించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ.. ప్రతిరోజు పోలీస్‌స్టేషన్‌ను పరిశుభ్రంగా ఉంచాలని, విధుల పట్ల నిబద్ధతో పనిచేయాలన్నారు. ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. న్యాయబద్ధంగా చట్టాన్ని అమలు చేయడం పోలీసుల బాధ్యత అని ముందుగా చట్టాలను స్వయంగా పాటిస్తూ ప్రజలకు ఆదర్శంగా నిలువాలన్నారు. పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ప్రతి పిర్యాదును ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, సాంకేతికంగా ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. బ్లూకోట్స్, పెట్రోకార్స్ నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలన్నారు. డయల్ 100కి కాల్స్ వచ్చిన వెంటనే తక్షణమే స్పందించి సంఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు న్యాయం చేయాలని సూచించారు. అనంతరం విది నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి రివార్డు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు డిఎస్పి వెంకటేశ్వరబాబు, మరిపెడ సిఐ ఎల్.రాజు, సీరోలు ఎస్సై రమాదేవి, సీసీ చంద్రకాంత్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ములుగు జిల్లా వరద బాధితులకు బిఆర్ఎస్ నాయకుల భరోసా

**వరద ముంపు ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తున్న రెడ్కో చైర్మన్ సతీష్ రెడ్డి**

**ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ**

**జిల్లా పరిస్థితిని మంత్రులు దయాకర్ రావు**

**సత్యవతి రాథోడ్ ఆధ్వర్యంలో సిఎం దృష్టికి తీసుకెళతా**

**ములుగు, ఆగస్టు 4, ప్రభాతవార్త :**

ఇటీవల కురిసిన అతిభారీ వర్షాలకు నష్టపోయిన వరద ప్రభావిత ప్రాంతాలలో పర్యటిస్తూ, బాధిత ప్రజలను భారతీయ రాష్ట్ర సమితి పార్టీ నాయకులు, రెడ్కో చైర్మన్ ఏరువా సతీష్ రెడ్డి పరామర్శిస్తూ వారికి ధైర్యం నూరిపోస్తూ భరోసా ఇస్తున్నారు. భారీ వర్షాల సమయంలో జిల్లా ఇంచార్జ్ మంత్రి సత్యవతి రాథోడ్, జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్‌లు జిల్లాలో పర్యటించి బాధితులను ప్రభుత్వం తరపున ఆదుకుంటామని తెలిపారు. ఈ నేపథ్యంలో ములుగు జిల్లా దేవగిరిపట్నం గ్రామానికి చెందిన రెడ్కో చైర్మన్ ఏరువా సతీష్ రెడ్డి గత రెండు రోజులుగా ములుగు జిల్లాలో పర్యటిస్తూ బాధితులను కేసిఆర్ ప్రభుత్వం ఆదుకుంటుందని, ఎవరు అధైర్యపడవద్దని ఆయన కోరుతున్నారు. వరద ప్రభావిత, ముంపు ప్రాంతాల్లోని గ్రామాలకు వెళ్లి బాధితులతో మాట్లాడుతున్నారు. ములుగు జిల్లాలో గత వారం రోజులుగా కురిసిన వర్షాలకు ములుగు ఏజెన్సీ ప్రాతం అతలాకుతలం అయ్యిందని, గ్రామాలు నీట మునిగి, రోడ్లు, కుంటలు, చెరువులు తెగిపోయి ప్రాణ నష్టం జరిగిందని, జనం అస్తవ్యస్తంగా తయారయ్యారని అన్నారు. ప్రధానంగా ఏటూరునాగారం వద్ద గోదావరి ఉప్పొంగడం, పరివాహక ప్రాంతం జలమయం కావడంతో గిరిజన గ్రామాలు నీటమునిగి ప్రజలు నానా యాతన పడ్డారని పేర్కొన్నారు. ఏటూరునాగారం మండలం కొండాయి గ్రామంలో 8 మంత్రి మృతి చెందడం, బూర్గుపేట గ్రామానికి చెందిన ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు గల్లంతు కావడం బాధాకరమని తెలిపారు. వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవి పేటలో 65 సెం. మీ అతిభారీ వర్షం కారణంగా మారేడు గొండ చెరువు తెగిపోయి వేలాది ఎకరాల పంట భూముల్లో ఇసుకమేటలు వేశాయని, వేసిన వరినాట్లు, పోసిన వరినార్లు కొట్టుకుపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆయన ఆవేదన చెందారు. ములుగు జిల్లాలో వరద కారణంగా జరిగిన నష్టాన్ని, నెలకొన్న పరిస్థితిని మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ దృష్టికి తీసుకెళతామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఎలాంటి విపత్కర పరిస్థితి ఏర్పడ్డ కేసిఆర్ ప్రభుత్వం అందరిని ఆదుకుంటుందని ఆయన బాధితులకు భరోసా ఇస్తున్నారు. జిల్లాలోని ఎలుబాక, మేడారం, కాల్వపల్లి, వెంగళాపూర్ గ్రామాల్లోని బాధిత కుటుంబాలకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. హైదరాబాద్‌లోని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద గౌడ్ పంపించిన సరుకులను ఆయన తరపున నిజాంపేట 9వ డివిజన్ కార్పోరేటర్ రజిత రవికాంత్‌లు అందించారు. రెడ్కో చైర్మన్ ఏరువా సతీష రెడ్డి ఆధ్వర్యంలో నాలుగు గ్రామాల్లో ఒక్కో గ్రామానికి 100 మందికి సరుకులు, దుస్తులు పంపిణీ చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరద బాధితులను ఆదుకునేందుకు స్వచ్ఛంద సంస్థలు, వ్యాపార వాణిజ్య వేత్తలు ముందుకు రావాలని ఆయన పిలుపునిస్తున్నారు. ప్రభుత్వం చేసే సహాయానికి స్వచ్ఛంద సంస్థల సహకారం తోడైతే వీలైనంత త్వరగా గ్రామాలు పునర్నిర్మాణం అవుతాయని సతీష్ రెడ్డి తెలిపారు.






## మల్లంపల్లిలో గుప్తనిధుల తవ్వకాలు..?

**మల్హార్‌రావు, ఆగష్టు 4, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్‌రావు మండలంలోని మల్లంపల్లిలోని పురాతన ఆలయాలైన రాజులకోట ప్రాంతంలో కొందరు గుర్తు తెలియని వ్యక్తులు జేసిబితో గుప్తనిధుల తవ్వకాలు జరిపిన ఆనవాళ్లు శుక్రవారం కలకలం సృష్టించాయి. కాగా సంఘటన స్థలంలో కొబ్బరికాయలు, కుంకుమ,అ గర్‌బత్తులతో క్షుద్రపూజలు జరిపినట్లు తెలుస్తోంది. సంఘటన స్థలంలో పెద్ద ఎత్తున గుప్తనిధులు లభించినట్లు గ్రామంలోని పలువురు జోరుగా చర్చించుకుంటున్నారు. కాగా గత కొద్ది రోజులుగా మండలంలో గుప్తనిధుల కేటుగాళ్లు మండలంలోని తాడిచర్ల, కాపురం పురాతన కట్టడాలు, ఆలయాలను టార్గెట్ చేస్తూ పెద్ద ఎత్తున తవ్వకాలు జరుపుతున్నారు. గత రెండు నెలల క్రితం మండలకేంద్రమైన తాడిచర్లలోని ఓరైతు పొలంలో జేసిబితో తవ్వకాలు జరిపిన విషయం తెలిసిందే. ఏదేమైనా మల్లంపల్లి గ్రామంలో గుప్తనిధుల కోసం తవ్వకాలు జరిపిన వ్యక్తులు ఇదే గ్రామానికి చెందిన ఓచోట మోట నాయకుని హస్తం ఉన్నట్లు మాత్రం ఆరోపణలు వినిపిస్తున్నాయి.





## పెరినేటల్ మెంటల్ హెల్త్‌కేర్ ఒకరోజు శిక్షణ శిబిరం



**మహబూబాబాద్, ఆగస్టు04, ప్రభాతవార్త**

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.హరీష్‌రాజ్ ఆదేశానుసారం పెరినేటల్ మెంటల్ హెల్త్‌కేర్ శుక్రవారం ఒకరోజు శిక్షణ శిభిరాన్ని జిల్లాలోని వైద్యాధికారులందరికి ఇవ్వడం జరిగిందని పిఓడిటిటి డాక్టర్ అంబరీష, డిప్యూటి డియంహెచ్‌వో డాక్టర్ ఉమాగౌరీలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గర్భిణీ స్త్రీలు ప్రసవానికి ముందు మానసిక రుగ్మతల నుండి కాపాడుకోవడానికి డాక్టర్ భరత్ పిపిటి ప్రజంటేషన్ ఇవ్వడం జరిగిందన్నారు. ప్రగ్నెన్సి సమయంలో డిప్రెషన్, నిద్రలేమితనం, ఆహారం తక్కువ తీసుకోవడం, కుటుంబ సభ్యుల ఒత్తిడి, డెలివరి తర్వాత కూడా పోస్ట్ పార్టం సైకోసిస్ లక్షల గురించి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఐసి డిప్యూటి డెమో కెవి రాజు, సబ్‌యూనిట్ ఆఫీసర్ శ్రీనివాస్, వైద్యాధికారులు పాల్గొన్నారు.

## తల్లి అరోగ్యంతోనే బిడ్డకి మేలు

**జిల్లా సంక్షేమ అధికారిని ప్రేమలత**




**వెంకటాపురం(నూగూరు),ఆగస్టు04,ప్రభాతవార్త:**

మండల ఐసిడిఎస్ సెక్టర్ పరిధిలో తల్లిపాల వారోత్సా వాల్లో భాగంగా బాలింతల పౌష్ఠికాహారం ప్రాముఖ్యత మరియు సీమంతాల కార్యమ్రంను శుక్రవారం నాడు నిర్వహించారు ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధిగా జిల్లా సంక్షేమ అధికారిని(ఈపి) ప్రేమలత హాజరైయ్యారు ఈసందర్భంగా అమె మాట్లాడుతూ తల్లిపాలతోనే బిడ్డలకు అరోగ్యం అని బాలింతలు పౌష్ఠికాహారం విషయంలో అశ్రద్ద వహించవద్దు అని తల్లి అరోగ్యంతోనే బిడ్డకు మేలు జరుగుతుంది అని ఇప్పుడు బలమైన అహారం తీసుకోవడం వలన భవిష్యత్‌లో ఇబ్బందులు లేకుండా ఉంటాయి అన్నారు అంగన్‌వాడీల ద్వారా అందించే అన్ని రకాల సౌకర్యాలను ఉపయోగించుకోవలన్నారు దాని కోసమే ప్రభుత్వం ప్రత్యేకంగా న్యూట్రీన్‌కిట్లను అందజేస్తుందన్నారు అనంతరం వెంకటాపురం సెక్టర్ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో బాలింతలకు సీమంతాలు నిర్వహించి తల్లిపాల ప్రాముఖ్యతను వివరిస్తు ప్రధాన వీదుల్లో ర్యాలీ నిర్వహించి అవగహన కల్పించారు ఈకార్యక్రమంలో జెడ్‌పిటీసి పాయం రమణ,సిడిపివో శీరిష,ఎసిడిపివో ముత్తమ్మ, సూపర్‌వైజర్‌లు చంద్రకళ,పుష్పావతి,రమాదేవి తదితరులు పాల్గోన్నారు.

## టేకుమట్ల నూతన తహాశీల్దార్‌గా మంజుల

**టేకుమట్ల, ఆగస్టు 04, ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇటీవల తహాశీల్దార్‌ల బదిలీలు జరుపగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్లలో తహాశీల్దారుగా విధులు నిర్వహించిన వై రామారావు ఖమ్మం జిల్లాలకు బదిలీపై వెళ్లారు. ములుగు జిల్లా వెంకటాపూర్ తహాశీల్దారుగా విధులు నిర్వహించిన పి మంజుల టేకుమట్ల మండల నూతన తహాశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టారు. తహాశీల్దారుగా బాధ్యతలు చేపట్టిన పి మంజులను తహాశీల్దార్ కార్యాలయ సిబ్బంది పూల బొకే ఇచ్చి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహాశీల్దార్ భాస్కర్ మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ సంతోష్‌బాబు, సీనియర్ అసిస్టెంట్ విజయ్‌కుమార్, విఆర్‌ఏలు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారిపై మంత్రపురి కాలనీవాసుల వీరంగం

## గంటకు పైగా ఇబ్బందులకు గురైన వాహనదారులు



**హసన్‌పర్తి ఆగష్టు4 ప్రభాతవార్త:**
వరంగల్ మహానగరంలోని ఒకటవ డివిజన్ ఎర్రగట్టు గుట్టక్రాస్ వద్ద స్థానికి మంత్రపురి కాలనీ వాసులు కరీంనగర్ వరంగల్ ప్రదాన రహదారిపై అకారణంగా ధర్నా రాస్తారోకో నిర్వహించి తీవ్ర ఇబ్బందులకు గురి చేసినట్లు వాహనదారులు తెలిపారు. కాలనీలో నివాసం ఉంటున్న వివిద రకాల ఉద్యోగులు రియల్ ఎస్టేట్ వ్యాపారులు తమ ఆర్దిక బలాన్ని రాజకీయ భలాన్ని నిరూపించు కోడానికి జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించారని ప్రయానీకులు తమ భాదను వెల్లబుచ్చారు. తమ కాలనీకి ఇరువైపులా చిరు వ్యాపారస్థులు బతుకు దెరువుకోసం ఎవ్వరికీ ఇబ్బందులు కాకుండా వ్యాపారం చేసుకుంటుంటే కక్ష్యపూరితంగా కొందరు కావలనే రోడ్డుపైకి వచ్చి నానా భీభత్సం సృష్టించారని స్థానికంగా చూసిన వ్యాపారుల పాదచారులు తెలిపారు. వ్యాపారులను ధర్నాను అడ్డుగా పెట్టుకుని పోలీసులతో వెల్లగొట్టించాలనే ఉద్దేశంతో అనుమతి లేకుండా ధర్నా నిర్వహించినట్లు స్థానికులు చెబుతున్నారు. జాతీయ రహదారిపై అకారణంగా ముళ్ల కంచెతో రాస్తారోకో నిర్వహించి గంటకు పైగా ప్రయానికులను ప్రజలను ఇబ్బందులకు గురిచేసిన మంత్రపురి కాలనీ వాసులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఇలాంటి సంఘటపలు పునరావృతం కాకుండా చూడాలని పోలీసులను ప్రయానికులు స్థానిక ప్రజలు కోరుతున్నారు.




# అట్టహాసంగా సాహిత్యోత్సవాలు ప్రారంభం

## ముఖ్య అతిదిగా పాల్గొన్న ఆచార్య ఎల్లూరి శివారెడ్డి

**వరంగల్ ఆగష్టు4 ప్రభాతవార్త:**
నగరంలోని సహృదయ సాహిత్య సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో అట్టహాసంగా సాహిత్యోత్సవాలు సంస్థ అధ్యక్షులు గిరిజా మనోహర్ బాబు, కార్యదర్శి కుందావఝుల కృష్ణమూర్తిలు జ్యోతి ప్రజ్వల చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిదిలుగా తెలంగాణ సరస్వతి పరిషత్ అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి, గోల్కోండ పత్రిక వ్యవస్థాపకులు సురవరం ప్రతాప్ రెడ్డి, ప్రముఖ వైధ్యులు డా.సురవరం కృష్ణవర్దన్‌లు తెలంగాణ సరస్వతి పరిషత్ కార్యదర్శి డా.జుర్రు చెన్నయ్యలు పాల్గొని పుస్తకావిష్కరణ చేశారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ సాహత్యకళను ప్రభుత్వం సామాజిక వేత్తలు కవులు కళాకారులు సాహిత్య ప్రియులు ప్రజలు భాగస్వామ్యంతో బతికించాలని భివిష్యత్తు తరాల వారికి అందించాల్సిన అవసరం ఉందని అన్నారు. తల్లిదండ్రుల తమ పిల్లలను సాహిత్య ప్రేమికులను ప్రోత్సహించాలని అందుకు సమిష్టి కృషి అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో సహృదయ సభ్యులు మల్యాల మనోహర్ రావు, డా.ఎన్‌విఎన్ చారి, న్యాలకొండ బాస్కర్‌రావు, సీత, వెంకటేశ్వర్లు, జూలూరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.




# జ్ఞాపకార్ధకంగా ఫ్రీజర్ బాక్స్ బహుకరణ



**భీమదేవరపల్లి ఆగష్టు4 ప్రభాతవార్త:**
మండల కేంద్రంలోని గట్లనర్సింగాపూర్ గ్రామస్తుల సౌకర్యార్ధం స్థానిక ఎంపిపి దంపతులు జక్కుల అనిత రమేశ్‌లు శుక్రవారం గ్రామశాఖకు జక్కుల ముత్యాలు చేతుల మీదుగా ఫ్రీజర్ బాక్స‌ను బహుకరించారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ గ్రామస్తులకు అవసరమయ్యే విధంగా భవిష్యత్తులో సహాయ సహాకారాలు అందిస్తామని అన్నారు. ప్రజలకు ఉపయోగపడే ఫ్రీజర్ బాక్స్‌ను అందించిన ఎంపిపి దంపతులు జక్కుల అనిత రమేశ్‌లను గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చంద్రకళా తిరుపతి రావు, హైస్కూల్ ఇంచార్జి పోలినేని రామ్ గోపాల్ రావు, ఉపసర్పంచ్ బిగ్ బాషా, గ్రామశాఖ కార్యదర్శి గుగులోతు వీరన్న, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎంపిపి



**భీమదేవరపల్లి ఆగష్టు4 ప్రభాతవార్త:**
మండల కేంద్రంలోని నీటి సరఫరా అభివృద్ధి పనులను ఎంపిడివో ఎల్.భాస్కర్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ఎంపిపి దంపతులు జక్కుల అనిత రమేశ్‌లు ప్రారంభించారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజల సౌకర్యార్ధం నీటి సరఫరా పైప్ లైన్ కోసం రెండు లక్షల యాభైవేల రూపాయల ఎంపిపి నిధులతో పనులను ప్రారంభించినట్లు తెలిపారు. మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాల విధ్యార్ధులకు నీటి కొరతను తీర్చడానికి ప్రారంభించామని ఇన్నిరోజుల ప్రైవేట్ బోరును ఉపయోగించారని ఇక ముందు ఇలాంటి ఇబ్బందులు ఉండవని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపివో నాగరాజు, గ్రామసర్పంచ్ సాతూరి స్వాతి, నాగరాజు.జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు సహాయం అందించిన అయ్యప్ప దేవస్థానం పాలకవర్గం



**ఏటూర్‌నాగారం,ఆగస్టు 04, ప్రభాతవార్త:**
ఇటీవల కురిసిన కురిసిన భారీ వర్షాలు, వరదలకు ముంపుకు గురైన మల్యాల, కొండాయి, ఎలిశెట్టిపల్లి , అల్లంవారి ఘన్‌పూర్ గ్రామాల వరద బాధితులను నర్సంపేట శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవస్థానం పాలకవర్గ సభ్యులు నిత్యవసర సరుకులు మరియు ఆర్దిక సహాయాన్ని శుక్రవారం అందజేశారు. ఏటూర్‌నాగారం మండల కేంద్రంలోని పునరావాస కేంద్రాలలోని కొండాయి, మల్యాల గ్రామాల వరద బాధితులకు ఒకొక్కరికీ రూ. 1000 చొప్పున 205 మంది కి అయ్యప్ప దేవస్థానం అధ్యక్షుడు సింగిరికొండ మాధవ శంకర్, మరియు ఐటిడిఏ ఏవో దామోదర్‌స్వామి, ఎస్ఐ కృష్ణ ప్రసాద్, ఆలయ ధర్మ కర్తలు ఆర్దిక సహాయ నగదును బాధితులకు అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు సిద్దంశెట్టి వైకుంఠం, ములుగు జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు సిద్దంశెట్టి శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మణ్‌రావు, జిల్లా ఉపాధ్యక్షులు బొల్సాని గౌరి శంకర్, అయ్యప్ప ఆలయ ధర్మకర్తలు

శ్రీరామ్ ఈశ్వరయ్య, మాదారపు చంద్రశేఖర్, చింతల కమలాకర్‌రెడ్డి, దొడ్డా రవీంధర్, పాలకుర్తి శ్రీనివాస్, పబ్బా రమేష్, బొద్దుల దివాకర్, తక్కళ్లపల్లి యుగేంధర్, ఆకుల ప్రభాకర్, మంగపేట మండల అధ్యక్షుడు అనంతుల కృష్ణమూర్తి, సత్యనారాయణచారి తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎర్రబెల్లి ప్రదీప్‌రావు

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**
గ్రేటర్ వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గంలోని 22,37,38,40 డివిజన్లలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందడంతో విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్‌రావు మృతుల నివాసాలకు వెళ్లి మృతి చెందిన వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళ్లర్పించి వారి కుటుంబాలకు మనోధైర్యాన్ని కల్పించి కుటుంబ సభ్యులకు ఆర్ధిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిఎస్‌పి పార్టీ ఆధ్వర్యంలో బహుజన విద్యార్థి గర్జన

## – సోమలక్ష్మి వరంగల్ జిల్లా మహిళా కన్వీనర్




**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**
బిఎస్‌పి చీఫ్.డా.ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్ గురుకులాల సెక్రటరీగా ఉన్న తొమ్మిదేళ్లలో చేసిన విశిష్టమైన సేవల వల్ల రాష్ట్రంలో విద్యారంగం గర్వంగా తలెత్తుకోగలిగిందని వారి అసమాన్యమైన కృషి వల్ల నూతనంగా ఆవిష్కరణ అయిన విషయాలు 900 సూళ్లు, 52 డిగ్రీ కాలేజీలు, ఏడు మహిళా కాలేజీలు, రెండు సైనిక్ స్కూళ్లు, ఒక లా కాలేజ్ సైనిక్ మహిళా డిగ్రీ కాలేజ్ ప్రత్యేక ఫైన్ ఆర్ట్స్ కళాశాల కోడింగ్ స్కూళ్లను దేశంలో మరెక్కడ లేని విధంగా ఆ రెసిపి నిర్మించారు. ఫలితంగా 634 మంది విద్యార్ధులకు డాక్టర్లుగా 471 మందికి సెంట్రల్ యూనివర్సిటీ అడ్మిషన్లు 336 మంది విద్యార్థులను డిల్లీ యూనివర్సీటికి 300 మంది విద్యార్థిని విద్యార్థులను అజీమ్ ప్రేమ్‌జీ యూనివర్సిటీకి 367 మందికి ఐఐటి అడ్మిషన్లు, 462 మందికి ఎన్‌ఐటిలు అడ్మిషన్లు 345 మందికి ప్రీమియర్ ఇన్ సిస్టిషన్లో అడ్మిషన్లు పదిమందికి అశోక్ యూనివర్సిటీ 20 మందికి శ్రీరామ్ కాలేజ్ త్ కామర్స్‌కు ఎవరెస్ట్ శిఖర అధిరోహితులుగా పదిమంది, సీసీఐపి పథకం కిందా అమెరికాకు ఇద్దరు హార్వేర్డ్ యూనివర్సిటీకి ఇద్దరు, లండన్ రాయల్ కాలేజ్ నలుగురు, నేషనల్ క్రికెట్ ప్లేయర్ ఇద్దరు, ప్రపంచ స్థాయి అట్లేట్స్‌గా ఇలా అందరిని తీర్చిదిద్దిన అభయహస్తం మరెవరో కాదు. డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, లక్షలాది మంది పేద బిడ్డలకు నాణ్యమైన చదువు అందించి ప్రయోజకులకు చేసింది కరోనా సమయంలో విద్యా సంస్థలు మూతపడితే 27000 మందితో సర్కిల్ ఓపెన్ చేసి 4.20 లక్షల మంది పేద పిల్లల చదువులు ఆగిపోకుండా కాపుగా ఆశాడు. స్వేరో కమాండర్స్‌ని పెట్టి 2200 గ్రామాలలో ఉచితంగా చదువు చెప్పించారు. జ్ఞానం కోసం డిజిటల్ లైబ్రరీలు అంబేద్కర్ విజ్ఞాన మందిరాలు ఏర్పాటు చేశారని, విద్యార్థులు యువకులు నిరుద్యోగులు బహుజన బిడ్డలారా పోరాడి సాధించుకున్న తెలంగాణలో విద్యావ్యవస్థ పూర్తిగా విఫలమైందని ఉద్యమ కాలంలో కేసిఆర్ ఇచ్చిన కేజీ టూ పీజీ హామి నినాదం పత్తాకు లేదు దేశం అభివృద్ధి చెందాలంటే విద్యారంగానికి వార్షిక బడ్జెట్లో 30 శాతం నిధులు 2015 మందటి వార్షిక బడ్జెట్లో 10.89 శాతం నిధులు కేటాయిస్తే 2023-24 ప్రస్తుత వార్షిక బడ్జెట్లో 6.57 శాతానికి కుదించి విద్యావ్యవస్థలపై సర్కారు తన నిర్లక్ష్య ధోరణి ఇక ప్రతి రోజు గురుకుల విద్యార్థుల సమస్యలతో సతమతమువున్నారు. ఈ సందర్బంగా ఆగస్టు 8వ తేదిన సమయం 10 గంటలకు విజయవంతం చేయాలని సోమ లక్ష్మి పిలుపునిచ్చారు.

# వరద బాధితుల సహాయానికై తరలిన సిపిఐ నాయకులు



**ప్రభాతవార్త-హన్మకొండ:**
ఉమ్మడి వరంగల్ జిల్లాలో వరద బాధితులకు సహాయాన్ని అందించుటకు సిపిఐ నాయకులు తరలివెళ్లారు.సిపిఐ హనుమకొండ జిల్లా సమితి ఆధ్వర్యంలో సేకరించిన దుప్పట్లు,బట్టలు,బియ్యం తదితర వస్తువులను అందజేయుటకు శుక్రవారం నుండి సిపిఐ నాయకులు తరలి వెళ్లారు.ఈ సందర్భంగా బాలసముద్రంలోని సిపిఐ జిల్లా నుండి సిపిఐ జిల్లా కార్యాలయం నుండి బయలుదేరిన నిత్యావసర వస్తువులతో కూడిన వాహనాన్ని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు జండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వర్షాలు,వరదల వల్ల ములుగు జిల్లా కొండాయి తదితర గ్రామాలతో పాటు భూపాలపల్లి జిల్లాలోని మోరంచపల్లి గ్రామలలో ప్రజలు తీవ్రంగా నష్టపోయారని అన్నారు.అక్కడి ప్రజలను ఆదుకునేందుకు తమవత్తు శాయశక్తులా బియ్యం,దుప్పట్లు,బట్టలు అందజేయడం జరుగుతున్నదని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, జిల్లా సహాయ కార్యదర్శులు తోట భిక్షపతి, మద్దెల ఎలేష్, రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, మునగాల భిక్షపతి, నకీర్త ఓదేలు, మాలోతు శంకర్, రాసమల్ల దీన, కుమార్, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

జనగామ వార్త

# అమృత్ భారత్ స్టేషన్‌లో జనగామ స్టేషన్ అభివృద్ధి

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

అమృత్‌భారత్ స్టేషన్ పథకంలో జనగామ రైల్వేస్టేషన్ ఎంపిక కావడంతో జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా ఈనెల 6వ తేదీన పీఎం నరేంద్రమోదీ ఢిల్లీ నుంచి వర్చ్‌వల్గా రాష్ట్రవ్యాప్తంగా పలు రైల్వేస్టేషన్లో ఆధునికీకరణ పనులను ప్రారంభించనున్నారు. ఇందులో జనగామ స్టేషన్ మొదటి ప్రాధాన్యతలో ఉండడం గమనార్హం. జనగామ రైల్వే స్టేషన్ అభివృద్ధి కొరకు కేంద్ర ప్రభుత్వం రూ. 24.60కోట్లను విడుదల చేసింది. ఈ నిధులతో జనగామ రైల్వేస్టేషన్ రీ మాడిఫికేషన్‌తో పాటు స్టేషన్ పరిసరాలను పువ్వులతో, పచ్చదనంతో నింపుతూ నూతన హంగులు తీసుకువచ్చేందుకు ఇంజనీరింగ్



అధికారులు ఏర్పాటుచేసిన నమూనా డెమోను శుక్రవారం రైల్వే అధికారులు విడుదల చేశారు. అలాగే 6వ తేదీ ఉదయం రైల్వేస్టేషన్ పనుల ప్రారంభోత్సవానికి జిల్లా ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రైల్వేశాఖ పిలుపునిచ్చింది.

## ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

ప్రభాతవార్త, ఆగస్టు 04,కొడకండ్ల:



తల్లిపాలు బిడ్డకు దేవుడిచ్చిన వరమని డాక్టర్ ప్రీతి అన్నారు. మండల కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలలో భాగంగా శుక్రవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ముర్రుపాలు అమృతంతో సమానమన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సిబ్బంది, ఏఎన్ఎంలు, స్టాఫ్ నర్స్ కవిత, ఆశా, అంగన్వాడిలు, తల్లులు, గర్భిణులు, తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్‌లో చోరి

ప్రభాతవార్త, ఆగస్టు 04,కొడకండ్ల:

మండలంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలోని వేబ్రిడ్జ్ ఎలక్ట్రానిక్ పరికరాలు, డిజిటలైజర్, జంక్షన్ బాక్స్, యూపీఎస్ జంబో డిస్‌ప్లే, కంప్యూటర్, ప్రింటర్‌లు చోరీకి గురయ్యాయి. గురువారం ఉదయం మార్కెట్ సిబ్బంది వే బ్రిడ్జి గదికి తాళం పగలగొట్టి ఉండడం గమనించి వెంటనే మార్కెట్ కమిటి కార్యదర్శి నిరంజన్, చైర్మన్ పేరం రాములుకు సమాచారం అందించగా వారు దాదాపు రూ.1,77,000ల విలువగల ఎలక్ట్రానిక్ పరికరాలు, డిజిటలైజర్, జంక్షన్ బాక్స్, యూపీఎస్ జంబో డిస్‌ప్లే, కంప్యూటర్, ప్రింటర్ చోరీకి గురైనట్లు గుర్తించి స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఎస్ఐ శ్రావణ్ కుమార్ కేసు నమోదుచేసుకుని ధర్యాప్తు చేస్తున్నారు.

## నేనున్నానంటూ ముందుకు వస్తున్న జెడ్పీటీసీ గుడి



ప్రభాతవార్త, ఆగస్టు 04, లింగాలఘణపురం:

మండలంలోని కుందారం గ్రామానికి చెందిన బైరు చంద్రమౌళి కిడ్నీ సమస్యతో బాధపడుతూ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా శుక్రవారం స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి సహకారంతో బారాస రాష్ట్ర యువ నాయకులు, జెడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి బాధిత కటుంబ సభ్యులకు రూ.1లక్ష ఎల్‌వోసీ చెక్కును అందజేశారు. అనంతరం బాధిత కుటుంబం జెడ్పీటీసీ వంశీధర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## తల్లిపాలు బిడ్డకు శ్రీరామరక్ష

ప్రభాతవార్త, ఆగస్టు 04, చిల్పూర్:



తల్లిపాలు బిడ్డకు శ్రీరామ రక్ష అని సీడీపీవో ఫ్లోరి అన్నారు. శుక్రవారం మండలంలోని శ్రీపతిపల్లి గ్రామంలో తల్లి పాల వారోత్సవాలలో భాగంగా తల్లిపాలు సురక్షణ అవగాహన కార్యక్రమం, గర్భిణీస్త్రీలకు శ్రీమంతం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీవో మాట్లాడుతూ బిడ్డ పుట్టిన గంట తర్వాత ముర్రుపాలు తాగించాలని దీంతో పిల్లలకు వ్యాధి నిరోదక శక్తి పెరగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు తండా కవిత, మోతె గ్రేసి, ఆయమ్మ మల్లమ్మ, ఆశ వరనకర్స్ బాషబోయిన బాలమణి, ఇరుగు లావణ్య, గర్భిణీస్త్రీలు, పిల్లలు పాల్గొన్నారు.

## కేసిరెడ్డిపల్లి గ్రామాభివృద్ధికి పాటుపడతా

ప్రభాతవార్త, ఆగస్టు 04,బచ్చన్నపేట:



మండలంలోని కేసిరెడ్డిపల్లి గ్రామాభివృద్ధికి అహర్నిశలు పాటు పడతానని ఆ గ్రామ సర్పంచ్ మల్లవరం దివ్య అన్నారు. శుక్రవారం గ్రామంలోని శ్రీసిద్దేశ్వర శాలివాహన సంఘం కమ్యూనిటీ భవన నిర్మాణానికి 150 గజాల భూమిని ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో అభివృద్ధి పనులను కూడా చేపట్టానని మరింత అభివృద్ధి పథంలో తీసుకెళ్తానన్నారు. అనంతరం సొసైటీ సభ్యులు సర్పంచ్ దంపతులను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జనగామ మున్సిపల్ కౌన్సిలర్ మల్లవరం అరవింద్‌రెడ్డి, సొసైటీ సభ్యులు దామెర కృష్ణమూర్తి, చంద్రయ్య, సత్తయ్య, నర్సింహులు, నాగరాజు, సుమన్, నర్సయ్య, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నక్క పిట్టల కులస్థులకు రూ.10లక్షలు అందించాలి

ప్రభాతవార్త, ఆగస్టు 04,బచ్చన్నపేట:



నక్కపిట్టల కులస్థులపై పాలకులకు వివక్ష తగదని దళితబంధు తరహాలో ప్రతి కుటుంబానికి రూ.10లక్షలు అందించాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాలియా చిట్టిబాబు అన్నారు. శుక్రవారం జిల్లాలోని పలు గ్రామాల సమీపంలో గుడిసెలు వేసుకుని ఉంటున్న ప్రాంతాలలో ఆన పర్యటించిన అనంతరం విలేకరులతో మాట్లాడారు. నక్క పిట్టల కులస్థులు దుర్భర జీవితం గడుపుతున్నారని వారిని ఓట్ల సమయంలో తప్ప పట్టించుకున్న పాపాన పోవడం లేదని వారికి రూ.10లక్షలు అందించి ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ముర్రుపాలతోనే వ్యాధి నిరోధక శక్తి

ప్రభాతవార్త, ఆగస్టు 04, బచ్చన్నపేట:



బిడ్డ పుట్టిన తర్వాత తల్లిపాలలో వచ్చే ముర్రు పాలలో వ్యాధి నిరోధక శక్తి ఉంటుందని అంగన్వాడి సూపర్‌వైజర్ మనోరమ అన్నారు. శుక్రవారం మండలంలోని గోపాల్‌నగర్ గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో జరిగిన తల్లిపాల వారోత్సవాలలో ఆమె పాల్గొని మాట్లాడుతూ బిడ్డ పుట్టిన తర్వాత వంద రోజులు అత్యంత కీలకమైనవని బిడ్డకు పాలు తాగించడం వలన క్యాన్సర్ వంటి వ్యాధులు దూరంగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ పాస్తం లక్ష్మి, ఆయా అంబవ్వ, వార్డు మెంబర్లు, తదితరులు పాల్గొన్నారు.

## విక్రమ్ గౌడ్ కుటుంబాన్ని పరామర్శించిన ఝాన్సిరెడ్డి

ప్రభాతవార్త, ఆగస్టు 04,కొడకండ్ల:



మండలంలోని రామవరం గ్రామానికి చెందిన తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొమ్మగాని విక్రమ్ గౌడ్ కుటుంబాన్ని శుక్రవారం కాంగ్రెస్‌పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జి హనుమాన్ల ఝాన్సి రెడ్డి పరామర్శించారు. విక్రం గౌడ్ తాత బొమ్మగాని ఎల్లయ్య గౌడ్ మూడు రోజుల క్రితం మరణించగా విషయం తెలుసుకున్న ఝాన్సి రెడ్డి విక్రమ్ గౌడ్ ఇంటికెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మండల, గ్రామ కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## తహాశిల్దార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన పాత్రికేయులు

ప్రభాతవార్త, ఆగస్టు 04, రఘునాథపల్లి:

ఇటీవల నూతనంగా మండల తహాశిల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన పి యుగేందర్‌ను శుక్రవారం మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మేకల రవీందర్ ఆధ్వ ర్యంలో పాత్రికేయులంతా మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా ఉపాధ్యక్షులు మహ్మద్ దస్తగిరి (అక్షరం), మండల ప్రెస్‌క్లబ్ కోశాధికారి సుంకరి శ్రీనివాస్ (ప్రజాపక్షం), ఆకుల మహేష్ (సూర్య), నాసగోని శ్రీనివాస్ (ప్రజాదర్బార్), మోదుగు శ్రీనివాస్ (వార్త), కొలుపుల రవి (దిశ), పుల్ల రవి (సాక్షి), గువ్వా జైహింద్ (ఈనాడు), చింతకింది కృష్ణమూర్తి (నవ తెలంగాణ), బొల్లం రంజిత్ (జనం సాక్షి), ఇమ్మడిశెట్టి శివరాం (మెట్రో ఈవినింగ్), రాసమల్ల యాకస్వామి (ఎంజే టీవీ), రాసమల్ల మల్లేష్ (ఎస్ఎస్‌టివి), తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడికి రూం లేక ఇబ్బంది పడుతున్న పిల్లలు

ప్రభాతవార్త, ఆగస్టు 04, చిల్పూర్:

మండలంలోని శ్రీపతిపల్లిలో అంగన్వాడికి 2 సెంటర్లు ఉండడం వల్ల ఒక రూమ్‌లో పిల్లలు ఇబ్బందికి గురవుతున్నారు. రెండు సెంటర్లలో మొత్తం ఇద్దరు టీచర్లు, ఇద్దరు ఆయమ్మలు, 32 మంది పిల్లలతో కలిసి మొత్తం 36 మంది ఉన్నారు. ఒకే రూమ్‌లో ఉండడం వల్ల అదే రూమ్‌లో వంటలు చేయడంతో పిల్లలకు ఇబ్బంది కలుగుతుందని పిల్లల తల్లిదండ్రులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం వారు మాట్లాడుతూ సీడీపీవో, అధికారులు చొరవ తీసుకుని సమస్యను పరిష్కరించాలన్నారు. రాజు, శ్రీకాంత్, కరుణాకర్, పరుశరాములు, వినయ్, పాల్గొన్నారు.



# ఈనెల 12న యూఎస్‌పీసీ ఆధ్వర్యంలో ధర్నా

ప్రభాతవార్త, ఆగస్టు 04, జనగామ :

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యా, ఉపాధ్యాయ వ్యతిరేక విధానాలకు నిరసనగా యూఎస్‌పీసీ జిల్లా కమిటి ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో ఈనెల 12న ధర్నా, ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటి (యూఎస్‌పీసీ), స్టీరింగ్ కమిటి నాయకులు చంద్రశేఖర్‌రావు, (టీఎస్‌యూటీఎఫ్) ఆకుల శ్రీనివాసరావులు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట గోడ పత్రికలను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీపీఎస్ విధానం రద్దు చేయాలని, పీఆర్సీ కమిటీని నియామకం చేసి ఐఆర్ ప్రకటించాలని,



ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్స్‌పై చొరవ తీసుకోవాలని, తదితర సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు లక్ష్మయ్య, దివాకర్‌రెడ్డి, సత్తయ్య, శాడ రవి, కళావతి, కృష్ణ, శ్రీనివాస్, అప్సర్, గణేష్, ఆగయ్య, అంకూషావళి, మరుతి ప్రసాద్, నాగరాజు, రాజేందర్, వెంకన్న, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఫర్టిలైజర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వరద బాధితులకు బియ్యం పంపిణీ

భూపాలపల్లి రూరల్, ఆగష్టు 4, ప్రభాతవార్త



మండలంలోని మోరంచపల్లి గ్రామం భారీ వర్షాల కారణంగా వరదలతో సర్వస్వం కోల్పోయి నిరాశ్రయులైన వరద బాధితులకు జిల్లా ఫర్టిలైజర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 300కుటుంబాలకు 25కేజీల బియ్యం బస్తాలను జిల్లా వ్యవసాయాధికారి విజయభాస్కర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా ఫర్టిలైజర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎల్లారెడ్డి, రాంబాబు, కందునూరి శ్రీను, బైరి రవి, దుబాసి శంకర్ తదితర జిల్లా అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు. ఈసందర్భంగా మోరంచపల్లి సర్పంచ్ కమలభాయ్ వెంకన్న కృతజ్ఞతలు తెలిపారు.

## తాసీల్దారుగా పి.రాణి బాధ్యతలు స్వీకరణ

మొగుళ్లపల్లి, ఆగష్టు 4, ప్రభాతవార్త



మొగుళ్లపల్లి తాసీల్దారుగా పి.రాణి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన తాసీల్దార్ సమ్మయ్య కరీంనగర్ జిల్లా శంకరపట్నానికి బదిలీ అయ్యారు. ఈసందర్భంగా కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛం అందించి తాసీల్దార్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

## రాంనగర్‌లో తల్లిపాల వారోత్సవాలు

**-ముఖ్య అతిథిగా పాల్గొన్న కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్**



భూపాలపల్లి రూరల్, ఆగష్టు 4, ప్రభాతవార్త

భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డు రాంనగర్, సుభాష్ కాలనీ అంగన్‌వాడీ కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా 16వ వార్డు కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్ హాజరై మాట్లాడారు. బాలికలకు కిషోరామృతాన్ని ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అంగన్‌వాడీ టీచర్ అరుణ, ఉమామహేశ్వరి, అయాలు, పిల్లల తల్లిదండ్రులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## ఆపరేటర్ల సూటబుల్ జాబ్ సమస్య పరిష్కారానికి చొరవ చూపాలి

**- ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులకు ఏరియా ఆపరేటర్ల వినతి**

మణుగూరు, ప్రభాతవార్త, ఆగష్టు 4 :

ఈపీ ఆపరేటర్ల సూటబుల్ సమస్య పరిష్కారానికి చొరవచూపాలని కోరుతూ మణుగూరు ఏరియా ఆపరేటర్ల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్యకు వినతిపత్రం అందజేశారు. నాసర్‌పాష, శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

# ఈనెల 12న కాపు సంఘం ఎన్నికలు

ప్రభాతవార్త, ఆగస్టు 04, జనగామ :

ఈనెల 12వ తేదీన కాపు సంఘం ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని కాపు సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పోగుల సారంగపాణి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఓంసాయి గార్డెన్‌లో నిర్వహించిన సమావేశానికి జిల్లా కార్యదర్శి తోట వెంకన్న అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమానికి సారంగపాణి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఈనెల 12 ఎన్నికలు జరపాలని నిర్ణయించడం జరిగిందని ఈ కార్యక్రమానికి రాష్ట్ర కాపు నాయకులు కొండ దేవన్న ముఖ్య అతిథిగా వస్తున్నారని కావున ఈ కార్యక్రమానికి జిల్లా కాపు కుటుంబ సభ్యులందరు వచ్చి కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాపు సంఘం నాయకులు బ్లొంపల్లి నాగేందర్, నల్లగొండ మహేందర్,



ఆకుల లక్ష్మయ్య, శ్రీరాములు, మైదం జోగేశ్వర్, కొల్లూరి సోమన్న, సుంకరనేని కోటి, కొండపల్లి కుమారస్వామి, మోహన్‌రావు, మహేందర్, జెల్లి ప్రతాప్, జెంగిటి అంజన్న, చింతపండు ఆంజనేయులు, ఆకుల అంజయ్య, ఎల్లసాని కృష్ణమూర్తి, కందుల చంద్రమౌళి, చింతపండు వెంకటేష్, మైదం నాగేందర్, తోట వెంకన్న, పంతుల ప్రభాకర్, కందుల రాజు, రాజేందర్, ఆకునూరి వెంకన్న, తోటకూరి శ్రీను, అన్నం వాసు, చంతల రాజు, అప్పాల చిరంజీవి, ఆకుల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# పాలకుర్తి వార్త

## టామ్‌కామ్ ద్వారా విదేశాలలో సులభంగా ఉద్యోగాలు

ప్రభాతవార్త, ఆగస్టు 04, జనగామ :

తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్‌కామ్) తెలంగాణ ప్రభుత్వంలోని కార్మిక ఉపాధి, కర్మ గారాల ద్వారా అర్హత కలిగిన, నైపుణ్యం కలిగి సెమీ స్కిల్డ్ కార్మికులకు విదేశీ ప్లేస్మెంట్ సులభతరం చేయడానికి కృషి చేస్తుందని జిల్లా ఎంప్లాయ్‌మెంట్ అధికారిని ఎన్ మాధవి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దీనికిగాను గల్ఫ్ దేశాలతో ప్రభుత్వ, ప్రైవేటు ఏజెన్సీలతో భాగస్వామ్యాన్ని కుదుర్చుకుందన్నారు. ఈ ఉద్యోగాలకు ఆకర్షణీయమైన జీతం ఉంటుందన్నారు. రిక్రూట్‌మెంట్ ప్రక్రియను సులభతరం చేయడంలో టామ్‌కామ్ సహాయం అందిస్తుందన్నారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు టామ్‌కామ్ వెబ్‌సైట్ లేదా మొబైల్ యాప్‌లో నమోదు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాల కోసం టామ్‌కామ్ తెలంగాణ.గౌ.ఇన్ సంప్రదించాలని, 79017 32697, 78935 66493 నెంబర్లను సంప్రదించాలన్నారు.

## ఉపాధ్యాయుల మహాధర్నాను విజయవంతం చేయాలి

ప్రభాతవార్త, ఆగస్టు 04, జనగామ :



గురుకుల పాఠశాలల్లో నెలకొన్న సమస్యల పరిష్కారం కోరుతూ నేడు హైదరాబాద్‌లో జరిగే మహాధర్నాను విజయవంతం చేయాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చంద్రశేఖర్‌రావు, శ్రీనివాసరావులు పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ గురుకులాలలో పనిచేసే ఉపాధ్యాయులకు అనేక పనులను అప్పగిస్తూ మానసిక ఒత్తిడికి గురి చేస్తునానరని వారి పనిభారం తగ్గించి స్వేచ్ఛగా పనిచేసే వాతావరణం కల్పించాలని ఎన్నో సార్లు విన్నవించినా ప్రభుత్వం నుండి స్పందన లేదని దీంతో తప్పనిసరి పరిస్థితులలో టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో మహాధర్నాకు పిలుపునివ్వడం జరిగిందన్నారు. నేటి ధర్నాను విజయవంతం చేయాలని వివిధ గురుకులాలను సందర్శించి కరపత్రాలను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు సుధీర్‌రెడ్డి, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతి కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

ప్రభాతవార్త, ఆగస్టు 04, జఫర్‌గడ్:

ఎన్నో సంవత్సరాలుగా గ్రామ పంచాయితి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని గ్రామ పంచాయితి జేఏసీ జిల్లా కన్వీనర్ బసవ రామచంద్రం, జిల్లా అధ్యక్షులు బత్తిని వెంకన్నలు అన్నారు. శుక్రవారం మంత్రి దయాకర్‌రావు ఇల్లు ముట్టడికి వెళ్తున్న పంచాయితి కార్మికులను, జిల్లా నాయకులు, జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న, కొడకండ్ల మండల అధ్యక్షులు పెట్లోజు వెంకటేశ్వర్లు, తదితరులను దేవరుప్పుల, పాలకుర్తి పోలీస్ స్టేషన్ల నుండి జాఫర్‌గడ్ పోలీస్ స్టేషన్‌కి తరలించారు. అనంతరం వారు మాట్లాడుతూ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలన్నారు.






# టిఎన్‌జీవో ఆధ్వర్యంలో మోరంచపల్లి ప్రజలకు సహకారం

### కలెక్టర్‌కు చెక్ అందజేసిన టీఎన్‌జీవో నాయకులు

*కోల్‌బెల్ట్, ఆగస్టు04, ప్రభాతవార్త*

ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా ఆతలాకుతలం అయిన భూపాలపల్లి మండలం మోరంచపల్లి గ్రామానికి చేయూత ఇవ్వాలనే సంకల్పంతో టీఎన్‌జీవో జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఆధ్వర్యంలో ఉద్యోగుల నుండి విరాళాలను సేకరించారు. ఉద్యోగుల నుండి సేకరించిన రూ.4,03,696 చెక్‌ను శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్‌మిశ్రాకు కలెక్టర్ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉద్యోగులు తమ వంతుగా అందించిన ఈ సహకారం మోరంచపల్లి గ్రామంలో సర్వం కోల్పోయిన కుటుంబాలకు అందించే విధంగా చర్యలు తీసుకుంటామని, ఆర్థిక సహకారం చేసిన టిఎన్‌జీవో ఉద్యోగులందరికి కృతజ్ఞతలు తెలిపారు.




ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు బూరుగు రవి మాట్లాడుతూ హన్మకొండ, వరంగల్, కరీంనగర్, జనగాం, మహబూబాబాద్, ములుగు, పెద్దపల్లి, మెదక్, మంచిర్యాల, హైదరాబాద్ తదితర జిల్లాల నుండి ఆర్థిక సహకారం అందించిన టిఎన్‌జీవో బలగంకు కృతజ్ఞతలు తెలిపారు. వరంగల్ జిల్లా అధ్యక్షుడు గజ్జల రాంకిషన్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షుడు సామ్యూల్, ములుగు జిల్లా అధ్యక్షుడు జ్ఞానేశ్వర్‌సింగ్, భూపాలపల్లి జిల్లా కోశాధికారి దశరధరా మారావు, వంశీకృష్ణ, అలివేలు, అన్వర్, శ్రీదేవి, రమణకుమార్, మనోజ్ వర్దన్, మురళీవర్ధన్‌రెడ్డి, సదానందం, తదితరులు పాల్గొన్నారు.

## మోరంచపల్లి బాధితులకు కార్మికుల వితరణ

*కోల్‌బెల్ట్, ఆగస్టు04, ప్రభాతవార్త*

వరద ప్రళయం మూలంగా తీవ్రంగా నష్టపోయిన మోరంచపల్లి గ్రామస్తులను ఆదుకోవటం కోసం భూపాలపల్లి ఏరియాకు చెందిన సింగరేణి కార్మికులు ఆదుకునేందుకు ముందుకు వచ్చారు. ఇటీవల సమావేశమైన కార్మిక సంఘాలకు చెందిన నాయకులు భూపాలపల్లి ఏరియాలో పనిచేస్తున్న కార్మికుల జూలై వేతనం నుండి 1000 చొప్పున రికవరి చేయాలని సింగరేణి యాజమాన్యంను లిఖిత పూర్వకంగా కోరారు. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్, బిఎంఎస్, సీఐటియు, ఐఎన్‌టియుసి తదితర కార్మిక సంఘాలు ఏకతాటిపైకి వచ్చి రికవరి చేయాలని కోరారు. భూపాలపల్లి ఏరియాలోని కార్మికుల నుండి 50,95,047 రికవరి చేసిన రూపాయల చెక్‌ను శుక్రవారం జిల్లా కలెక్టర్‌కు సింగరేణి యాజమాన్యం అందజేసింది. ఇదిలా ఉండగా మోరంచపల్లి గ్రామంతో పాటు ఇతర ప్రాంతాలు మేడారం సమీపంలోని కొండాయి, తదితర గ్రామాలు నీటమునగగా, వారికి సైతం సింగరేణి కార్మికుల తరపున ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు. సింగరేణి కార్మికుల నుండి రికవరి చేసిన డబ్బు నుండి కొంత మొత్తం ఇతర ప్రాంతాల ప్రజల కోసం అందజేయాలని కోరుతున్నారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం

*కోల్‌బెల్ట్, ఆగస్టు04, ప్రభాతవార్త*



ప్రపంచ తల్లి పాల వారోత్సవాలను పురస్కరించుకొని భూపాలపల్లి పట్టణంలోని కారల్‌మార్క్స్‌కాలనీలోని అంగన్‌వాడీ సెంటర్‌లో శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గర్భిణీలు, బాలింతలు, తల్లులు సమావేశం నిర్వహించిన అనంతరం అన్నప్రాసన, అక్షరాభ్యాసం కౌన్సిలర్ మేకల రజిత మల్లేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అంగన్‌వాడీ టీచర్ ఎం భారతి, ఆయా విమల, ఆశ వర్కర్ స్వరూప పాల్గొన్నారు.

## పనిలో తేడా లేదు..పారితోషికంలో తేడాలెందుకు..?

*మొగుళ్లపల్లి, ఆగష్టు 4, ప్రభాతవార్త*

పనిలో తేడా లేదు..పారితోషికంలో తేడాలెందుకు అని సెకండ్ ఏఎన్ఎం మండల అధ్యక్షురాలు ఆర్.సునీత అన్నారు. ఏఐటియుసీ ఇచ్చిన పిలుపులో భాగంగా రెండవ ఏఎన్ఎంలందరినీ బేషరతుగా రెగ్యూలర్ చేయాలని, ప్రభుత్వం జూలై 26వ తేదీన విడుదల చేసిన నోటిఫికేషన్ 2/23ని రద్దు చేయాలని కోరుకుంటూ ఛలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్తుంటే పోలీసులు అరెస్ట్ చేయడం అన్యాయమన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..గత 15ఏండ్లుగా కాంట్రాక్ట్ బేసిక్‌లో పని చేస్తున్న మ్మల్ని ప్రభుత్వం ఇంతవరకు పట్టించుకోవడం లేదనీ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించిన 33రకాల పనులను ఆన్‌లైన్ అప్లై చేయడం జరుగుతుందనీ, అపాయింట్ చేసుకునే సమయంలో కేవలం ఫస్ట్ ఏఎన్ఎంలకు సహాయకురాలుగా ఉండటానికి చేసుకున్నారన్నారు. ఎన్నోసార్లు ప్రభుత్వానికి రెగ్యూలర్ చేయండి లేదా..సమాన పనికి సమాన వేతనం ఇవ్వండి అని విన్నవించుకున్న మాపై ప్రభుత్వం కినకరం చూపడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి సమస్యల పరిష్కారం చేయాలన్నారు. అరెస్ట్ అయినవారిలో శ్రీలత, రజిత, సులోచన, స్వరూప, శాబిధ తదితరులున్నారు.



## ఇంటింటికి మిషన్ భగీరథ త్రాగునీరు

*కోల్‌బెల్ట్, ఆగస్టు04, ప్రభాతవార్త*



ఇంటింటికి శుద్ధి చేయబడిన త్రాగునీరు మిషన్ భగీరథ ద్వారా అందిస్తున్నట్లు ఈఈ నిర్మల తెలిపారు. భూపాలపల్లి మండలంలోని మోరంచపల్లి గ్రామంలో మిషన్ భగీరథ పథకం ద్వారా అందిస్తున్న నీటి విషయంలో అవగాహన కల్పించారు. ప్రజలకు నీటి విషయంలో స్థానిక సర్పంచ్, మిషన్ భగీరథ సిబ్బంది రాజు నివృత్తి కల్పించారు. మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి సురక్షితమైన, స్వచ్ఛమైన త్రాగునీటిని అందించటం జరుగుతుందని, ఈ అవకాశాను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## జిఎంఆర్ఎం ట్రస్ట్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకుల పంపిణీ

*టేకుమట్ల, ఆగస్టు 04, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని రాఘవరెడ్డిపేట, గుమ్మడవెల్లి గ్రామాలలో ఆయా గ్రామాల సర్పంచులు చదువు మధుర మహేందర్‌రెడ్డి, ఆకినపల్లి సంధ్య జిఎంఆర్ఎం ట్రస్ట్ ఆధ్వర్యంలో వచ్చిన సరుకులను భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర వెంకటరమణారెడ్డి ఆదేశానుసారం వరద బాధితులకు నిత్యవసర సరుకులు బియ్యం శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ అతి భారీ వర్షాల వల్ల రాఘవరెడ్డిపేట, గుమ్మడవెల్లి గ్రామాలలో వరద ముంపుకు గురై అనేక మంది ఇళ్లలో నీరు చేరి నిత్యవసర సరుకులు కోల్పోవడం జరిగిందని, వరదల వల్ల సర్వస్వం కోల్పోయిన పేద ప్రజలను ఆదుకోవడం కోసం జిఎంఆర్ఎం ట్రస్ట్ ఆధ్వర్యంలో నెలకు సరిపడే నిత్యవసర సరుకులు ఒక్కొక్కరికి 25 కేజీల బియ్యం అందజేయడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాఘవరెడ్డిపేట ఉప సర్పంచ్ వంగ రాంబాబు టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చిలుక మల్లయ్య, గుమ్మడవెల్లి ఉపసర్పంచ్ వెంకటరమణారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ గుమ్మడవెల్లి గ్రామ శాఖ అధ్యక్షులు రవీందర్ బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు నరోత్తం రెడ్డి, విక్రమ్ ఆకినపల్లి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## బాధితులకు నిత్యవసర వస్తువుల పంపిణీ

*చిట్యాల, ఆగష్టు 4, ప్రభాతవార్త*



మండలంలోని చైన్‌పాక గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలతో మొరంచ ఉధృతికి తీవ్రంగా నష్టపోయిన బాధిత కుటుంబాలకు జబర్దస్త్ వెంకీ, పాఠశాలలో గతంలో పనిచేసిన ఉపాధ్యాయుడు సదయ్య, అతని స్నేహితులు బాధితులకు నిత్యవసర వస్తు సరుకులను శుక్రవారం పంపిణీ చేశారు. కార్యక్రమానికి హాజరయిన జడ్పీటీసీ గొర్రె సాగర్ మాట్లాడుతూ..వరద బాధితుల దీనస్థితిని గ్రహించి జబర్దస్త్ వెంకీ, ఉపాధ్యాయుడు సదయ్య అతని మిత్రులు 16మంది బాధితులకు రూ.35వేల విలువ చేసే దుస్తులు, నిత్యవసర సరుకులను పంపిణీ చేయడం అభినందనీయమని, వారి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో సర్పంచ్ రేణుకుంట్ల స్వరూప సదానందం, గ్రామ కార్యదర్శి పవన్, గ్రామస్తులు చిరంజీవి, బొజ్జపల్లి కిరణ్, రేణిగుంట్ల రమేష్, హరీష్ రెడ్డి, సుమన్ బాధితులు పాల్గొన్నారు.

## ఎస్పీకి శుభాకాంక్షలు తెలిపిన సఖి కేంద్ర నిర్వాహకులు

*భూపాలపల్లి, ఆగష్టు 4, ప్రభాతవార్త*

జిల్లా ఎస్పీగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన పుల్లా కరుణాకర్‌ని శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి సఖి కేంద్ర నిర్వాహకులు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా సఖి కేంద్ర నిర్వాహణ తీరుపై ఆయన వివరాలు అడిగి తెలుసుకున్నారు. సఖి కేంద్ర పరిధిలో జరిగే 5రకాల సేవలపై నిర్వాహకులు ఈసందర్భంగా ఎస్పీకి వివరించారు. ఈకార్యక్రమంలో సఖి కేంద్ర నిర్వాహకురాలు క్యాతం గాయత్రి, కౌన్సిలర్ పోత మాధవి తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో ఆర్ఎంపి మృతి

*భూపాలపల్లి రూరల్, ఆగష్టు 4, ప్రభాతవార్త*



భూపాలపల్లి మండలంలోని కొత్తపెల్లి(ఎస్ఎం) గ్రామానికి చెందిన ఆర్ఎంపి ఆకినేపల్లి లింగమూర్తి శుక్రవారం ఉదయం గుండెపోటుతో మృతి చెందాడు. ప్రస్తుతం బిజెపి కొత్తపల్లి శక్తి ఇంచార్జ్‌గా పని చేస్తున్నాడు. లింగమూర్తి మృతికి నివాళులర్పిస్తూ ప్రగాఢ సానుభూతిని బిజెపి జిల్లా అధ్యక్షుడు కన్నం యుగధీశ్వర్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు దొంగల రాజేందర్, భూపాలపల్లి రూరల్ అధ్యక్షులు ఇచ్చంతల విష్ణు, బిజెపి నాయకులు అంత్యక్రియల్లో పాల్గొని నివాళులర్పించారు.

# సుప్రీంకోర్టు స్టేతో కాంగ్రెస్ శ్రేణుల హర్షం

మహబూబాబాద్, ఆగస్టు04, ప్రభాతవార్త
సూరత్ కోర్టు రాహుల్‌గాంధీకి మార్చి 23న విధించిన రెండు సంవత్సరాల జైలు శిక్షపై సుప్రీంకోర్టు స్టే ఇవ్వడంతో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ స్వీట్లు పంచుకొని సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా టిపిసిసి ఎస్టి సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్‌నాయక్, మహబూబాబాద్ మండల మాజీ జెడ్పిటిసి సభ్యులు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. బిజెపి సర్కార్ రాహుల్‌గాంధీపై కుట్రపూరితంగా మోడి ఇంటిని పేరును అవమానించారని కావాలని సురత్‌కోర్టులో శిక్ష



విధించడంతో పాటు మార్చి 24న పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేస్తూ అధికారిక నివాసాన్ని కూడా ఖాళీ చేయించారన్నారు. దీంతో రాహుల్‌గాంధీ సుప్రీంకోర్టును ఆశ్రయించగా సుప్రీంకోర్టు సూరత్‌కోర్టు వేసిన శిక్షపై స్టే ఇస్తూ తీర్పు ఇవ్వడం సంతోషకరం అన్నారు. మోడి సర్కార్ ఎన్ని కుట్రలు, కుతంత్రాలు పన్నినా రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్‌పార్టీ విజయం సాధించడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఓబిసి జిల్లా ఉపాధ్యక్షుడు చెన్న సీతారాములు, ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షుడు వెన్నమల్ల వెంకటస్వామి, పట్టణ ఎస్టిసెల్ అధ్యక్షుడు తేజావత్ శంకర్‌నాయక్, మండల ఎస్టీసెల్ అధ్యక్షుడు ధరావత్ నారాయణ, యూత్ కాంగ్రెస్ నాయకులు నరేష్, కొత్త యుగంధర్‌రెడ్డి, మేకల శివయాదవ్, యాకుబ్‌పాషా, లింగయ్య, శ్రీను, ఉప్పలయ్య, చారి తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

## రైతుభీమా పథకానికి నేడే చివరి అవకాశం

మరిపెడ, ఆగస్టు04, ప్రభాతవార్త
పట్టాదారు పాసుపుస్తకం 18.06.2023లోపు వచ్చిన రైతులు రైతుభీమాకు దరఖాస్తు చేసుకొనుటకు నేడు 05.08.2023 చివరి అవకాశం అని మండల వ్యవసాయ అధికారి బోడ వీరాసింగ్ రైతులను కోరారు. శుక్రవారం వ్యవసాయ అధికారి కార్యాలయంలో ఆయన మాటా ్డుతూ.. 18నుండి 59సంవత్సరాల లోపు వయసు గల రైతులు దరఖాస్తు పారం, పట్టాదారు పాసుపుస్తకం, రైతు ఆధార్‌కార్డు, నామిని ఆధార్‌కార్డు జిరాక్స్‌లతో సంబంధిత వ్యవసాయ అధికారి కార్యాలయంలో స్వయంగా సంప్రదించాలని తెలిపారు. రైతుభీమాకు దరఖాస్తు చేసుకొని రైతులకు ప్రమాదభీమా వర్తించదని తెలిపారు.

## రెండు రోజుల గణిత శిక్షణ శిబిరం

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు04, ప్రభాతవార్త



ఎఫ్ఎల్ఎన్ మండలస్థాయి శిక్షణ కార్యక్రమంలో భాగంగా ఏకశిల ఎంజెల్స్ పాఠశాలలో రెండురోజుల పాటు గణిత శిక్షణ శిబిరాన్ని నిర్వహించారు. శుక్రవారం శిబిరాన్ని ఉద్దేశించి ఎఫ్ఎల్ఎన్ కోర్స్ డైరెక్టర్ పుల్‌చంద్ మాట్లాడుతూ.. రెండురోజుల శిక్షణ కార్యక్రమంలో నేర్చుకున్న అంశాలన్నింటిని పాఠశాలకు వెళ్లిన తర్వాత ఉపాధ్యాయులు తరగతి గదిలో విద్యార్థులకు అర్థవంతంగా బోధన సాగించి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కోర్స్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్ఆర్‌జిజి మహేష్, పరిశీలకులు సదయ్య, డిఆర్‌పి వీరన్న, ఓంకార్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యారంగంపై సవతితల్లి ప్రేమను చూపిస్తున్న ప్రభుత్వం



మహబూబాబాద్ రూరల్, ఆగస్టు04, ప్రభాతవార్త
తెలంగాణ రాష్ట్రానికి దశాబ్ది ఉత్సవాలమీద ఉన్న ప్రేమ విద్యారంగంపై లేదని, విద్యారంగంపై సవతితల్లి ప్రేమను కురిపిస్తుందని పిడిఎస్‌యు రాష్ట్ర నాయకులు రాజేష్, బానోత్ దేవేందర్‌లు విమర్శించారు. శుక్రవారం జిల్లాకేంద్రంలోని సాయిదత్త ఒకేషనల్ కళాశాలలో పిడిఎస్‌యు ఆధ్వర్యంలో విద్యార్థులకు విద్యావిధానం గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం విద్యను కాషాయికరణ చేస్తూ విద్యను నిర్వీర్యం చేస్తుందన్నారు. శాస్త్రీయ విద్యావిధానాన్ని అమలు చేసి అన్నివర్గాల ప్రజలకు సమాన న్యాయం అందించాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ ప్రభుత్వం విద్యారంగంపై సవతితల్లి ప్రేమను చూపడం సరికాదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాంబాబు, ప్రకాష్, శ్యామలత, దేవిశ్రీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## తొలిమెట్టు విధానం అమలుపరుచాలి

కురవి, ఆగస్టు04, ప్రభాతవార్త



ఉపాధ్యాయులందరు పాఠశాలలో తొలిమెట్టు ఎఫ్ఎల్ఎన్‌లో భాగంగా 5+1 విధానాన్ని అమలు పరుచాలని జిల్లా విద్యాశాఖ అధికారి పి.రామారావు సూచించారు. శుక్రవారం కురవి ప్రభుత్వ పాఠశాలలో గణితంపై ఏర్పాటు చేసిన శిక్షణ శిబిరంలో మాట్లాడుతూ.. ఐదురోజుల బోధన అనంతరం ఒకరోజు మదింపు జరుగాలన్నారు. ఎఫ్ఎల్ఎన్ మదింపు ద్వారా వెనుకబడిన విద్యార్థులను గుర్తించి తిరిగి వారికి బోధన చేయడానికి మదింపు అవసరం అన్నారు. పాఠశాలలో ప్రతి ఉపాధ్యాయుడు సమయపాలన పాటిస్తూ నిబద్ధతతో విద్యార్థులకు కృత్యాధార బోధన అందించాలన్నారు. గణితంలో పాల్గొన్న ఉపాధ్యాయులందరికి మాడ్యుల్స్ అందజేశారు. ఈ శిక్షణ శిబిరంలో ఎమ్ఈఓ మండుల శ్రీరాములు, మండల నోడల్ అధికారి జయసాగర్, గణితం శిక్షణ ఆర్‌పిలు ప్రవీణ్, రామకృష్ణ, ఉపాధ్యాయులు బాలు, గోవర్ధన్, రాంమూర్తి పాల్గొన్నారు.

## దేశెట్టి ప్రజల మనిషిగా గుర్తింపు

### -ఆయన మరణం పార్టీకి తీరని లోటు: గోవర్ధన్



మహబూబాబాద్ రూరల్, ఆగస్టు04, ప్రభాతవార్త
దేశెట్టి ప్రజల మనిషిగా ఈ ప్రాంతంలో గుర్తింపు పొందారని ఆయన జీవితం ప్రజలకు అంకితమని సిపిఐ(ఎం.ఎల్)న్యూడెమొక్రసీ రాష్ట్ర నాయకులు గోవర్ధన్, రాయల చంద్రశేఖర్‌లు అన్నారు. శుక్రవారం మండలంలోని రెడ్యాల గ్రామంలో దేశెట్టి రాంచంద్రయ్య సంస్మరణ సభకు వారు హాజరై మాట్లాడుతూ.. అనేక ఏండ్లుగా బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం నిరంతరం శ్రమించాడన్నారు. పార్టీలో సాధారణ కార్యకర్త నుండి క్రియాశీల నాయకునిగా ఎదిగాడన్నారు. ఈ ప్రాంత ప్రజలకు ఆ ఆపద వచ్చినా నేనున్నానని భరోసా కల్పించిన నాయకుడన్నారు. సౌమ్యునిగా, మృదుస్వభావిగా మెలిగిన రాంచంద్రయ్య నేడు మన మధ్యలో లేకపోవడం అత్యంత బాధాకరం అన్నారు. ప్రజల కోసం అనేక పోరాటాలు నిర్వహించి ప్రజల మనిషిగా నిలిచాడన్నారు. ఆయన చివరి శ్వాస వరకు పార్టీకోసం అనునిత్యం పనిచేసిన మహానాయకుడని కొనియాడారు. రాంచంద్రయ్య కుటుంబానికి పార్టీ ఎల్లవేళల అండగా ఉంటుందని అన్నారు. ఆయన ఆశయాల సాధనకై ప్రతి ఒక్కరు ఉద్యమించాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. ఈ సంస్మరణ సభలో ఆవునూరి మధు, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, గౌని ఐలయ్య, ఐఎఫ్‌టియు రాష్ట్ర అధ్యక్షురాలు అనురాధ, కమాండర్ గోపన్న, బూర్క వెంకటయ్య, సిపియం పార్టీ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, వివిధ పార్టీల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు, కుటుంబ సభ్యులు ధనమ్మ, ప్రవీణ్‌కుమార్, రమ, జ్యోతి, స్వప్న తదితరులు పాల్గొన్నారు. ఇటీవల అనారోగ్యంతో మరణించిన న్యూడెమొక్రసీ నాయకులు దేశెట్టి రాంచంద్రయ్య కుటుంబాన్ని శుక్రవారం ఎంపి మాలోతు కవిత నాయకులతో కలసి పరామర్శించి ఓదార్చారు. రాంచంద్రయ్య ప్రజల మనిషి అని ఆయన మరణం బాధాకరం అన్నారు. ఆమె వెంట పర్కాల శ్రీనివాస్‌రెడ్డి, మహబూబ్‌పాషా, స్థానిక బిఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## తల్లిపాలు బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం

గార్ల, ఆగస్టు4 ప్రభాతవార్త:



పుట్టిన బిడ్డకు మొదట తల్లినుండి వచ్చే ముర్రుపాలు అందించాలని, దీంతో బిడ్డకు వ్యాధినిరోధక శక్తి అందడమే కాక తదుపరి నిత్యం బిడ్డకు తల్లి పాలే సంపూర్ణ ఆరోగ్యాన్ని ఎదుగుదలను అందిస్తుందని అంగన్‌వాడి సూపర్‌వైజర్ గోవమ్మ అన్నారు. శుక్రవారం పుల్లూరు సెక్టార్ 1, 2 సెంటర్ల ఆధ్వర్యంలో స్థానికంగా, సూర్యతండా, బొర్రెసక్రుతండా గ్రామాలలో తల్లిపాల వారోత్స వాలు ఘనంగా నిర్వహించారు. వివిధ రకాల పండ్లు, పాలు, పోషక పదార్థాలను తల్లిబిడ్డ ఆకృతిలో పేర్చి ప్రదర్శించి పౌష్టిక ఆహారంపై అవగాహన కల్పించారు. ప్రభుత్వం అందిస్తున్న పోషకాహార పదార్థాలను గర్భిణీలు, బాలింతలకు తప్పక అందించాలని అన్నారు. ప్రతియేటా ఆగష్టు నెల మొదటివారం రోజులు తల్లిపాల వారోత్సవాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. తల్లినుండి వచ్చే పాలు బిడ్డకు వ్యాధినిరోధక శక్తి పెంచడమే కాక సంపూర్ణ ఆరోగ్యంగా తోడ్పడుతాయన్నారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్లు నేతగాని ఎమ్మెల్యా, రొయ్య విక్టోరియా ,గుగులోత్ ఝాన్సి, బాలింతలు, గర్భిణీ స్త్రీలు, తదితరులున్నారు.

## అంగన్వాడి కేంద్రాలే పిల్లలకు పునాది



మరిపెడ, ఆగస్టు04, ప్రభాతవార్త
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా సమర్థవంతంగా నిర్వహిస్తున్న అంగన్వాడి కేంద్రాల ద్వారా పిల్లలకు నేర్పే విద్య వారి భవిష్యత్తుకు పునాది లాంటిదని మరిపెడ సిడిపివో శిరీష అన్నారు. శుక్రవారం నీలికుర్తి సెక్టార్ పరిధిలోని గిరిపురం రైతువేదికలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. డబ్బాపాలు వద్దు.. తల్లిపాలు ముద్దు అని తల్లిపాల ప్రయోజనాలపై గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించాలని సూచించారు. మహిళ సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత కల్పిస్తుందని ప్రభుత్వం అగన్వాడి కేంద్రాల ద్వారా బాలింత, గర్భిణీ స్త్రీలు, పిల్లలకు మంచి పౌష్టికాహారం అందిస్తుందన్నారు. అనంతరం గర్భిణీలు శృతి, శైలజలకు శ్రీమంతం, చిన్నారి సుధీక్షకు అక్షరాభ్యాసం, ప్రీస్కూల్ పిల్లలకు వర్క్‌బుక్స్, కథల కార్డ్స్, చిన్నారులకు మెడికల్ కిట్‌లు పంపిణీ చేశారు. అనంతరం అంగన్వాడి టీచర్లు ముఖ్య అతిథులను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గుగులోతు అరుణరాంబాబు, జెడ్పిటిసి శారదరవీందర్, సిడిపివో శిరీష, ఎసిడిపివో రాజ్యలక్ష్మి, సూపర్‌వైజర్ రాణి, సర్పంచ్ పెద్దబోయిన జనార్ధన్, ఉపసర్పంచ్ బాషిపంగు సుమలతసురేష్, రాధ, ఉమ, విజయ, సుశీల, ఆయాలు, ఆశావర్కర్లు, గర్భిణీస్త్రీలు, బాలింతలు, పాల్గొన్నారు.

## జర్నలిస్టు కుటుంబానికి ఎంపి పరామర్శ



బయ్యారం, ఆగస్టు04, ప్రభాతవార్త
ఇటీవల అనారోగ్యంతో మరణించిన జర్నలిస్టు మద్దినేని వీరన్న కుటుంబాన్ని బయ్యారంలో శుక్రవారం ఎంపి మాలోతు కవిత పరామర్శించి ధైర్యం చెప్పారు. మంచి జర్నలిస్టును కోల్పోవడం బాధాకరమన్నారు. క్రీడల్లోనూ భాగా రాణించే వాడన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నట్లు చెప్పారు. ఆమె వెంట బయ్యారం ఉపసర్పంచ్ వీరబోయిన కవిత, నాయకులు పర్కాల శ్రీనివాస్, వెంకన్న, మహబూబ్‌పాషా, ప్రవీణ్‌నాయక్, రాంమూర్తి, బాబా ఉన్నారు.

## అక్రమ అరెస్టులు అప్రజాస్వామిక చర్య

గార్ల, ఆగష్టు4 ప్రభాతవార్త:
గ్రామపంచాయితీ ఉద్యోగ, కార్మికులు గతనెల రోజులుగా విధులను బహిష్కరించి నిరవధిక సమ్మె చేస్తున్నా ప్రభుత్వం నిర్లక్ష్యం వ్యవహరిస్తు దీనికితోడు కార్మికులను అక్రమంగా అరెస్టులు చేయడం అప్రజాస్వామిక చర్యని సిఐటియు మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్, జీపి కార్మికుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బండ్ల అప్పిరెడ్డిలు అన్నారు. పంచాయితీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఇంటిముందు తలపెట్టిన శాంతియుతంగా ఆందోళనే వెళ్లకుండా ముందస్తుగా పోలీసులు కార్మికులను అరెస్టులు చేసి నిర్బంధించడం అమానుషమన్నారు.

## బాదిత కుటుంబానికి పరామర్శ

*ఇనుగుర్తి, ఆగష్టు 4, (ప్రభాతవార్త)*



మండలంలోని మీత్యాతండాకు చెందిన గుగులోతు శంకర్ ఇటీవల మృతిచెందటంతో కుటుంబ సభ్యులను కాంగ్రేస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ మురళినాయక్ పరామర్శించి,కుటుంబానికి ఆర్థిక సహాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు అంబటి మహేందర్‌రెడ్డి, నాయకులు కొట్టం మహేందర్‌రెడ్డి, శ్యాం, ఎంపిటీసి స్వామి, గంజి రాంరెడ్డి, అయ్యగారిపల్లి ఉప సర్పంచ్ మద్దికుంట్ల వెంకన్న, మీత్యాతండ గ్రామశాఖ అధ్యక్షులు వర్థ్య నాయక్‌తోపాటు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ములుగు జిల్లాలో మద్యం షాపులకు దరఖాస్తుల ఆహ్వానం

### భూపాలపల్లి ఎక్సైజ్, ప్రొహిబిషన్ అధికారి వి. శ్రీనివాస్

*ములుగు, ఆగష్టు 4, (ప్రభాతవార్త) :*

2023-25 సంవత్సరానికి గాను ములుగు జిల్లాలోని ములుగు స్టేషన్ పరిధిలో గల (20) మద్యం షాపులకు, ఏటూరునాగారం స్టేషన్ పరిధిలో గల (09) షాపులకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జయశంకర్, భూపాలపల్లి జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధికారి వి. శ్రీనివాస్ తెలిపారు. ఇట్టి దరఖాస్తులు హైదరాబాద్‌లోని ఎక్సైజ్ కమీషనర్ కార్యాలయంలో గాని భూపాలపల్లి లోని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి కార్యాలయంలో గాని సమర్పించవచ్చునని పేర్కొన్నారు. దరఖాస్తుదారుడు 3 పాస్ పోర్ట్ సైజు ఫొటోలు, దరఖాస్తు ఫారం, ఆధార్ కార్డు, పాన్ కార్డు నకలు, రిజర్వ్ చేయబడిన మద్యం షాపులకు దరఖాస్తు చేయువారు కులధృవీకరణ పత్రం లేదా అండర్ టేకింగ్ మరియు షెడ్యూల్ ఏరియాలో ఎస్టీ లకు రిజర్వు చేయబడిన మద్యం షాపులకు దరఖాస్తు చేయువారు ఏజెన్సీ సర్టిఫికేట్ తో పాటు రూ. 2 లక్షలు డి.డి/చలాన రూపంలో జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి జయశంకర్, భూపాలపల్లి పేరున సమర్పించాలని తెలిపారు. దరఖాస్తులను ఈ నెల 18 న వరకు సెలవు రోజులు మినహాయించి తీసుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. ములుగు స్టేషన్ పరిధిలో 2 మద్యం షాపులను ఎస్సీలకు, 1 మద్యం షాపులకు గౌడలకు, 7 ఎస్టీలకు రిజర్వ్, 10 మద్యం షాపులను ఓపెన్‌కు కేటాయించినట్లు తెలిపారు. ఏటూరునాగారంలో 2 మద్యం షాపులు ఎస్సీలకు, 1 మద్యం షాపు గౌడ్‌లకు, షెడ్యూల్ ఏరియాలోని 4 మద్యం షాపులు ఎస్టీలకు రిజర్వ్, 2 మద్యం షాపుల ఓపెన్ చేసినట్లు వివరించారు. మరిన్ని వివరాలకు ములుగు, ఏటూరునాగారం ఎక్సైజ్ స్టేషన్ లేదా జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి జయశంకర్ భూపాలపల్లి కార్యాలయంలో సంప్రదించగలరని తెలిపారు.

## నాగేంద్రమ కుటుంబ సభ్యులకు ఎంపి పరామర్శ

*ప్రభాతవార్త ప్రతినిధి- వరంగల్:*

ఇటీవల సంగెం మండలం గాంధీనగర్ సర్పంచ్, ఆర్‌వీఆర్ గ్రైనైట్ అధినేత రావిపాటి వెంకటేశ్వరరావు మాతృమూర్తి కీ.శే. రావిపాటి నాగేంద్రమ్మ మృతిచెందగా మహబూబాబాద్ ఎంపి మాలోతు కవిత, సంగెం జడ్పిటీసి గూడ సుదర్శన్‌రెడ్డి, సంగెం ఎంపిపి కందగట్ల కళావతిలు పరామర్శించారు. పూలమాల వేసి నివాళ్లర్పించారు. వీరితో పాటు తెరాస అధ్యక్షులు పసునూరి సారంగపాణి, పిఎసిఎస్ చైర్మన వేల్పుల కుమారస్వామి, సంగెం రైతుబంధు మండల అధ్యక్షులు కందగట్ల నరహరి, వైస్ ఎంపిపి బుక్క మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## బాధితులకు అండగా రెడ్కో చైర్మన్ వై సతీష్ రెడ్డి

### ప్రభుత్వపరంగా సాయం అందించేదుకు కృషి చేస్తాం

*వెంకటాపూర్(రామప్ప), ప్రభాతవార్త :*



వెంకటాపూర్ రామప్ప మండలం, బూరుగుపేట గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మారేడు కొండ చెరువు తెగిపోయి గ్రామం వరదల్లో కొట్టుకుపోయి అతలాకుతలమైంది. విషయం తెలుసుకున్న వెంకటాపూర్ బిఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు లింగాల రమణారెడ్డి ఆధ్వర్యంలో రెడ్కో చైర్మన్ వై సతీష్ రెడ్డి గ్రామంలో అన్ని వీధులు పర్యటించి వరద బాధితులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ప్రకృతి ఇబ్బంది పెట్టిన ప్రభుత్వం ఆదుకునే ఆలోచనలో ఉందని అన్నారు. తక్షణ సహాయం కింద బియ్యం, బట్టలు, నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఇల్లు కూలిపోయిన ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు చేయించడానికి కృషి చేస్తానని, ఐటీడీఏ నుండి రూ.25 వేల తక్షణ సాయం త్వరలో మంజూరు చేస్తానని భరోసా కల్పించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి పథకాలు వరద బాధితులకు అందేలా సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఎవరు ఊహించని రీతిలో ఈ సారి భారీ వర్షాలు కురిశాయని బాధిత కుటుంబాలకు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి కేసిఆర్ ఎప్పటికీ ఎల్లవేళలా అండగా ఉంటారని, అన్ని విధాలుగా నష్టపోయిన కుటుంబాలకు ప్రభుత్వం ఆదుకుంటుందని బాధితులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి వెంకటాపూర్ మండల అధ్యక్షులు లింగాల రమణారెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ గోవింద నాయక్, వెంకటాపూర్ ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య గౌడ్, డిసిసిబి డైరెక్టర్ నర్సాపూర్ సొసైటీ చైర్మన్ మాడుగుల రమేష్, స్థానిక ఉపసర్పంచ్ దిలీప్, రైతుబంధు వెంకటాపూర్ మండల కమిటీ సభ్యులు అజ్మీర్ ప్రమీల శ్రీనివాస్ నాయక్, వెంకటాపూర్ పట్టణ కమిటీ అధ్యక్షులు నర్ర భద్రయ్య, స్థానిక గ్రామ కమిటీ అధ్యక్షులు పార్టీ సీనియర్ నాయకులు భాష బోయిన జ్ఞానేందర్, ఉమ్మడి సాంబయ్య, బుల్లెట్ ఒడెలు, వెంకటాపురం సబ్ ఇన్స్పెక్టర్ తాజుద్దీన్ పోలీస్ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది రెవెన్యూ అధికారులు, పోలీస్ అధికారులు రామంజపూర్ వార్డు సభ్యులు అనిల్ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

### రైతు బాంధవుడు తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్

### రైతు బంధు సమితి అధ్యక్షుడు పళ్ళ బుచ్చయ్య

*కన్నాయిగూడెం ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణమాఫీ చేసిన నేపధ్యంలో బారాస కన్నాయిగూడెం మండల అధ్యక్షుడు సుబ్బుల సమ్మయ్య ఆధ్వర్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ములుగు రైతు బంధు సమన్వయ యసమితి అధ్యక్షుడు పళ్ళ బుచ్చయ్య హాజరయ్యారు. అనంతరం ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో రైతులు సుభిక్షంగా ఉంటున్నారని అన్నారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ఏర్పాటు చేసి ప్రజల పక్షాన ఉంటుందని అన్నారు. రైతులకి 24 గంటల విద్యుత్ సరఫరా, రైతుబంధు, రైతు బీమా, రూ.లక్ష వరకు రుణమాఫీ చేస్తూ దేశంలోనే ఆదర్శంగా నిలిచారని అన్నారు. కాబట్టి ప్రజలు గమనించి ముఖ్యమంత్రి చంద్రశేఖరరావుకు రుణపడి ఉండాలని ఆయన రైతులను కోరారు. అలాగే బిఆర్ఎస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేలా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బారాస ప్రధాన కార్యదర్శి పూజారి సత్యనారాయణ, మండల ఉపాధ్యక్షుడు సిలుముల రాంబాబు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మాచూరి వెంకన్న, మండల యూత్ అధ్యక్షుడు నారెడ్ల అశోక్, పోడెం శోభన్, మాజీ బారాస మండల అధ్యక్షుడు ఆలం ప్రభాకర్, సీనియర్ నాయకుడు చిన్ని కృష్ణ, చిట్టెం శ్రీను, ఆలం రాంబాబు, ఆకుల నారాయణ, మండల నాయకులు జనగం రవీందర్, అనుపర్తి రామయ్య, కొంచర్ల ముత్తయ్య, తిప్పనపల్లి లక్ష్మయ్య, మహేష్, బారాస నాయకులు, కార్యకర్తలు హాజరైయ్యారు.

# తొర్రూరు వార్త

## జిపి కార్మికుల అక్రమ అరెస్టును ఖండిస్తున్నాం

*నెల్లికుదురు, ఆగష్టు 4, (ప్రభాతవార్త)*



గ్రామపంచాయతీ కార్మికుల అక్రమ అరెస్టును ఖండిస్తున్నామని జేఏసి నాయకులు,సిఐటియు జిల్లా నాయకులు తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. శుక్రవారం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని గత కొన్ని రోజులుగా అనేక విదాలుగా నిరసన తెలుపుతున్నా కనీసం పట్టించుకోకపోవడంతో,రాష్ట్ర ప్రభుత్వ మొండి వైఖరికి వ్యతిరేఖంగా పంచాయతీరాజ్ శాఖ మంత్రి క్యాంప్ కార్యాలయంను ముట్టడిచేసి,నిరసన తెలుపడానికి శుక్రవారం తెల్లవారు ఝామున బయలేర్దిన జిపి కార్మికులను పోలీసులు అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని,కార్మికుల జీవనోపాదిని అలోచించి తక్షణమే జిపి కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలన్నారు.

## మండల తహశీల్దార్‌గా భగవాన్‌రెడ్డి

*నెల్లికుదురు, ఆగష్టు 4, (ప్రభాతవార్త)*



మండల నూతన తహశీల్దార్‌గా బీమవరం భగవాన్‌రెడ్డి బాద్యతలు చేపట్టారు. రాబోవు ఎన్నికల నేపధ్యంతో జరిగిన తహశీల్దార్ల బదలీల్లో బాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడ్ తహశీల్దార్ కార్యాలయంలో విదులు నిర్వహిస్తున్న క్రమంలో బదిలీతో నెల్లికుదురు తహశీల్దార్‌గా బాద్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా తహశీల్దార్ భగవాన్‌రెడ్డి మాట్లాడుతూ.... ప్రజాసమస్యల పరిష్కారం కోసం తాము కార్యాలయంలో అందుబాటులో ఉంటామని, మండల ప్రజాప్రతినిధులు,ప్రజలు సహకరించాలని కోరారు.

## బాధిత కుటుంబానికి ఆర్థికచేయూత

*తొర్రూరు రూరల్, ఆగస్టు04, (ప్రభాతవార్త)*

మండలంలోని వెంకటాపురం గ్రామానికి చెందిన బానోత్ బీమ్లానాయక్ అనారోగ్య సమస్యతో మృతిచెందగా కాంగ్రెస్‌పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జీ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి స్థానిక గ్రామ కాంగ్రెస్‌పార్టీ నాయకులతో కలసి ఆర్థికసాయాన్ని అందజేశారు. ఈసందర్భంగా మండలకాంగ్రెస్‌పార్టీ మాజీ అధ్యక్షుడు చిత్తలూరి శ్రీనివాస్‌గౌడ్, గ్రామపార్టీ అధ్యక్షుడు మొగుళ్ళ లింగన్నగౌడ్‌లు మాట్లాడుతూ.. పాలకుర్తి నియోజకవర్గంలో బాధిత కుటుంబాలకు ఝాన్సీ రెడ్డి అండగా ఉంటుందన్నారు. బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకన్న, సదానందంగౌడ్, హుస్సెన్, సాంబాబు, రమేష్, సురేష్, శోభన్, వెంకన్న, వినయ్, ప్రభాకర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# మృతుల కుటుంబాలకు బలరాంనాయక్ పరామర్శ

గూడూరు, ఆగస్టు 4, ప్రభాతవార్త

వివిధ కారణాల నేపథ్యంలో మండలంలోని పలు గ్రామాల్లో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను మాజీ కేంద్రమంత్రి పోరిక బలరాంనాయక్ శుక్రవారం పరామర్శించారు. మృతదేహాలను సందర్శించి నివాళులర్పించారు. పట్టణంలోని చంద్రుగూడెం ప్రాంతానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు మంతెన వెంక ట్రాంనర్సయ్య ఈనెల 3న జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా బలరాంనాయక్ ఆయన మృతదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన కాంట్రాక్టర్ పింగిలి వెంకటరెడ్డి మృతి చెందగా ఆయన మృతదేహాన్ని సందర్శించి



నివాళులర్పించారు. మండలంలోని అయోధ్యాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు పూజారి శంకర్ తల్లి కొమురమ్మ నాలుగు రోజుల క్రితం మృతి చెందగా వారి ఇంటికి వెళ్లిన బలరాంనాయక్ ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థికసాయమందించారు. అదే విధంగా వివిధ గ్రామాల్లో అనారోగ్య ంతో బాధ పడుతున్న వారి కుటుంబాలను కూడా పరామర్శించిన బలరాంనాయక్ ఒక్కొక్కరికి రూ.5 వేల చొప్పున ఆర్థికసాయం అందజేసినట్లు పార్టీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు రాధ, మండలపార్టీ అధ్యక్షుడు నూనావత్ రమేష్‌నాయక్, బీరం శ్రీపాల్‌రెడ్డి, కత్తి స్వామి, యాకుబ్‌పాషా, అమరేందర్‌రెడ్డి, స్వామి, రసూల్, యాకయ్య, మల్లేష్, సంపత్, సతీష్, శ్రీనివాస్, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా మండలంలోని అప్పరాజుపల్లి గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ నుండి పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరగా బలరాంనాయక్ వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించినట్లు పార్టీ మండల అధ్యక్షుడు నూనావత్ రమేష్‌నాయక్

## గూడూరు వార్త

గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

## కోదండరామ ఉద్యోగుల కమిటీ ఏర్పాటు

గంగారం, ఆగస్టు 4, ప్రభాతవార్త

గంగారం మండలంలో కోదండరామ ఉద్యోగుల కమిటీ ఏర్పాటు చేసి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గొగ్గల సూర్యనారాయణ, ఉపాధ్యక్షుడిగా గొగ్గల విజయ, కార్యదర్శిగా గొగ్గల సుధాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్లుగా గొగ్గల రవి, గొగ్గల సమ్మయ్య, గొగ్గల ప్రభాకర్, ముడిగె సతీష్, కల్తీ సృజన, కల్తీ పద్మ, పూనెం శ్రావణ్‌కుమార్, చింత సందీప్, కార్యవర్గ సభ్యులుగా మరో 12 మంది నియామకమైనట్లు కమిటీ ప్రతినిధులు ప్రకటించారు.

## గూడూరులో సెంటర్ లైటింగ్ పనులు ప్రారంభం



గూడూరు, ఆగస్టు 4, ప్రభాతవార్త

గూడూరు పట్టణంలో ఎట్టకేలకు జాతీయ రహదారిపై సెంటర్ లైటింగ్ సిస్టం ఏర్పాటు పనులు ప్రారంభమయ్యాయి. రోడ్డు నిర్మాణ పనులు నత్తనడకన కొనసాగుతున్న క్రమంలో సెంటర్‌లైటింగ్ ఏర్పాటు పనుల్లో కూడా జాప్యం చోటు చేసుకుంది. గత సంవత్సరమే డివైడర్లు నిర్మించి విద్యుత్ పోల్స్ కొరకు దిమ్మెలు ఏర్పాటు చేసినప్పటికీ పోల్స్ నాటడం నిలిచిపోయింది. కాగా సదరు కాంట్రాక్టర్ ఇటీవల విద్యుత్ పోల్స్ తెప్పించగా శుక్రవారం నుండి సెంటర్ లైటింగ్ పనులు ప్రారంభించారు. మహబూబాబాద్ రోడ్డులోని తహసిల్ కార్యాలయం నుండి నర్సంపేట రోడ్డు లోని పెట్రోల్ బంక్ వరకు మొత్తం 32 విద్యుత్‌పోల్స్ సెంటర్ లైటింగ్ కొరకు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిసింది.

## ట్రాక్టర్‌బోల్తా పడి యువకుడి మృతి



గూడూరు, ఆగస్టు 4, ప్రభాతవార్త

ట్రాక్టర్ బోల్తా కొట్టి దానిని నడుపుతున్న యువకుడు మృతి చెందిన సంఘటన శుక్రవారం మండలంలోని మట్రిమిట్ట శివారు తోటద గ్రుతండా వద్ద జరిగింది. ఈ ప్రమాద సంఘటనలో అదే తండాకు చెందిన వాంకుడోతు గణేష్ (22) అనే యువకుడు మృతి చెందాడు. తండా శివారులోని చెరువుకట్ట వద్ద ఈ ప్రమాదం చోటు చేసుకోగా బోల్తా కొట్టిన ట్రాక్టర్‌ను జెసిబి సాయంతో పైకి తీయగా దాని కింద ఇరుక్కుపోయిన గణేష్ అప్పటికే మృతి చెందినట్లు తండావాసులు తెలిపారు. ఇదిలా ఉండగా ఈ ప్రమాద సంఘటనకు బాధ్యుడిగా పేర్కొంటూ అదే తండాకు చెందిన యువకుడిపై మృతుడి కుటుంబ సభ్యులు దాడి చేసినట్లు తెలిసింది.

## పర్వతగిరిలో పట్టపగలే ఇంట్లో చోరీ



పర్వతగిరి, ఆగస్టు 4, ప్రభాతవార్త

పర్వతగిరి మండల కేంద్రంలోని హైస్కూల్ సమీపంలో కొంగ భాస్కర్ అనే వ్యక్తి ఇంట్లో పట్టపగలే శుక్రవారం దొంగతనం జరిగింది. భాస్కర్ బస్టాండ్ దగ్గర మెడికల్ షాపు నిర్వహిస్తూ ఉంటాడు. హైస్కూల్ సమీపంలో నివాసం ఉండడానికి ఇల్లు అద్దెకు తీసుకుని ఉంటున్నారు. రోజు ఉదయం ఇంట్లో పనులు ముగించుకొని భార్యాభర్తలు ఇద్దరు మెడికల్ షాపు చూసుకునేందుకు షాపు వద్దకు వెళ్లేవారు. ఈ క్రమంలో శుక్రవారం ఇంటికి తాళం వేసి షాపుకు వెళ్లడంతో మధ్యాహ్నం గుర్తు తెలియని

## వరద బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి



నర్సంపేట, ఆగస్టు 4, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో ఈ మధ్య కాలంలో కురిసిన భారీ వర్షాలకు ఇండ్లతో సహ వర్షాల వరదలకు మరణించిన కుటుంబాలకు, వరద బాధితులకు సహాయ సహకారాలు అందించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈసంపెల్లి బాబు, కోరబోయిన కుమారస్వామి అన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలో బాధితుల కుటుంబాల కోసం ఆర్థిక విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రకృతి వైపరిత్యాలు, సంభవించి విలయతాండం సృష్టించిన వర్షాల కారణంగా రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ముఖ్యంగా వరంగల్ జిల్లా భారీ వర్షాలు గత వారం రోజుల నుండి కురియడం వలన ప్రాంతాలలో నీటి వరద చేరి ప్రవహించడం వలన పలు కాలనీలలో నీట మునిగి పే, నిరుపేద, మధ్యతరగతి ప్రజలు వేల మంది వరద తాకిడికి గురై సరస్వాన్ని కోల్పోయి నిరాశ్రయులైనవారిని ఆదుకోవాల్సి న అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి హన్మకొండ, శ్రీధర్, కలకోటి అనిల్, గణిపాక విలియంకేరి, ఎండి. ఫరీదా, వజ్జంతి విజయ, బిట్ర స్వప్న, తాళ్లపెల్లి ప్రవళిక, యాకలక్ష్మీ, వెంకన్న, వీరన్న శ్రీకాంత్, గణేషన నాయకులు పాల్గొన్నారు.

## సీపీఐ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం, నిత్యవసర సరుకులు అందజేత



ఏటూర్‌నాగారం, ఆగస్టు 04, ప్రభాతవార్త:

సీపీఐ ఆధ్వర్యంలో ఇటీవల వరదలకు మృతిచెందిన మృతుల కుటుం బాలకు శుక్రవారం రూ. 10 వేల ఆర్థిక సహాయాన్ని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనపునేని సాంబశివరావు అందజేశారు. వరదలకు నష్ట పోయిన కుటుంబాలకు బియ్యం, దుప్పట్లు, చీరలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరద బాధితులకు శాశ్వత పరిష్కారం చూపించాలని, మృతుల కుటుంబాలకు రూ. 25 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వరదలో నష్ట పోయిన ప్రతి కుటుంబానికి రూ. 2 లక్షల ఆర్థిక సాయంను ప్రభుత్వం అందించాలని, ఇసుక మేటలు వేసిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని, వరదలలో నష్టపోయిన కుటుంబాలకు పక్కా ఇండ్లు నిర్మించి ఇవ్వాలని, మృతుల కుటుంబాలలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మల్యాల, దొడ్ల గ్రామాల మధ్య జంపన్నవాగుపై గల బ్రిడ్జి 5 సంవత్సరాలకే కృంగిపోయి కొట్టుకు పోయిన విషయమై సదరు కాంట్రాక్టర్‌పై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, జ్యోతి, ఆర్. రమేష్, తోట మల్లిఖార్జునరావు, రవీందర్, రాజ్ కుమార్, భిక్షపతి, రమేష్, సుగుణ, నర్సయ్య, ప్రసాద్, కృష్ణ, భిక్షపతి, రాజ్ కుమార్, సారయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సనాతన శివాలయానికి విరాళం అందజేత



గూడూరు, ఆగస్టు 4, ప్రభాతవార్త

గూడూరులోని సనాతన శివాలయానికి మండలంలోని ఏపూరు గ్రామానికి చెందిన దుర్గామాత ఎర్త్‌మూవర్స్ యజమాని వాంకుడోతు వీరన్న రూ. ఒక లక్ష నూట పదహార్లు విరాళంగా అందజేసారు. ఈమేరకు శుక్రవారం స్థానిక శివాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విరాళం మొత్తాన్ని తమకు అందజేసినట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. దీనికి ప్రతిగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వీరన్నకు సన్మానం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఏపూరు రవీందర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ ధర్మారెడ్డి, కమిటీ ప్రతినిధులు శివ, సాగర్, నవీన్, సోమశేఖర్, శ్రీనివాస్, యుగంధర్, రాజు, అర్చకులు భానుశాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలకు సీమంతాలు



గూడూరు, ఆగస్టు 4, ప్రభాతవార్త

గూడూరులోని ఎస్సీ కాలనీలో నిర్వహిస్తున్న అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈమేరకు అంగన్వాడీ కేంద్రం పరిధిలో లబ్దిదారులుగా ఉన్న ముగ్గురు గర్భిణీలకు సీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిణి మాట్లాడుతూ తల్లి పాల ప్రాధాన్యత గురించి వివరించారు. అనంతరం హోమియో మందులు పంపిణీ చేసారు. కార్యక్రమంలో సర్పంచ్ నూనావత్ రమేష్‌నాయక్, హోమియో వైద్యాధికారిణి రజిత, సూపర్‌వైజర్ కళావతి, అంగన్వాడీ టీచర్ రామక్క, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## సత్యనారాయణస్వామి పీట అందజేత



గంగారం, ఆగస్టు 4, ప్రభాతవార్త

మండలంలోని కోమట్లగూడెం కోదండరామాలయ కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా ధర్మజాగరణ సమితి వారికి సత్యనారాయణస్వామి పీట బహుకరించారు. ఈమేరకు శుక్రవారం ఖమ్మం జిల్లాకు తరలివెళ్లిన ఆలయ కమిటీ ప్రతినిధులు ధర్మజాగరణ సమితి ప్రతినిధులు సాయిప్రసాద్, నిత్యశ్రీలకు పీటను అందజేసారు. కార్య క్రమంలో ఆలయ పూజారి కాసుల కృష్ణమాచారి, ట్రస్ట్‌బోర్డు డైరెక్టర్లు గిరిగాని రవి, గొగ్గల లక్ష్మయ్య, ముదురుకోళ్ల సాంబయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా కృష్ణమాచారి మాట్లాడుతూ ధర్మజాగరణ సమితి ఆధ్వర్యంలో ప్రముఖ దేవాలయాల వద్ద, ఉపేక్షిత వాడల్లో, బస్తీల్లో హరినామ సంకీర్తన చేస్తూ ప్రజల్లో భక్తి భావనను ప్రేరేపించడంతో పాటు ధర్మాన్ని జాగృతం చేస్తున్నారన్నారు.

# టెక్స్టైల్ పార్కు ఏర్పాటు చేయాలని కేటీఆర్‌కు వినతి



**నెల్లికుదురు, ఆగస్టు 4,ప్రభాతవార్త**
జిల్లా కేంద్రంలో టెక్స్టైల్ పార్కును ఏర్పాటు చేయాలని కోరుతూ ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ ఆదేశాల మేరకు మండలంలోని మదనతుర్తి గ్రామానికి చెందిన కొప్పు శ్రీనివాస్ పలువురు జిల్లా పద్మశాల నాయకులతో కలిసి శుక్రవారం అసెంబ్లీహాల్‌లో ఐటి,పురపాలక శాఖ మంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ అధ్యక్షులు కేటీఆర్‌ను కలిసి వినతి పత్రం అందచేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గత దశాబ్దాల కాలంగా మదనతుర్తి గ్రామానికి చెందిన అనేక మంది పద్మశాలీలు జీవనోపాధికోసం మహారాష్ట్ర తదితర ప్రదేశాలకు వెళ్ళి బట్టల మిషన్లు నడుపుతూ ఉన్నారని,అదే విధంగా జిల్లాలో కూడ బట్టల మిషన్లు నడిపే పద్మశాలలు ఎక్కువ మంది ఉన్నందున టెక్స్టైల్ పార్కును ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందచేశామన్నారు. ఈ క్రమంలో స్పందించిన మంత్రి కేటీఆర్ టెక్స్టైల్ పార్కు ఏర్పాటుకు సుముఖత వ్యక్తం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు జిల్లా పద్మశాల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# లక్ష్యాలను పూర్తిచేయాలి



**మహబూబాబాద్, ఆగస్టు04,ప్రభాతవార్త**
రాష్ట్రప్రభుత్వం రైతులను ప్రోత్సహించేందుకు వివిధ పంటలలో సబ్సిడిపై అందిస్తున్న పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్క అధికారి ప్రత్యేక శ్రద్ధతో పనిచేసి నిర్దేశించిన లక్ష్యాలను పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ శశాంక అన్నారు. శుక్రవారం ఐడిఒసి సమావేశ మందిరంలో అగ్రికల్చర్, హార్టికల్చర్ అధికారులతో ఆయిల్‌ఫామ్, రైతుబంధు, రైతుభీమా ఎరువుల స్టాక్ పొజిషన్ వంటి అంశాలపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రైతులకు పంటతోటలపై ఆసక్తి కలిగేందుకు పంట మార్పిడి విధానంపై కలిగే లాభాలను తెలిపేందుకు తగు సలహాలు, సూచనలు ఇచ్చి వారు ఆర్థికంగా నిలదొక్కుకునేలా ప్రోత్సాహక చర్యలు చేపట్టాలన్నారు. పంటలు పండించే సమయం కావున ఫామాయిల్ పంటలపై రైతులు ఆసక్తి చూపేవిధంగా వాటి ఉపయోగాన్ని రైతులకు తెలియజేసేలా జిల్లాలో 82క్లస్టర్‌లలో ప్రతి ఒక్క ఏ.ఈలు చురుకుగా పాల్గొని నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలన్నారు. విధులలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎటువంటి పెండింగ్ లేకుండా కొత్తగా పట్టాలు పొందిన రైతుల యొక్క రైతుభీమా ధరఖాస్తులను క్లస్టర్ల వారిగా త్వరగా పూర్తిచేయాలన్నారు. నెలవారిగా మండలాల్లో ఎరువుల కొరత లేకుండా ప్రస్తుతం ఉన్న స్టాక్ పొజిషన్ చూసి మిగతా అవసరమైన ఎరువులను సొసైటిల ద్వారా రైతులకు అందించేందుకు నివేదికలు తయారుచేసి వాటి ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ అధికారి ఛత్రునాయక్, హార్టికల్చర్ అధికారి సూర్యనారాయణ, ఎడిఏలు, వివిధ మండలాల వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

# రామప్ప పంట పొలాల కాలువలకు పడిన గండ్లను వెంటనే పూడ్చాలి

**వెంకటాపూర్(రామప్ప), ప్రభాతవార్త :**
ములుగు జిల్లా వెంకటపూర్ మండలం రామప్ప చెరువు ఆనకట్ట కాలువలు ఇటీవల కాలంలో కురిసిన భారీ 64సెంటీమీటర్ వర్షపాతానికి పంట కాలువలు అయిన ఒగరు కాలువ, సోమి కాలువ,నల్ల కాలువ కొత్త కాలువలకు సుమారూ 35 భారీ గండ్లు పడి రైతన్నలు నారు పోసి నెల సమయం కావస్తున్నా నీటి సరఫరా లేక నాట్లు వేసే పరిస్థితి లేదని తమ దృష్టికి వచ్చిన వెంటనే జిల్లా ఇరిగేషన్ అధికారులతో కలిసి శుక్రవారం వారి బృందం కాలువలకు పడినటువంటి భారీ గండ్లను పరిశీలించారు. తదనాంతరం వారు మాట్లాడుతూ గండ్ల పూడ్చడానికి తగిన నివేదికలను వెంటనే తయారు చేసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి గండ్లు పూడ్చే విధంగా చర్యలు చేపట్టి సకాలంలో రైతులకు నీరు అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట ములుగు జిల్లా సీనియర్ బారాస పార్టీ నాయకులు మల్క రమేష్, తహసిల్దార్ మొయినుద్దీన్, డిఈ రవీందర్ రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ శ్రీవతి, ఎంపీడీవో శ్రీనివాస్, డిసిసిబి డైరెక్టర్ మాదుగుల రమేష్, సోషల్ మీడియా వెంకటాపూర్ మండల కన్వీనర్ మునిగంటి నరేంద్ర చారి, రామంజాపూర్ ఐదవ వార్డు సభ్యులు అనిల్ కుమార్, బుర్రబిక్షపతి రైతులు తదితరులు పాల్గొన్నారు.



# నేషనల్ బేస్ బాల్ పోటీలకు

### ములుగు సన్ రైజర్స్ స్కూల్ విద్యార్థులు




**ములుగు, ఆగస్టు 4, ప్రభాతవార్త :**
మధ్యప్రదేశ్ రా ష్ట్రంలోని భోపాల్ లో జరిగేర నేషనల్ బేస్ బాల్ పోటీలకు తెలంగాణ జట్టు తరపున ములుగు జిల్లా కేంద్రానికి చెందిన సన్ రైజర్స్ స్కూల్ విద్యార్థులు జాటోత్ అజయ్, బక్క జశ వ్ంత్‌లు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ పెట్టెం రాజు తెలిపారు. ఈ మేరకు ఎంపికైన విద్యార్థులను పాఠశాలలో కరస్పాండెంట్ రాజు ఆధ్వర్యంలో ములుగు జిల్లా బేస్ బాల్ సెక్రటరీ ఎల్. రమేష్, ట్రెజరర్ పి. కార్తీక్, అధ్యక్షులు వి. రాజేందర్‌లు అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పెట్టెం రాజు మాట్లాడుతూ తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు ఎంతో ప్రతిభ కనబరిచి తెలంగాణ జట్టు తరపున ఆడి, భారత దేశపు జట్టులో ఎంపిక కావాలని, విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ములుగు జిల్లాకు పేరు ప్రతిష్టలు తేవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ బల్గూరి జనార్ధన్, పీఈటి ఏ. సురేష్, ఎల్. రాజు మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి అథ్లెటిక్స్‌లో ఓబుల్ కేశవాపూర్ విద్యార్థుల ప్రతిభ



**ప్రభాతవార్త, ఆగస్టు 04, జనగామ :**
గురువారం జనగామ ఇండోర్ స్టేడియంలో జరిగినటువంటి జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో జిల్లా పరిషత్ సెకండరి పాఠశాల ఓబుల్ కేశవాపూర్ విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనబరిచారు. 14 సంవత్సరాల బాలికల విభాగంలో 400 మీటర్ల పరుగు పందెంలో 8వ తరగతి చదువుతున్న బి ఉమా మహేశ్వరి మొదటి స్థానం సాధించడం జరిగింది. 9వ తరగతి చదువుతున్న కె గణేష్ 100 మీటర్ల పరుగు పందెంలో ద్వితీయ స్థానం సాధించడం జరిగింది. వీరు ఈనెల 7వ తేదీన హన్మకొండలోని జేఎన్ఎస్‌లో జరుగు రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌లో పాల్గొంటారు. వీరిని పాఠశాల హెచ్ఎం వంగ వీరంజని, పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు. రాష్ట్రస్థాయిలో కూడా రాణించాలని వారు ఆకాంక్షించారు.

# పోలింగ్ బూత్‌ల ఏర్పాట్లు మార్పులు, చేర్పులపై

### పార్టీలు తమ అభిప్రాయాలు తెలపాలి

### జిల్లా కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
జిల్లా వ్యాప్తంగా ఏర్పాటుచేయబోయే పోలింగ్ బూత్‌ల విషయంలో వివిధ పార్టీల నాయకులు మార్పులు, చేర్పులు బూత్ లెవల్ ఏజెంట్ల వివరాలు తెలపాలని జిల్లా కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్‌తో కలిసి జిల్లా కలెక్టర్ జిల్లాలోని రాజకీయ పార్టీల ప్రతినిధులతో పోలింగ్ బూతుల మార్పులు, చేర్పుల విషయాలపై ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మార్పులు, చేర్పులపై పార్టీలు తమ అభిప్రాయాలను తెలపాలన్నారు. ఈ సమావేశంలో రాజకీయ పార్టీ ప్రతినిధులు, నాయకులు రావెల రవి, బుచ్చిరెడ్డి, సోమయ్య, డి శ్రీనివాస్, వివిధ పార్టీల నేతలు, ఎన్నికల విభాగం డిప్యూటీ తహశిల్దార్ శంకర్, తదితరులు పాల్గొన్నారు.



# అరెస్టు అప్రజాస్వామికం

**ప్రభాతవార్త, ఆగస్టు 04,బచ్చన్నపేట:** గ్రామ పంచాయితి కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ల కోసం పోరాడుతుంటే అరెస్టు చేయడం అప్రజాస్వామికమని గ్రామ పంచాయితి కార్మికుల జేఏసీ నాయకులు కొమురవెల్లి శ్రీను, రాజు, బాబు అన్నారు. శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా గ్రామ పంచాయితీలో వివిధ శాఖలకు సంబంధించిన గ్రామ పంచాయితి కార్మికులు తమ ఉద్యోగ భద్రత కోసం మంత్రి దయాకర్‌రావుతో మాట్లాడడానికి వెళ్లుంటే కార్మికులను పోలీసులు అరెస్టుచేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించడం అన్యాయమన్నారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి చర్చల ద్వారా తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు.

# విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు తొలిమెట్టు

**నెక్కొండ, ఆగస్టు 4, ప్రభాతవార్త**




విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసే అత్యంత విలువైన కార్యక్రమం తొలిమెట్టు కార్యక్రమం ఉండబోతుందని మండల నోడల్ ఆఫీసర్, కోర్స్ డైరెక్టర్ ఉంద్రాతి సుజన్‌తేజా అన్నారు. శుక్రవారం నెక్కొండ మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు ఫౌండేషన్ లిటరసీ, న్యూమరసి(తొలిమెట్టు) పై గణిత సబ్జెక్టుకు సంబంధించి శిక్షణను ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల బంగారు భవిష్యత్తు బాటలు వేసే అత్యంత విలువైన కార్యక్రమంగా తొలిమెట్టు కార్యక్రమం ఉండబోతుందని తెలిపారు. ఉపాధ్యాయులకు సలహాలు, సూచనలు ఇస్తూ విద్యార్థులు అందరూ దారాళంగా చదవడం, రాయడం, చతుర్విధ ప్రక్రియలు అనగా కూడికలు, తీసివేతలు, గుణకార, బాగాహార పద్దతులు వేగంగా పనిచేసే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ రామకృష్ణ, ఈర్యనాయక్, ప్రధానోపాధ్యాయులు రంగారావు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, సీఆర్‌పిలు పాల్గొన్నారు.